మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | శుక్రవారం • 10-3-2023 • సంపుటి:7 • సంచిక:39 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

ఫాల్గుణమాసం, శుక్రవారం, తిథి: తదియ, సా.9.42 వరకు, నక్షత్రం: చిత్తా, ఉ.5.57 నుంచి రేపు ఉ.7.11 వరకు, వర్జ్యం: మ.2.21-4.02 వరకు, దుర్ముహూర్తం: మ.12.02-12.50 వరకు, రాహుకాలం: ఉ.10.57-12.26 వరకు

పాక్.. ముందు ఇల్లు చక్కదిద్దుకో

2 ఐరాస వేదికగా భారత్ చురకలు

81 క్షిపణులతో విరుచుకుపడ్డ రష్యా

అణువిద్యుత్తు కేంద్రానికి పవర్ కట్..! 2

పేదలపై వరాల జల్లు

ఇంటి నిర్మాణానికి రూ.3 లక్షల సాయం

4 లక్షల మందికి మంజూరు చేస్తాం

ఇళ్ల క్రమబద్ధీకరణపై కీలక నిర్ణయం

రెండో విడతలో లక్షా 30వేల కుటుంబాలకు దళితబంధు

ఏటా ఆగస్టు 16న దళితబంధు వేడుకలు

గొర్రెల పంపిణీకి రూ.4,463 కోట్ల నిధుల విడుదల

4 లక్షల ఎకరాల్లో పోడుభూముల పట్టాలు పంపిణీ

ఏప్రిల్ 14న అంబేద్కర్ విగ్రహావిష్కరణ

ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు

కేబినెట్‌లో కీలక నిర్ణయాలు

హైదరాబాద్, మార్చి 9 (మనం న్యూస్): తెలంగాణ ప్రజలపై బీఆర్ఎస్ ప్రభుత్వం వరాల జల్లు కురిపించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి హరీశ్ రావు మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టనున్న గృహ లక్ష్మి పథకానికి సంబంధించి మంత్రి కీలక ప్రకటన జారీ చేశారు. ఈ పథకం ద్వారా సొంత స్థలం ఉన్న వాళ్లకు ..మిగతా 2లో

పాక్ కవ్వింపు చర్యలను.. మోదీ చూస్తూ ఊరుకోరు

యూఎస్ నివేదిక

న్యూఢిల్లీ, మార్చి 9: సరిహద్దు ఉద్రిక్తతలపై భారత్ ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో గతంలో కంటే దీటుగా సైనిక శక్తితో ప్రతిస్పందించగలదని అమెరికన్ ఇంటిలిజెన్స్ కమ్యూనిటీ అభిప్రాయపడింది. భారత్-పాకిస్థాన్, భారత్-చైనా మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు నేపథ్యంలో ఘర్షణలకు అవకాశం ఉందని అంచనా వేసింది. యూఎస్ కాంగ్రెస్‌కు సమర్పించిన నివేదికలో భాగంగా ఈ ముప్పు అంచనాలు వెలువరించింది. 'సరిహద్దు సమస్యను పరిష్కరించుకునేందుకు భారత్, చైనా ద్వైపాక్షిక చర్చలు జరుతున్నాయి. కానీ, 2020లో జరిగిన గల్వాన్ ఘర్షణతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దారుణంగా దెబ్బతిన్నాయి. సరిహద్దు వద్ద పెరిగిన సైనిక మోహరింపులు ఈ అణుశక్తుల మధ్య ఘర్షణ ప్రమాదాన్ని పెంచుతున్నాయి. అది ..మిగతా 2లో

ఢిల్లీలో బీఆర్ఎస్, బీజేపీ పోటాపోటీ నిరసనలు

బిల్లు కోసం ఎమ్మెల్సీ కవిత..

లిక్కర్ స్కామ్‌కి వ్యతిరేకంగా కమల దళం

న్యూఢిల్లీ, మార్చి 9: ఢిల్లీలో బీఆర్ఎస్, బీజేపీ పోటాపోటీ నిరసనలు సిద్ధమవుతున్నాయి. శుక్రవారం మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం జంతర్ మంతర్ వద్ద ఎమ్మెల్సీ కవిత నేతృత్వంలో నిరాహార దీక్ష చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, లిక్కర్ స్కాంకు వ్యతిరేకంగా బీజేపీ ఢిల్లీ యూనిట్ ధర్నా చేస్తోంది. దీన్ దయాళ్ మార్గ్‌లోని ఆంధ్ర స్కూల్ దగ్గర బీజేపీ నేతల ధర్నా నిర్వహించనున్నారు. దీంతో జంతర్ మంతర్ వద్ద దీక్ష కోసం ముందుగానే అనుమతి కోరిన జాగృతి నేతలు ఢిల్లీ పోలీసులు నిరాకరించారు. ధర్నా కోసం బీజేపీ నుంచి దరఖాస్తు వచ్చిన నేపథ్యంలో జంతర్ మంతర్ వద్ద స్థలాన్ని కుదించుకోవాలని భారత జాగృతిని ఢిల్లీ పోలీసులు కోరారు. కవితతో సహా బీఆర్ఎస్ నేతల నుంచి అభ్యంతరాలు, విమర్శలు వచ్చిన నేపథ్యంలో ముందుగా అనుమతించి నట్లు జంతర్‌మంతర్‌లోనే యధావిధిగా కవిత నిరాహార దీక్ష చేస్తున్నారు.

ఢిల్లీ బీజేపీ నేతల ధర్నా వేదిక మార్పు..

దీన్ దయాల్ మార్గ్‌లోని ఆంధ్ర స్కూలు ముందు ..మిగతా 2లో

మనీశ్ సిసోడియాను అరెస్టు చేసిన ఈడీ

న్యూఢిల్లీ, మార్చి 9: మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. సీబీఐ అరెస్టు చేసిన తర్వాత బెయిల్ మంజూరు కాకముందే మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా ఆయన్ను అరెస్టు చేసింది. సిసోడియా ప్రస్తుతం తీహాడ్ జైలులో ..మిగతా 2లో

డబుల్ ఇంజిన్ అంటే మోదీ, అదానీ

'ఈడీ సమన్లు కాదు.. మోదీ సమన్లు'

ప్రధాని మోదీపై మంత్రి కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, మార్చి 9 (మనం న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఇచ్చింది ఈడీ సమన్లు కాదు.. కచ్చితంగా మోదీ సమన్లు అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. ఒక పరంపరలో భాగంగా దేశంలో గత 8 ఏండ్లుగా జరుగుతున్న ప్రహసనంలో భాగంగా ఇవాళ అయితే జుమ్లా లేకపోత ఆమ్లా అనే విధానంలో మోదీ ప్రభుత్వం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. మా మంత్రి గంగుల మీద ఈడీ, సీబీఐ దాడులు చేయించారు. మల్లారెడ్డి మీద ఐటీ దాడులు చేయించారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ పీఏ ఇంటి మీద ఈడీ దాడి చేసింది. జగదీశ్ రెడ్డి పీఏ ఇంటి మీద ఐటీ దాడులు చేసింది. నామా నాగేశ్వర్ రావు మీద ఈడీ దాడులు చేయించింది. వద్దిరాజు రవిచంద్రపై సీబీఐ ..మిగతా 2లో

ఏ విచారణనైనా ధైర్యంగా ఎదుర్కొంటాం

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

న్యూఢిల్లీ, మార్చి 9: ఈడీ నోటీసులపై ఎమ్మెల్సీ కవిత స్పందించారు. విచారణకు తాను పూర్తిగా సహకరిస్తానని తెలిపారు. ఈడీ ముందుకు ధైర్యంగా వచ్చి.. విచారణ ఎదుర్కొంటానని పేర్కొన్నారు. బీఎల్ సంతోష్ సిట్ ముందుకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. సిట్ ముందుకు వచ్చేందుకు బీఎల్ సంతోష్‌కు భయమెందుకు? అని అన్నారు. బీజేపీ నాయకులు, ఆ పార్టీలో చేరిన నేతలపై కేసులు ఉండవని ఆమె విమర్శించారు.మహిళా రిజర్వేషన్ బిల్లు పెట్టి ఆమోదించాలనేది తమ ప్రధాన డిమాండ్ అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా బిల్లుకు మాత్రం ఆమోదం లేదని చెప్పారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం తమ పోరాటం కొనసాగిస్తామని వివరించారు. చట్టసభల్లో ..మిగతా 2లో

కేజ్రీ కేబినెట్‌లోకి కొత్త మంత్రులు

అతిషీకి విద్య.. భరద్వాజ్‌కు వైద్యం

న్యూఢిల్లీ, మార్చి 9: ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలు సౌరభ్ భరద్వాజ్, అతిషీ సీఎం కేజ్రీవాల్ కేబినెట్‌లో కొత్త మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా వీరిద్దరితో గురువారం సీఎం కేజ్రీవాల్ సమక్షంలో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత ..మిగతా 2లో

మీరు నీతివంతులైతే భయమెందుకు..?

తెలంగాణ మహిళల కోసమే.. కవిత లిక్కర్ వ్యాపారం చేశారా

ఢిల్లీ నడిబొడ్డున తెలంగాణ పరువు తీశారు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ, మార్చి 9: ఎమ్మెల్సీ కవిత లిక్కర్ వ్యాపారం.. తెలంగాణ, మహిళల కోసమే చేశారా? అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. గురువారం ఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సానుభూతి కోసం కల్వకుంట్ల కుటుంబం డ్రామాలు ఆడుతోందని మండిపడ్డారు. మద్యం కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే కల్వకుంట్ల కుటుంబం నాటకాలు ఆడుతోందని అన్నారు. చట్ట సభల్లో మహిళలకు సరైన ప్రాధాన్యం ఇవ్వని బీఆర్ఎస్‌కు మహిళా రిజర్వేషన్లు ఇప్పుడే గుర్తొచ్చాయా అని ప్రశ్నించారు. మీరు.. నీతి వంతులు అయితే, ఎందుకు బుజాలు ..మిగతా 2లో

సంక్షేమం వైపు నిలుస్తారా..? సంక్షోభంలోకి వెళ్తారా..?

తాగుబోతుల రాజ్యం కావాలా..? రైతన్న ప్రభుత్వం కావాలా..?

కాంగ్రెస్‌కు అవకాశమివ్వండి.. అభివృద్ధి ఫలాలు అందిస్తాం...

గుజరాత్ దోపిడీ పాలన కాదు... ఛత్తీస్‌ఘడ్‌లా సంక్షేమాన్ని అందిస్తాం..

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి 2

నీకు అవమానం జరిగితే తెలంగాణకు అవమానం జరిగినట్టా..!

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

హైదరాబాద్, మార్చి 9 (మనం న్యూస్): నీకు అవమానం జరిగితే తెలంగాణకు అవమానం జరిగినట్టా అంటూ మండిపడ్డారు కాంగ్రెస్ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క. లిక్కర్ స్కామ్.. కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాలను అతలాకుతలం చేస్తోందన్నారు. గాంధీ టోపీలు పెట్టుకుని కేజ్రీవాల్.. ఆర్టీఐలో దరఖాస్తు పెట్టి దేశాన్ని తప్పుతోవ పట్టించారన్నారు. అవినీతిని చీపురుతో ఊడ్చేస్తాం అని చెప్పిన అలాంటి కేజ్రీవాల్ లిక్కర్ స్కామ్‌లో పాల్గొనడం దుర్మార్గం అన్నారు. దేశంలో ఏ పార్టీ చేయనంత లిక్కర్ స్కామ్ కేజ్రీవాల్ సర్కార్ చేసిందని ఆరోపించారు. అన్నా హజారే ఎక్కడ ఉన్నారు? హజారే సేవ.. కేజ్రీవాల్‌కి ధార పోసినట్టు అయ్యిందని ప్రశ్నించారు. ఢిల్లీలో ఇలాంటి స్కామ్ జరిగింది ..మిగతా 2లో

కన్నీరు పెడుతున్న 'గుడాటిపల్లి'

వివాహితులకు అందని పరిహారం

కొనసాగుతున్న వివాహితుల దీక్షలు...

కనుమరుగవ్వనున్న గుడాటిపల్లి

ఏ ఒక్కరినీ అనుమతించని ఖాకీలు

ఏళ్ళ పడి మొక్కినా పోలీసు బలగాలతో పనులు

పోలీసుల ముందు గెలవక ఎదురు నిలవక ఓడిపోతున్న నిర్వాసితులు

హుస్నాబాద్, మార్చి 9, మనం న్యూస్: ఓ వైపు కన్నతల్లి లాంటి ఉన్న ఊరు, నివసించిన ఇల్లు, వాకిలి గౌరవెల్లి ప్రాజెక్టు కోసం వదిలి వెళ్లాలంటే సర్వస్వాన్ని వదులుకోవడానికి సిద్ధంగా ఉన్న పరిహరమందక పరిహసపాలవుతున్నారు గౌరవెల్లి భూనిర్వాసితులు. తోటి వారంతా పరిహరం తీసుకొని ఎక్కడో ..మిగతా 2లో

ఒంటిపూట బడుల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, మార్చి 9 (మనం న్యూస్): తెలంగాణలోని విద్యార్థులకు విద్యాశాఖ శుభవార్త చెప్పింది. ఈ నెల 15వ తేదీ నుంచి ఒంటి పూట బడులు నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణాలోని విద్యాసంస్థలు ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. అయితే. ఏప్రిల్ 25నుండి పాఠశాలలకు వేసవి సెలవులు ఇవ్వనున్నట్లు పేర్కొంది. ఉదయం 7.45 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు క్లాసులు నిర్వహించనున్నారు. ఒంటిపూట బడి సమయాల్లో అన్ని పాఠశాలల్లో స్వచ్ఛమైన తాగునీరు అందేలా చూడాలని విద్యాశాఖ అధికారులు ఆదేశించారు.ఇదిలా ఉంటే.. ఏప్రిల్ 3వ తేదీ నుంచి తెలంగాణలో పదో తరగతి పరీక్షలు ప్రారంభంకానున్నాయి. టెన్త్ పరీక్షలు ఆరు పేపర్లకు కుదించింది విద్యాశాఖ. వంద శాతం సిలబస్తో పరీక్షల నిర్వహణ ఉంటుందని, ప్రతీ పరీక్షకు 3 గంటల సమయం కేటాయించామని విద్యాశాఖ తెలిపింది. టెన్త్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులు ఉంటాయని స్పష్టం చేశారు.

మంచిమాట

భగవంతుడు విగ్రహాల్లో ఉండడు. మీ భావాలే భగవత్ స్వరూపం. మీ మనసే దేవాలయం.

శుభోదయం

పేదలపై వరాల జల్లు

(మొదటిపేజీ తరువాయి)

ఇళ్లు కట్టిస్తామని మంత్రి తెలిపారు. గృహ లక్ష్మి పథకం ద్వారా 4 లక్షల మందికి ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలపై మంత్రి మాట్లాడుతూ.. రెండో విడత కింద లక్షా 30 వేల కుటుంబాలకు దళితబంధు అందిస్తామని ప్రకటించారు. ఏటా ఆగస్టు 16న దళితబంధు వేడుకలు నిర్వహిస్తామని, ఒక్కో నియోజకవర్గంలో 11 వందల మంది చొప్పున, మొత్తం లక్షా 30 వేల మందికి దళితబంధు అందిస్తామని హరీష్ అన్నారు. ఇక గృహ లక్ష్మి కింద ఒక్కో నియోజకవర్గానికి 3 వేల చొప్పున ఇళ్లు నిర్మిస్తామన్న మంత్రి.. వెంటనే లబ్ధిదారుల ఎంపిక ప్రారంభించాలని నిర్ణయించామని తెలిపారు. ఇందులో భాగంగానే ఒక్కో ఇంటికి ప్రభుత్వం 3 లక్షలు గ్రాంట్‌గా ఇస్తామన్న మంత్రి, 3 విడతల్లో లక్ష చొప్పున అందిస్తామన్నారు. ఈ పథకం కోసం రూ.12 వేల కోట్ల నిధులు కేటాయించినట్లు మంత్రి చెప్పుకొచ్చారు. ఇల్లాలు పేరు మీదనే ఇళ్లు మంజూరు అవుతాయని, గతంలో పేదల ఇళ్లపై ఉన్న అప్పులను రద్దు చేస్తున్నామన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఏప్రిల్ 14న అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నామని హరీశ్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద పండగగా నిర్వహిస్తామన్నారు. సచివాలయం, అమరుల స్మారకం పనులు తుది దశలో ఉన్నాయన్న హరీశ్‌రావు.. జూన్ 2లోపు వాటినీ ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రెండో విడత గొర్రెల పంపిణీ పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఇందుకోసం రూ.4,463 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏప్రిల్లో ప్రారంభించి.. ఆగస్టు నాటికి పూర్తి చేస్తామని వెల్లడించారు. అలాగే 4 లక్షల ఎకరాల్లో పోడుభూముల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు.

కాశీ, శబరిమలల్లో రాష్ట్ర భక్తుల కోసం భవనాలు..

రాష్ట్రం నుంచి కాశీ, శబరిమల యాత్రలకు ప్రజలు భారీగా వెళ్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే కాశీ, శబరిమలల్లో రాష్ట్ర భక్తుల కోసం భవనాలు నిర్మించాలని నిర్ణయించినట్లు చెప్పారు. కాశీలో వసతి గృహ సముదాయం కోసం రూ.25 కోట్లు, శబరిమలలో వసతి గృహం కోసం రూ.25 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ''తెలంగాణ నుంచి కాశీ, శబరిమలలకు ప్రజలు పెద్దఎత్తున వెళ్తున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆ రెండు చోట్ల వసతి గృహాలు నిర్మించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించాం. ఇందుకోసం రూ.50 కోట్లు కేటాయించాం.'' అని మంత్రి హరీశ్‌రావు తెలిపారు.

ఇండ్ల క్రమబద్ధీకరణపై కీలక నిర్ణయం..

ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని నివాసం ఏర్పాటు చేసుకున్న వారికి ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించింది. ఆయా ఇండ్ల నిర్మాణానికి మరోసారి గడువును పొడిగించింది. కటాఫ్ డేట్ నెల రోజుల పాటు రిలాక్సేషన్ ఇవ్వాలని సీఎం కేసీఆర్ అధ్యక్షతన కేబినెట్ నిర్ణయం తీసుకున్నది. ఇందుకు సంబంధించిన వివరాలను మంత్రి హరీశ్‌రావు వివరించారు. 'కేబినెట్‌లో పేదలకు సంబంధించి మరో కీలక నిర్ణయం తీసుకున్నాం. జీవో 58,59 కింద కొద్ది మంది మిగిలిపోయిన వారు మేం గతంలో దరఖాస్తు చేసుకోలేకపోయాం, కటాఫ్ తేదీ నుంచి ఉపశమనం కల్పించాలని, పేదలకు అందరికీ ఇండ్లపై హక్కులు కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా విజ్ఞప్తులు వచ్చాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ ఎంతో ప్రేమతో.. వారందరికీ చివరిసారిగా అవకాశం ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. జీవో 58 కింద ఒక్క రూపాయి లేకుండా పేదలందరికీ ఇండ్లపై హక్కులు కల్పిస్తున్నాం. గత కాంగ్రెస్, తెలుగు దేశం ప్రభుత్వాలు ఉన్న సమయంలో జేసీబీలు, ప్రొక్లయిన్లతో కూలగొట్టే ప్రయత్నం చేయడం.. పేదలు భయం నీడలో బ్రతికేటట్టు చేసిన పరిస్థితులు ఆ రోజుల్లో ఉండేవి. కానీ, అలాంటి పేదలను గుండెలకు హత్తుకొని ఇవాళ వారికి పట్టాలు ఇచ్చే కార్యక్రమాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్నది. జీవో 58 కింద 1,45,668 మందికి పట్టాలు ఇవ్వడం జరిగింది. ఇవే కాకుండా ఇంకా కొందరు పేదలు మిగిలిపోయారని, కటాఫ్ తేదీ నుంచి ఉపశమనం కల్పించాలని, అందరికీ అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తులు వచ్చాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చివరిసారిగా.. నెల రోజులపాటు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఇచ్చారు. దరఖాస్తులను పరిశీలించి, అర్హులందరికీ హక్కులు కల్పించాలని కేబినెట్లో నిర్ణయించాం. అలాగే 59 జీవోకు సంబంధించి అవే నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. 59జీవో కింద 42వేలమంది లబ్ధిపొందారు. కటాఫ్ తేదీ గతంలో 2014లో తేదీ ఉండేది, దాన్ని 2020కి పెంచాం. ఆ లోపు ఎవరైనా ఇండ్లు కట్టుకుంటే వారందరికీ 58, 59 జీవో కింద వారికి హక్కులు కల్పించి, పేదల జీవితాల్లో ఉత్సాహం, ఆనందం నింపాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఇది గత ప్రభుత్వాలు, మా ప్రభుత్వానికి ఉన్న తేడా. గతంలో ఉన్న ప్రభుత్వాలు కూల్చడంతో పాటు ఉసురుపోసుకునే వారు. పేదల దగ్గర రాజకీయ నాయకులు, గల్లీ లీడర్లు ఇబ్బందులు పెట్టే పరిస్థితులుండేవి. కానీ, ఇప్పుడు ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే పట్టాలను వారి ఇండ్లకు వెళ్లి ఉచితంగా ఇస్తున్నాం' అని హరీశ్‌రావు వివరించారు.

పాక్.. ముందు ఇల్లు చక్కదిద్దుకో

న్యూయార్క్, మార్చి 9: పొరుగువారిపై నిందలు వేసే ముందు తమ ఇంటిని తాము చక్కదిద్దుకోవాలని పాకిస్థాన్‌ను ఉద్దేశించి భారత్ తీవ్రంగా స్పందించింది. ఐరాస వేదికగా దాయాది దేశానికి చురకలు అంటించింది. భారత్ మానవహక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతోందని పాక్ చేసిన ఆరోపణలనుద్దేశించి ఈ మేరకు స్పందించింది. 'పాకిస్థాన్ తన దేశం గురించి పట్టించుకోకుండా ఏది తప్పు..? ఏది ఒప్పు..? అని ప్రపంచానికి నీతులు చెప్పే పనిలో ఉంది. ముందు తమ ఇంటిని చక్కదిద్దుకోవాలనేదీ మా సూచన. అలాగే సొంత ప్రజల మానవ హక్కుల పరిరక్షణలో దారుణమైన రికార్డును మెరుగుపరుచుకోవాలి' అని విదేశాంగ మంత్రిత్వ శాఖ అండర్ సెక్రటరీ జగ్‌ప్రీత్ కౌర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇటీవల పాక్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ.. జమ్మూకశ్మీర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ ఆక్రమిత ప్రాంతం అనే పదం వాడారు. దీనిని భారత్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. ఐరాసకు భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ ఘాటుగా స్పందించారు. 'ఈ రోజు మనం ప్రపంచవ్యాప్తంగా మహిళలకు భద్రత, శాంతియుత పరిస్థితులను నెలకొల్పాలనే ముఖ్యమైన అంశంపై చర్చ జరుపుతున్నాం. ఈ సమయంలో జమ్మూకశ్మీర్‌పై పాకిస్థాన్ ప్రతినిధులు చేసిన పనికిమాలిన, నిరాధారమైన, రాజకీయ ప్రేరేపిత వ్యాఖ్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. అలాంటి ద్వేషపూరిత, అసత్య ప్రచారాలకు ప్రతిస్పందించడం కూడా దండగే' అని ఆమె మండిపడ్డారు.

81 క్షిపణులతో విరుచుకుపడ్డ రష్యా

మాస్కో, మార్చి 9: ఉక్రెయిన్‌పై రష్యా క్షిపణుల వర్షం కురిపించింది. ఒక్క రోజులో వివిధ నగరాలపై 81 క్షిపణులను ప్రయోగించింది. ఈ విషయాన్ని ఉక్రెయిన్ రక్షణశాఖ ధ్రువీకరించింది. తాము 34 క్షిపణులను, షాహిద్ డ్రోన్లను కూల్చివేసినట్లు వెల్లడించింది. రష్యా ల్వీవ్‌పై చేసిన రాకెట్ దాడిలో కనీసం ఐదుగురు మరణించారు. మరోవైపు డెనిప్రోపెట్రోవస్క్‌పై జరిగిన క్షిపణి దాడిలో మరో వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు.ఇక జపోరిజియా అణు విద్యుత్తు కేంద్రానికి ఉక్రెయిన్ విద్యుత్తు వ్యవస్థకు మధ్య ఉన్న చివరి సంబంధం తెగిపోయింది. ఈ కేంద్రం వద్ద దాడి జరగడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని అణుకేంద్రం నిర్వహిస్తున్న ఎనర్గో ఆటమ్ ఉద్యోగి ఒకరు వెల్లడించారు. మాస్కో ఆధీనంలోని జపోరిజియా నగరంలోని రష్యా అధికారులు మాట్లాడుతూ ఈ అణువిద్యుత్తు కేంద్రానికి ఉక్రెయిన్ విద్యుత్తు సరఫరా నిలిపివేయడం కవ్వింపు చర్యే అని పేర్కొన్నారు. నేడు ఉక్రెయిన్ రాజధాని కీవ్‌లోని పశ్చిమ, దక్షిణ భాగాలపై రష్యా దాడులు నిర్వహించింది. ఈ దాడిలో చాలా వాహనాలు ధ్వంసమయ్యాయి. ప్రజలు షెల్టర్లలోనే ఉండాలని కీవ్ మేయర్ అభ్యర్థించారు. నగరంలో ప్రతి 10 ఇళ్లలో నాలుగు చోట్ల విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. రేవు నగరమైన ఒడిస్సాలో విద్యుత్తు వ్యవస్థలపై భారీగా క్షిపణి దాడులు జరిగాయి. దీంతో చాలా చోట్ల విద్యుత్తు సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇక్కడ ఇళ్లపై కూడా క్షిపణులు కూలినట్లు వార్తలొస్తున్నాయి. కానీ ప్రాణనష్టం జరగలేదు. ఖర్కీవ్ నగరంపై రష్యా 15 క్షిపణులను ప్రయోగించింది. జనావాసాలు, ఇతర భవనాలు దెబ్బతిన్నాయి. జనవరి తర్వాత ఉక్రెయిన్‌పై జరిగిన అతిపెద్ద దాడి ఇదే. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ యుద్ధాన్ని కొన్నేళ్లపాటు సాగదీస్తాడని అమెరికాకు చెందిన నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ ఆవ్రిల్ హైనస్ వెల్లడించారు. సరికొత్తగా భారీ దాడులు చేసే సామర్థ్యం రష్యాలో తగ్గిపోయిందని ఆమె విశ్లేషించారు. రష్యా సైన్యం తిరిగి పుంజుకోవడానికి అమెరికా సహకరించదని.. అదే సమయంలో పుతిన్ సమయాన్ని తనకు అనుకూలంగా మార్చుకోవాలని భావిస్తాడని వెల్లడించారు. ఈ క్రమంలో విరామాలతో కూడిన సుదీర్ఘ యుద్ధం మాత్రమే ఆయన ఎదుట ఉన్న అత్యుత్తమ మార్గమన్నారు. బక్ముత్ నగరంపై ఆధిక్యం కోసం కొన్ని నెలలుగా రష్యా సేనలు ఉక్రెయిన్ దళాలతో పోరాడుతున్నాయి. తాజాగా ఈ నగరంలో కొన్ని విజయాలు సాధించి.. ముందడుగు వేశాయి.

మనీశ్ సిసోడియాను అరెస్టు చేసిన ఈడీ

(మొదటిపేజీ తరువాయి)

ఉంటున్నారు. ఈయనకు బెయిల్ మంజూరు విషయంలో శుక్రవారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో వాదనలు జరగనున్నాయి. ఈ తరుణంలో ఈడీ ఆయన్ని అరెస్టు చేయడం గమనార్హం. గత రెండు రోజులుగా తిహార్ జైలులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గదిలో సిసోడియాను ప్రశ్నించిన ఈడీ.. తాజాగా ఆయన్ను అరెస్టు చేసినట్లు ప్రకటించింది. రేపు కోర్టులో ప్రవేశపెట్టనున్నారు.మద్యం కుంభకోణం కేసులో ఫిబ్రవరి 26న సీబీఐ అరెస్టు చేసిన తర్వాత బెయిల్ కోసం సిసోడియా తొలుత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. అయితే, పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. పిటిషన్‌దారుకి ట్రయల్ కోర్టు, ఢిల్లీ హైకోర్టుల నుంచి రక్షణ పొందే వీలుండగా నేరుగా సుప్రీంకోర్టుకు రావడమేంటని ధర్మాసనం ప్రశ్నించింది. దీంతో ఆయన బెయిల్ కోసం ఢిల్లీ కోర్టును ఆశ్రయించారు. బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ.. రౌస్ అవెన్యూ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మార్చి 4న దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం వాదనలను శుక్రవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై వాదనలు జరగాల్సిన తరుణంలో మరో దర్యాప్తు సంస్థ ఆయన్ని అరెస్టు చేయడం చర్చనీయాంశంగా మారింది.

సిసోడియాను ఈడీ అందుకే అరెస్టు చేసింది.. కేజ్రీవాల్

మనీశ్ సిసోడియాను ఈడీ అరెస్టు చేయడంపై ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్ స్పందించారు. ''మనీశ్‌ను తొలుత సీబీఐ అరెస్టు చేసింది. సీబీఐకి ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఎక్కడా వారికి డబ్బు దొరకలేదు. శుక్రవారం మనీశ్ బెయిల్ పిటిషన్ విచారణ ఉంది. ఆయన రేపు విడుదలయ్యేవారు. అందువల్ల ఈరోజే సిసోడియాను ఈడీ అరెస్టు చేసింది. వాళ్ల లక్ష్యమంతా ఒక్కటే.. ఎట్టిపరిస్థితుల్లో మనీశ్‌ను లోపలే ఉంచడం. రోజుకో కొత్త నకిలీ కేసును సృష్టిస్తుండటం ప్రజలు చూస్తున్నారు. సమాధానం చెబుతారు'' అని ట్వీట్ చేశారు.

కేజ్రీ కేబినెట్‌లోకి కొత్త మంత్రులు

(మొదటిపేజీ తరువాయి)

రామ్‌వీర్ సింగ్ ధుదుర్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఇటీవల ఢిల్లీ మద్యం కేసులో మనీశ్ సిసోడియాను సీబీఐ అరెస్టు చేయడం, అంతకముందు మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన సత్యేందర్ జైన్ తమ మంత్రి పదవులకు ఇటీవల రాజీనామాలు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఖాళీ అయిన రెండు మంత్రి పదవులను భర్తీ చేశారు. సిసోడియా నిర్వహించిన విద్యాశాఖతో పాటు పబ్లిక్ వర్క్స్, విద్యుత్, పర్యాటక శాఖలను అతిషీ చూడనున్నారు. అలాగే, గతంలో జైన్ చూసిన వైద్య ఆరోగ్య శాఖతో పాటు పట్టణాభివృద్ధి, జలవనరులు, పరిశ్రమల శాఖలను ఇకనుంచి భరద్వాజ్ నిర్వహించనున్నారు. ఇటీవల సిసోడియా, జైన్ రాజీనామాలను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించారు. ఆ తర్వాత అతిషీ, భరద్వాజ్ పేర్లను సీఎం కేజ్రీవాల్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు పంపారు. దీంతో ఆయన వీరిద్దరి పేర్లను రాష్ట్రపతికి సూచించగా ఆమె అంగీకరించారు. అయితే, ఈ నెల 17 నుంచి జరిగే బడ్జెట్ సమావేశాల్లో వీరిద్దరు మంత్రులూ పాల్గొననున్నారు. 2013 నుంచి ఎమ్మెల్యేగా ఉన్న భరద్వాజ్.. కేజ్రీవాల్ సారథ్యంలో తొలిసారి ఏర్పాటైన ప్రభుత్వంలో కొద్ది కాలం పాటు మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం ఆప్ జాతీయ అధికార ప్రతినిధిగా ఉన్న ఆయన.. ఢిల్లీ జల్ బోర్డు ఉపాధ్యక్షుడు కూడా. ఇక అతిషీ విషయానికి వస్తే.. పార్టీ వ్యవహారాల్లో చురుగ్గా ఉండే ఆమె 2020 ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యే అయ్యారు. సిసోడియా విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఆయనకు సలహాదారుగానూ పనిచేశారు.

పాక్ కవ్వింపు చర్యలను.. మోదీ చూస్తూ ఊరుకోరు

(మొదటిపేజీ తరువాయి)

యూఎస్ ప్రయోజనాలకు ముప్పుగా మారవచ్చు' అని ఆ నివేదిక పేర్కొంది. ఈ విషయంలో యూఎస్ జోక్యానికి పిలుపునిచ్చింది. గతంలోని సంక్షోభాలను బట్టి చూస్తే.. వాస్తవాధీన రేఖ వద్ద స్వల్ప స్థాయి ఆకస్మిక ఘర్షణలు అవకాశం ఉండొచ్చని తెలిపింది. అలాగే భారత్, పాకిస్థాన్ మధ్య ఉన్న ఉద్రిక్త పరిస్థితులపై కూడా ఆందోళన వ్యక్తం చేసింది. 'భారత్ వ్యతిరేక మిలిటెంట్ గ్రూపులకు మద్దతు ఇచ్చిన చరిత్ర పాకిస్థాన్‌కు ఉంది. పాక్ రెచ్చగొట్టే చర్యలకు మోదీ నాయకత్వంలోని భారత్ గతంలో కంటే దీటుగా సైనికశక్తితో స్పందించగలదు. కశ్మీర్‌లో అశాంతి వంటి అంశాలు ఈ అణ్వాయుధ దేశాల మధ్య ఉద్రికత్తలను పెంచుతున్నాయి' అని ఆ నివేదిక పేర్కొంది. అయితే 2021 ప్రారంభంలో నియంత్రణ రేఖ వద్ద కాల్పుల విరమణ ఒప్పందం పునరుద్ధరణ ఇరు దేశాల మధ్య శాంతియుత పరిస్థితులకు దోహదం చేయొచ్చని అంచనావేసింది.

నీకు అవమానం జరిగితే తెలంగాణకు అవమానం జరిగినట్టా..!

(మొదటిపేజీ తరువాయి)

హజారే బయటకు వచ్చి మాట్లాడాలి అంటూ డిమాండ్ చేశారు. పాలసీ క్యాబినెట్ ఉమ్మడి నిర్ణయం.. మంత్రి ఒక్కడిదే బాధ్యత కాదని గుర్తు చేశారు. సిసోడియానే కాదు.. కేజ్రీవాల్ కూడా బాధ్యుడే అంటూ ఆరోపించారు. దేశానికి సమాధానం చెప్పాలని కోరారు. కవిత మీద అభియోగాలు వచ్చాయి.. సమగ్ర విచారణకి సిద్ధం అని చెప్పాలి కానీ తెలంగాణకు అవమానం అనడం ఏంటి ? అని ప్రశ్నించారు.తెలంగాణకి లిక్కర్ అవినీతికి సంబంధం ఏంటి? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. నీకు అవమానం జరిగితే తెలంగాణకు అవమానం జరిగినట్టా? తెలంగాణ ప్రజలు గమనించాలని అన్నారు. అవినీతిలో ఎంత పెద్దవాళ్ళు అయినా.. దర్యాప్తు సంస్థలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎవరినీ వదిలిపెట్టొద్దని సూచించారు. ఈడీ, సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చారని, అయినా పిలవడం వేధించడమే అన్నారు. లిక్కర్ కేసుకి.. వేధింపులకు సంబంధం లేదన్నారు. కవిత లిక్కర్ స్కామ్ చేస్తే.. జనంకి ఏం సంబంధం అంటూ భట్టి విక్రమార్క మండిపడ్డారు.

ఏ విచారణనైనా ధైర్యంగా ఎదుర్కొంటాం

(మొదటిపేజీ తరువాయి)

33 శాతం రిజర్వేషన్లు మహిళలకు కేటాయించాలని వివరించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు కోసమే జంతర్మంతర్ వద్ద ధర్నా చేపడుతున్నామని కవిత తెలిపారు. 2014, 2018 ఎన్నికల్లోనూ బిల్లుపై బీజేపీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. బీజేపీకి 300కు పైగా ఎంపీ స్థానాలు.. ఇచ్చినా బిల్లు ఆమోదించలేదని పేర్కొన్నారు. మహిళా బిల్లుపై నోరు విప్పకుండా.. బిల్లు అంశాన్ని కోల్ స్టోరేజీలో పెట్టిందని ఆరోపించారు. ఈనెల 10న మహిళా బిల్లుపై దీక్ష చేస్తామని.. మార్చి 2న పోస్టర్ రిలీజ్ చేశామని అన్నారు.తమ దీక్షకు మద్దతిస్తూ 18 పార్టీలు ముందుకొచ్చాయని కవిత తెలిపారు. మార్చి 10న దీక్ష చేస్తామనగానే.. 9న విచారణకు రావాలని ఈడీ సమన్లు ఇచ్చిందని చెప్పారు. ధర్నాకు సంబంధించి ముందస్తు కార్యక్రమాల వల్ల 11న వస్తానని చెప్పానని వివరించారు. మహిళలను ఇంటికొచ్చి విచారించాలనే చట్టం చెబుతోందని అన్నారు. మహిళలను విచారించే విధానాలకు విరుద్ధంగా తనను విచారణకు పిలిచారని ఆరోపించారు.తమ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కేంద్రం లక్ష్యంగా చేసుకుందని కవిత మండిపడ్డారు. ఏ విచారణనైనా ధైర్యంగా ఎదుర్కొంటాం. మోదీ వన్ నేషన్.. వన్ ఫ్రెండ్ స్కీమ్‌ను అమలు చేస్తున్నారు. బీజేపీకి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అవుతుంది. మహిళా బిల్లు ఆందోళన అనగానే నాకు ఈడీ నోటీసులిచ్చారు. వంట గ్యాస్ ధరలపై మరొకరు గళమెత్తితే వాళ్లకు కూడా ఈడీ నోటీసులిస్తారు. కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే దర్యాప్తు సంస్థలను పంపుతున్నారని' కవిత తెలిపారు.

మీరు నీతివంతులైతే భయమెందుకు..?

(మొదటిపేజీ తరువాయి)

తడుముకుంటున్నారని ప్రశ్నించారు. ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయాల్సిన అవసరం బీజేపీకి లేదన్నారు. అక్రమార్కులను దోషులుగా నిలబెట్టడమే దర్యాప్తు సంస్థల పని అన్న కిషన్ రెడ్డి.. అవినీతికి వ్యతిరేకంగా తమ ప్రభుత్వం కఠినంగా ఉంటుందని స్పష్టం చేశారు.''అబద్ధాలు ఆడటంలో కల్వకుంట్ల కుటుంబాన్ని మించిన వారు దేశ రాజకీయాల్లో ఎవరూ ఉండరు. 'ఉల్టా చోర్ కొత్వాల్ కో డాంటే' అన్న చందంగా ఈరోజు కల్వకుంట్ల కుటుంబం వ్యవహరిస్తోంది. నేను సీఎం కుమార్తెను.. నా మీద కేసు ఎట్లా పెడతారు? నేనొక మహిళను, తెలంగాణ బిడ్డను అని కవిత అంటున్నారు. మీరు ఢిల్లీకి వెళ్లండి, అక్కడ మద్యం వ్యాపారం చేసి అక్రమంగా డబ్బులు సంపాదించండని తెలంగాణ సమాజం కల్వకుంట్ల కుటుంబానికి చెప్పిందా? ఢిల్లీ వెళ్లి ఆప్‌తో కలిసి అక్రమంగా మద్యం వ్యాపారం చేయాలని తెలంగాణ ఆడబిడ్డలు చెప్పారా? ఈరోజు తెలంగాణ ప్రజలు కానీ, ఆడబిడ్డలు కానీ.. సీఎం కుమార్తె చేసిన పని కారణంగా సిగ్గుతో తలదించుకునే పరిస్థితి ఏర్పడింది. ఒక మహిళా మంత్రి లేకుండా పాలన చేసిన పార్టీ మహిళా రిజర్వేషన్ల గురించి మాట్లాడుతారా? ఈడీ నోటీసు రాగానే మహిళా రిజర్వేషన్ గుర్తుకు వచ్చిందా?'' అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు.

పచ్చ కామెర్ల వాడికి లోకమంతా పచ్చగానే..

ఇదిలావుంటే, ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఉద్దేశించి బీజేపీ నాయకురాలు డీకే అరుణ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీజేపీ కక్ష సాధింపులకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు సరికాదన్నారు. కవితకు ఈడీ నోటీసులు ఇవ్వడం వెనుక కక్ష సాధింపులు లేవనారు. పచ్చ కామెర్ల వాడికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుందని అధికారంలోకి వచ్చిన వెంటనే అందరిపై కక్ష సాధింపులకు దిగిన కల్వకుంట్ల కుటుంబానికి, బీఆర్ఎస్ పార్టీకి అందరూ అలాగే చేస్తున్నట్టు అనిపిస్తున్నారని విమర్శించారు.

డబుల్ ఇంజిన్ అంటే మోదీ, అదానీ

(మొదటిపేజీ తరువాయి)

దాడులు చేసింది. పార్థసారథి రెడ్డి, మన్నె శ్రీనివాస్ రెడ్డిపై ఐటీ దాడులు చేయించారు. ఎమ్మెల్సీ రమణపై ఈడీ విచారణ జరిపారు. మంచిరెడ్డి కిషన్ రెడ్డి, పైలట్ రోహిత్ రెడ్డిని ఈడీ విచారించింది. మోదీ ప్రభుత్వం ఈడీ, సీబీఐ ఐటీని ఉసిగొల్పింది. అక్కడ చేయగలిగింది ఏమీ లేక.. కేసీఆర్ నాయకత్వంలో దేశంలో బీఆర్ఎస్ పురోగమిస్తున్న విధానం, తెలంగాణలో ఒక అజేయమైన శక్తిగా ఎదిగిన విధానాన్ని గమనించిన తర్వాత ఎమ్మెల్సీ కవితకు కూడా ఈడీ సమన్లు పంపింది. ఇవి ఈడీ సమన్లు కాదు.. కచ్చితంగా మోదీ సమన్లు. ఇది రాజకీయంగా చేసే చిల్లర ప్రయత్నం. సీబీఐ, ఈడీ, ఐటీ కేంద్రం చేతుల్లో కీలుబొమ్మలాగా మారాయాని కేటీఆర్ ధ్వజమెత్తారు.

2014 తర్వాత 5,422 కేసులు

2014 తర్వాత ప్రతిపక్షాలపై 5,422 ఈడీ కేసులు నమోదు అయ్యాయ అని కేటీఆర్ తెలిపారు. 23 కేసుల్లో మాత్రమే తీర్పు వచ్చింది. ప్రతిపక్షాలు లేకుండా చేయాలనేదే మోదీ ప్రధాన ఉద్దేశం. కాంగ్రెస్ మీద 24, టీఎంసీ 19, ఎన్సీపీ 11, శివసేన ఉద్ధవ్ ఠాక్రే 8 కేసులు నమోదు అయ్యాయి. డీఎంకే 6, బీజేడీ మీద 6 ఈడీ కేసులు నమోదు అయ్యాయని వివరించారు. అతనిపై ఎలాంటి కేసులు నమోదు కాదు. నేను బీజేపీ ఎంపీనని ఒకాయన డైరెక్ట్ కామెంట్ చేశాడు. తనపై ఈడీ దాడులు జరగవని స్పష్టం చేశారు.

డబుల్ ఇంజిన్ అంటే మోదీ.. అదానీ..

9 ఏండ్ల పాలనలో 9 రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చిన మాట వాస్తవం కాదా..? పెద్ద ఎత్తున పార్టీలను చీల్చిన మాట నిజం కాదా..? డబుల్ ఇంజిన్ అంటే దేశానికి అర్థమైంది. ఒక ఇంజిన్ మోదీ, ఇంకో ఇంజిన్ అదానీ. మునుగోడులో ఒక వ్యక్తికి 18 వేల కోట్ల కాంట్రాక్ట్ ఇచ్చింది వాస్తవం కాదా..? దీనిపై ఇప్పటి వరకు జవాబు చెప్పే దమ్ము బీజేపీ నాయకుడికి ఉందా..? విదేశాల్లో బొగ్గును ఎందుకు కొనాలి.. అని సీఎం కేసీఆర్, యూపీ సీఎం కేంద్రాన్ని అడిగితే ఇంత వరకు స్పందన లేదు. కర్ణాటకలో అత్యంత అవినీతి ప్రభుత్వం ఉందని పత్రికలు చెబుతున్నాయి. మోదీ – అదానీ స్నేహం గురించి అందరికీ తెలుసు అని కేటీఆర్ తెలిపారు.

సంక్షేమం వైపు నిలుస్తారా..? సంక్షోభంలోకి వెళ్తారా..?

కరీంనగర్ బ్యూరో, మార్చి 24 (మనం న్యూస్): ''తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఆలోచించండి... సంక్షేమం వైపు నిలుస్తారా..? సంక్షోభంలోకి వెళ్తారా..? తాగు బోతుల రాజ్యం కావాలా..? రైతన్నల ప్రభుత్వం కావాలా...?.. యావత్ ప్రజల సంక్షేమాన్ని కాంక్షించే కాంగ్రెస్ ప్రభు త్వానికి స్వాగతం పలుకుతారా..? ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్ము తూ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ యావత్ దేశాన్ని సంక్షోభం లోకి నెడుతోన్న బిజెపి వైపు వెళ్లారా..? ఎందరో అమరుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలంగాణను తాగుబోతుల రాజ్యంగా మార్చిన కెసిఆర్ పాలన కావాలా..? రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వస్తోన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిరిగి నిలబెడతారా..? ఇదే సరైన తరుణం ఆలోచించి ఓటు వేయండి.. కాంగ్రెస్‌కు మరోసారి అవకాశమివ్వండి... అభివృద్ధి, సంక్షేమ ఫలాల రుచి చూపిస్తాం'' అంటూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్షల కు అనుగుణంగా సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్ర ప్రకటన చేసిన ఇదే వేదిక నుంచి చెబుతున్నా.. కాంగ్రెస్‌కు మరోసారి అవకాశమివ్వండి.. సంక్షేమ ఫలితాలు అనుభవించండి అని తెలిపారు.

తెలంగాణ ఏర్పాటును అవహేళన చేసిన బీజేపీకి తెలంగాణ ఓట్లెందుకు..?

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు విషయంలో అవహేళన చేసిన నరేంద్ర మోడీ నేతృత్వంలో కొనసాగుతోన్న బిజెపి నాయకులకు ఈ ప్రాంత ప్రజల ఓట్లు అడిగే నైతిక అర్హత లేదని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్

సెంట్రల్ లైటింగ్ వచ్చిందోచ్....

అశ్వారావుపేట, మార్చి 9 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలో అశ్వరావుపేట పంచాయతీ ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు వేసి చూస్తున్న సెంట్రల్ లైటింగ్ నాలుగు లైన్ల రహదారికి కళ నేటికీ నెరవేరినట్టు అస్వరావుపేట ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరావు తెలిపారు వివరాల్లోకి వెళ్తే అశ్వరావుపేట రింగ్ రోడ్డు నుంచి బూర్గంపాడు వెళ్లే రహదారికి ఇరువైపులా నాలుగు రోడ్ల నాలుగు లైన్ల రోడ్డు విస్తీర్ణంతోపాటు సెంటర్ లైటింగ్ ఏర్పాటు కోసం ప్రభుత్వం 15 కోట్ల 75 లక్షల రూపాయలు 1.5 కిలో మీటర్లు. వెచ్చించినట్టు మరియు ఈ సెంట్రల్ లైటింగ్ అశ్వరావుపేటకు తీసుకువచ్చిన ందుకు ఎమ్మెల్యే మచ్చ నాగేశ్వరావు పార్టీలకు అతీతంగా పలువురు ప్రజలు రాజకీయ నాయకులు కొనియాడారు


DMF Aswaraopeta

వాడి వేడిగా మండల సర్వసభ్య సమావేశం

- బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని సర్పంచ్‌ల ఆవేదన

శంకరపట్నం, మార్చి 9 (మనం న్యూస్): ఎంపిపి ఉమ్మెత్తల సరోజన అధ్యక్షతన గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడి వేడిగా కొనసాగింది. ఈ సందర్భంగా మండలంలోని పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ తమ గ్రామాల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రభుత్వం బిల్లుల చెల్లింపులో తీవ్ర తాత్సారం చేస్తుండడం వల్ల ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులు చేయిస్తామని హామీనిచ్చి గెలిచిన తాము తప్పనిసరి పరిస్థితుల్లో అప్పులు చేసి అభివృద్ధి పనులు నిర్వహించామని, తీరా తాము చేపట్టిన పనులకు ప్రభుత్వం బిల్లులు అందించకపోతే తమ పరిస్థితులేంటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి సభ్యులు లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడివో బషీరుద్దీన్, వైస్ ఎంపిపి పులికోట రమేష్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చట్టాలపై మహిళకు అవగాహన అవసరం

- మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి మారుతి దేవి

బీబీనగర్, మార్చి 9 (మనం న్యూస్) : ప్రతి మహిళ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలతో జీవించేందుకు తమకు రాజ్యాంగం కల్పించిన హక్కులపై అవగాహన ఉండాలని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి మారుతి దేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నెమురగొముల గ్రామంలోని వీఎల్ఎన్ గార్డెన్ లో గురువారం మహిళా చట్టాలు- సాధికారత అంశాలపై మండల న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. పురుషులకు ధీటుగా అన్ని రంగాల్లోనూ తమ సత్తా చాటుతున్నారని అయితే వారి రక్షణకు రాజ్యాంగం వారికి కల్పించిన హక్కులపై అవగాహన ఉండడం లేదని అన్నారు. కావున మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. కోర్టుకు వచ్చే కేసులను చూస్తే మనస్సు చలించి పోతుందని, బాలికలు, మహిళలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా న్యాయ సహాయం, న్యాయ సలహా, చట్టాలపై అవగాహన కలుగచేయటం, లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారం వంటి విధులు నిర్వర్తిస్తూ, దీనిలో భాగంగా జాతీయ మహిళా కమిషన్ లక్ష్యం ప్రతి మహిళ చట్టాల పట్ల అవగాహన కల్పించుకొని, వారి హక్కుల సాధికారత సాధించుకోవటానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. న్యాయవాదులు రమేష్ కుమార్, శంకర్ మాట్లాడుతూ.. కుటుంబ చట్టాలు, గృహహింస, వరకట్న నిషేధం, పిఎన్డిటి చట్టం మరియు తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం చట్టాలపై రూపొందించిన అవగాహన కరపత్రాల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్, ఎంపీడీవో శ్రీవాణి, రూరల్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు, గ్రామస్తులు, మహిళాసంఘాలు, అంగన్వాడీ సూపరవైజర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మగువ లేనిదే మనుగడ లేదు

- న్యాయస్థానంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

హుజూర్‌నగర్, మార్చి 9, మనం న్యూస్: మగువ లేనిదే మనుగడ లేదని, సృష్టికి మూలం స్త్రీయేనని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్, జూనియర్ సివిల్ జడ్జి సంకేత్ మిత్రలు అన్నారు. అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక న్యాయస్థానంలో జరిగిన మహిళ న్యాయ విజ్ఞాన సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ.... ప్రతి పురుషుడి విజయం వెనుక స్త్రీ హస్తం ఉంటుందనే నానుడి ముమ్మాటి వాస్తవమన్నారు. తల్లిగా, చెల్లిగా, భార్యగా వివిద రూపాల్లో స్త్రీ అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. ఆర్టికల్ 15 ప్రకారంగా అనేక రకాల చట్టాలు చేయబడ్డాయన్నారు. అనంతరం సీడీపీవో విజయలక్ష్మి, మహిళ న్యాయ వాదులు సుంకరి ప్రదీప్తి, మౌనికలను న్యాయమూర్తులు ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి జక్కుల నాగేశ్వర్‌రావు, అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాస్‌రావు, ఏజీపీ ఉప్పల గోపాలకృష్ణమూర్తి, సీడీపీవో విజయలక్ష్మి, సీఐరామలింగారెడ్డి, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షులు చనగాని యాదగిరి, న్యాయవాదులు సుంకరి ప్రదీప్తి , మౌనిక, రవికుమార్, కృష్ణయ్య,అంజయ్య,రాఘవరావు,సురేష్, వెంకటేష్, నాగార్జున, చంద్రయ్య, శ్రీనివాస్‌రావు, లక్ష్మారెడ్డి, అంజయ్య, వెంకట్‌రెడ్డి, వెంకటేష్‌నాయక్, చక్రాల వెంకటేశ్వర్లు, ప్రశాంత్, గోపినాథ్, సైదాహుస్సేన్, పారా లీగల్ వాలెంటీర్స్, అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

తలాపునే మానేరు... సాగునీటికి కరవు...

- కాలువ నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం..

- వందల ఎకరాల్లో పంట నష్టం...

- సాగు నీటి కోసం పోరండ్ల రైతుల ఆందోళన

తిమ్మాపూర్, మార్చి 9 (మనం న్యూస్): తలాపునే గోదారి..తాగునీటికేది దారి... అన్న చందంగా తయారైంది పోరండ్ల గ్రామ రైతుల పరిస్థితి.. కూత వేటు దూరంలో కాలువలున్నా ఆరుగాలం శ్రమించి వేసుకున్న పంటలకు చుక్క నీటిని అందించలేని దుస్థితిలో ఆ గ్రామ అన్నదాతలు దిక్కులు చూస్తున్నారు.. కోట్ల రూపాయలు వెచ్చించి, ప్రాజెక్టులు నిర్మిస్తున్నాం.. లక్షల ఎకరాలకు సాగునీరందిస్తున్నామన్న పాలకుల ప్రకటనలు ఓ వైపు నిత్యం కనిపిస్తుంటే.. ఎండి పోతున్న పంటలకు సాగునీరందించలేని దుస్థితిలో అన్నదాతలు ఆవేదన పాలవుతున్నారు.తెలంగాణ ఏర్పడ్డాక సిఎం కెసిఆర్ అన్నదాతలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని చెప్పి, అత్యంత ప్రతిష్టాత్మకంగా లక్షల ఎకరాలకు సాగనీరు అందించే ఉద్దేశంతో ప్రాజెక్టులు, రిజర్వాయర్లు నిర్మించి, కాలువల ద్వారా అన్ని గ్రామాల చెరువులు, కుంటలు నింపి సాగునీటి రంగానికి నిధులు కేటాయించి తగు ప్రాధాన్యత కల్పించారు. కానీ ఇక్కడి సాగునీటి కాలువ నిర్మాణ పనులు మాత్రం నత్తనడకనే సాగుతున్నాయి. పనులు ప్రారంభించి చేపట్టి ఏళ్లు గడుస్తున్నా, నిర్ణీత గడువులోగా కాలువ నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో సాగునీరందక పంటలు నాశనమై రైతన్నలు దిగాలు పడుతున్నారు. ఇటీవల వేసంగిలో వందల ఎకరాల్లో వేసిన వరి, మొక్క జొన్న, కూరగాయల పంటలకు సాగునీరు అందక ఎండిపోయి తీవ్రంగా నష్టం వాటిల్లి రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా తిమ్మా పూర్ మండలంలోని పోరండ్ల గ్రామానికి చెందిన రైతులు సాగునీరు ఇవ్వాలంటూ ఇటీవల ఆందోళనకు దిగారు. పెద్దరుపల్లె నుండి పోరండ్ల కు వచ్చే ఉపకాల్వ (ఎల్-14),చెంజర్ల నుండి పోరండ్ల ఉపకాల్వ (ఎల్-1)పాము చెరువు వరకు నిర్మాణ పనుల్లో అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పాటు కాలువ నిర్మాణ పనులు చేపడుతున్న కొంత భూమి విషయంలో ఇరువురి మధ్య వివాదం నెలకొనడంతో, నిర్ణీత గడువు పూర్తయిపోయినప్పటికీ కాల్వ ద్వారా సాగునీరు అందక వందల ఎకరాల్లో వేసిన పంటలు వరి, మొక్కజొన్న, కూరగాయల పంటలకు నష్టం వాటిల్లిందని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ తిమ్మాపూర్ మండలంలో దాదాపు అన్ని గ్రామాలకు సాగనీరు అందుతుందని, దీనిలో భాగంగా పెద్దారుపల్లె వరకు సాగు నీరు వచ్చిందని, కానీ పోరండ్లకు మాత్రం ఇప్పటికీ కూడా సాగునీరు అందక వేల రూపాయలు వెచ్చించి వేసిన పంట పొలాలు ఎండిపోతున్నాయని వాపోతున్నారు. పెద్దరుపల్లె నుండి పోరండ్ల కు వచ్చే ఉపకాల్వ (ఎల్-14), చెంజర్ల నుండి పోరండ్ల (ఎల్-1)పాము చెరువు వరకు నిర్మాణ పనులలో అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా కాలువ నిర్మాణ పనుల్లో జాప్యం తీవ్ర జాప్యం జరిగిందని, దీనితో సకాలంలో సాగునీరు అందక వందల ఎకరాల్లో వేసిన పంటల రైతులు, అన్నదాతలు తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు ప్రజాప్రతి నిధులకు, అధికారులకు కాలువ నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, వెంటనే సాగునీరు అందించాలని కోరినట్లు తెలిపారు. కనీసం ఈ వేసంగి పంటకైనా సాగు నీరు అందుతుందని ఎంతో ఆశగా ఎదురు చూశామని, కాలువ నిర్మాణం పనులు నిర్ణీత గడువు ముగిసినప్పటికీ, సాగునీరు అందక, రైతుల ఆశలు అడియాసలు అయినవి అని, కాలువ పనులకు అడ్డుపడుతున్న ఒక్కరిద్దరూ రైతుల వల్ల మిగతా రైతులందరూ నష్టపోవాల్సి వస్తుందని, ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లు తమ పంటను ఎండిపోకుండా కాలువ పనులను వెంటనే పూర్తి చేసి తమకు సాగు నీరు అందించి, రైతులను ఆదుకోవాలని వేడుకుంటు న్నారు. ఈ విషయమై గ్రామ సర్పంచ్ రెడ్డి త్రివేణి తిరుపతిరెడ్డిని వివరణ కోరగా పెద్దారుపల్లె నుండి పోరండ్ల కు వచ్చే ఉపకా ల్వ (ఎల్-14), చెంజర్ల నుండి పోరండ్ల (ఎల్-1) పాము చెరువు వరకు, ఉపకాల్వల నిర్మాణ పనుల్లో అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో పాటు కాలువ నిర్మాణ పనులు చేపడుతున్న కొంత భూమి విష యంలో ఇరువురి మధ్య వివాదం నెలకొనడంతో కాలువ నిర్మాణ పనుల్లో జాప్యం జరిగిందని, గతంలో పలు మార్లు అధికారులకు,ప్రజాప్రతిని ధులకు వెంటనే కాలువ నిర్మాణ పనులు పూర్తి చేయాలని విన్నవించి నట్లు, సకాలంలోకాలువ నిర్మాణ పనులు పూర్తి కావడంతో వందల ఎకరాల్లో వేసిన పంటల రైతులు తీవ్రంగా నష్టపోయారని, సం బంధిత అధికారులు, కాంట్రాక్టర్ తో మాట్లాడి సకాలంలో పనులు పూర్తి చేసే విధంగా కృషి చేస్తానన్నారు. ఇటీవల పంట పొలాల కు సాగునీరు అందకపోవడంతో, రైతుల ఆందోళన దృష్టిలో ఉంచుకొని చెరువులోకి కాలువ ద్వారా నీళ్లు తరలి ంచేందుకు నా సొంత ఖర్చులతో ఉపకాల్వలో అడ్డువస్తున్న బండరాళ్లను ప్రొక్లెయిన్ సహాయంతో తొలగించి పాముచెరువునింపేందుకు కృషి చేసినట్లు తెలిపారు.

లక్ష్యం కొరకు సాధన చేసి అత్యధిక మార్కులు సాధించాలి..

- కలెక్టర్ కె.శశాంక.

మహబూబాబాద్, మార్చి 9 (మనం ప్రతినిధి): కన్న కలలు సార్థకం చేసుకోవాలంటే ఇష్టపడి చదవాలని, లక్ష్యం రూపొందించుకొని అత్యధిక మార్కులు సాధించి పేరు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ శాంక విద్యార్థిని, విద్యార్థులకు ఉద్బోధన చేశారు.గురువారం పట్టణంలోని తెలంగాణ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో ద్వితీయ ఇంటర్ పరీక్షల ఫలితాల సాధింపు ప్రణాళిక పై ప్రిన్సిపాల్ విద్యార్థిని విద్యార్థులతో కలెక్టర్ స్ఫూర్తి దాయక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ప్రతిభ దాగి ఉంటుందని దాన్ని మార్కుల రూపంలో బహిర్గత పర్చాల్సి ఉంటుందన్నారు పిల్లలు విద్యలో ముందుంటే తల్లిదండ్రులు ప్రోత్సహిస్తారని తెలిపారు. అలాగే విద్యార్థులు విద్యలో రాణిస్తున్నారంటే ఉపాధ్యాయులు కూడా గర్వంగా ఫీల్ అవుతారని తెలిపారు. ప్రతి విద్యార్థికి పదవ తరగతి ముందుగా గుర్తింపు తీసుకొస్తుందని ఇంటర్ విద్య విద్యార్థి దశను ముందుకు తీసుకెళ్తూ విద్యపై పట్టు సాధించేలా చేస్తుందన్నారు.డిగ్రీ పూర్తి చేసుకున్న వారికి అవగాహన ఉంటుందని, సమాజంలో చదువుకున్న వ్యక్తిగా గుర్తింపు పొందుతారన్నారు.ఈ స్థాయి కి చేరుకోవాలంటే విద్యపై కసి పెంచుకోవాలని, ఆరోగ్య పరంగా , అవసరమైన మేరకు నిద్ర పోతూ ప్రణాళిక బద్ధంగా చదివి అనుకున్న లక్ష్యాలను అవలీలగా సాధించగలుగుతామన్నారు. అవసరమైన మేరకు చదువుతూ, చదివినవి గుర్తుండి పోయేలా వ్రాసుకోవడం ప్రాక్టీస్ చేసుకుంటే గుర్తుంటాయన్నారు. ఫలితాలు ప్రకటించిన రోజున మార్కులు చూసుకుంటూ ఇంకా బాగా చదివితే బాగుండు అనుకుంటామని గడచిన సమయం తిరిగి రాదన్నారు. ఆలోచించి చదువుపై దృష్టి పెట్టాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్ విద్య అధికారి సత్యనారాయణ, టీ ఎస్.డబ్ల్యూ,ఆర్.ఎస్. ప్రిన్సిపల్ రూపా దేవి, విద్యాశాఖ అధికారులు ,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మాన సమావేశం వాయిదా

అనంతగిరి, మార్చి 9 (మనం న్యూస్) : మండల పరిధిలోని గొండ్రియల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ నెల్లూరు ఉషారాణి పై సంఘ డైరెక్టర్లు పదవి నుండి తొలగించాలని అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని ఆమెపై ఫిర్యాదు చేసినట్లు జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధికారి నామ శ్రీధర్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 16వ తేదీన డైరెక్టర్లు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలియజేశారు విషయంపై సంబంధిత శాఖ సంఘ చైర్మన్ మరియు కు డైరెక్టర్లకు ఫిబ్రవరి 21వ తేదీన డైరెక్టర్లకు నోటీసులు జారీ చేస్తూ మార్చి 9వ తేదీన అవిశ్వాస తీర్మాన సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేసినట్లు తెలిపారు సమావేశాన్ని నిర్వహించడానికి జిల్లా నుండి వాహనంలో వస్తుండగా వాహనం సమస్య రావడంతో రిపేరు చేయించుకొని వస్తుండగా సమావేశానికి ఆలస్యంగా హాజరు కావడం జరిగిందన్నారు తెలంగాణ కోపరేటివ్ సహకార చట్టం ప్రకారం 34(4) ప్రకారం అవిశ్వాసం ప్రవేశపెట్టడానికి వచ్చిన అధికారి సమావేశానికి ఆలస్యంగా హాజరైతే సమావేశాన్ని రేపటికి వాయిదా వేయాలని ఉన్నట్లు తెలిపారు ఈ విషయమై రేపటికి తీర్మానాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు

అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్

తల్లాడ/కల్లూరు, మార్చి 9 (మనం న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ క్షేత్రస్థాయిలో పరశీలించారు. తల్లాడ మేజర్ గ్రామపంచాయతీకి మంజూరైన 10 కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాల ప్రతిపాదనలను సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్యతో కలిసి జిల్లా కలెక్టర్ గురువారం పరిశీలించారు. తల్లాడ మండల కేంద్రంలో వెజ్ అండ్ నాన్‌బూవెజ్ మార్కెట్ ఏర్పాటు, ఇండోర్ స్టేడియం, గ్రంధాలయం, సులబ్ కాంప్లెక్స్, టాంక్ బండ్ నిర్మాణము, వాలి బాల్ కోర్టు, వ్యాయామ శాల ఏర్పాటు చేయాల్సి ఉందని శాసనసభ్యులు కలెక్టర్కు తెలియజేశారు. అట్టి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సత్వరమే సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అనంతరం తల్లాడలో మరమ్మత్తులు జరుగుతున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామప ంచాయతీ భవనాల పనుల పురోగతిని వారు పరిశీలించారు పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ వెంట డి.సి.ఎమ్.ఎస్. చైర్మన్ రాయల శేషగిరిరావు, కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి అప్పారావు, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రమౌళిశ్వరరావు, మండల అభివృద్ధి అధికారి రవీందర్, తహసీల్దార్ శ్రీలత, ఎమ్.పి.పి. దొడ్డ శ్రీనివాసరావు, జడ్.పి. టి.సి. ప్రమీల, డాక్టర్ రత్న మనోహర్ ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

కల్లూరులో అభివృద్ధి పనులు పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే సండ్ర

రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ నిధులతో కల్లూరు మేజర్ గ్రామపంచాయితీలో చేపట్టనున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. కల్లూరు మేజర్ గ్రామపంచాయితీకి మంజూరైన 10 కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాల ప్రతిపాదనలను గురువారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యతో కలిసి పరిశీలించారు. కల్లూరు మండల కేంద్రంలో వెజ్ అండ్ నాన్‌బూ వెజ్ మార్కెట్ ఏర్పాటు, పార్క్, ఓపెన్ జిమ్, సి.సి రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, డ్రైనేజి, గ్రంధాలయం ఏర్పాటు అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని శాసనసభ్యులు కలెక్టర్కు వివరించారు. అట్టి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సిద్ధం చేయాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కల్లూరులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సంబంధించి సత్తుపల్లి శాసనసభ్యులు సమస్యను వివరించగా ప్రస్తుతం ఉన్న విగ్రాహాన్ని తీయించి కల్లూరు ప్రధాన సెంటర్లో డ్బాబి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని త్వరిత గతిన ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట డి.సి.ఎమ్.ఎస్. చైర్మన్ రాయల శేషగిరిరావు, కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి అప్పారావు, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రమౌళిశ్వరరావు, మండల అభివృద్ధి అధికారి రవికుమార్, తహసీల్దార్ ప్రసాద్, ఎమ్.పి.పి. రఘు, జడ్.పి.టి.సి. అజయ్యుమార్, సర్పంచ్ లక్కినేని నీరజ, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ విడుదల

రాజన్న సిరిసిల్ల, మార్చి 9, (మనం న్యూస్): నాబార్డ్ చే విడుదల కాబడిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2023-24 ను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం ఆవిష్కరించారు. ఇందులో వార్షిక ప్రణాళికతో పాటు క్రాప్ లోన్లకు రూపాయలు 1401.85 కొట్లు, టర్మ్ లోన్లకు 1763.13 కోట్లు, ఎమ్మెస్ ఎంఈలకు 640.75 కోట్లు, మొత్తం ప్రాధాన్యత రంగానికి 2834.34 కొట్లు ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రణాళిక ఆధారంగా జిల్లా వార్షిక రుణ ప్రణాళికను నిర్ణయించనున్నారు. నాబార్డ్ డీడీఎం పి మనోహర్ రెడ్డి ఎల్‌డిఎంలు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలకు విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

- 12962 మంది విద్యార్థులకు 72 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు

- విద్యా, రెవిన్యూ, పోలీస్, వైద్య, రవాణా, విద్యుత్, మిషన్ బగీరథ, ఐటిడిఏ, పంచాయతీ, మున్సిపల్, ఆర్టీసి అధికారులతో సమీక్షా సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 9 (మనం ప్రతినిధి) : విద్యార్థి దశకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నవి 10వ తరగతి పరీక్షలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. 10వ తరగతి పరీక్షలు నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లుపై ఐడిఓసి కార్యాలయంలో విద్యా, రెవిన్యూ, పోలీస్, వైద్య, రవాణా, విద్యుత్, మిషన్ బగీరథ, ఐటిడిఏ, పంచాయతీ, మున్సిపల్, ఆర్టీసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. జిల్లాలో 334 పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న 12962 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాసేందుకు 70 ప్రభుత్వ, 2 ప్రైవేట్ మొత్తం 72 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఏప్రిల్ 3వ తేదీ నుండి 13వ తేదీ వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.15 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయని చెప్పారు. 72 సిట్టింగ్ స్క్వాడ్, డిప్యూటి తహసిల్దారులు, ఎస్సైలతో ఐదు ఫ్లైయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేయాలని డిఆర్ఓ కు సూచించారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు 144 సెక్షన్ విధించాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్సు కేంద్రాలను మూసివేయించాలని చెప్పారు. మన ఊరు మనబడి మరమ్మత్తులు జరుగుతున్న పాఠశాల్లో పరీక్షలు నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. మారుమూల ప్రాంతాల విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవడానికి సౌలభ్యం కొరకు అదనపు బస్సులను ఏర్పాటు చేయాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు. అత్యవసర వైద్య సేవల కొరకు ప్రాథమిక చికిత్సా కేంద్రాలు ఏర్పాటుతో పాటు అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులు, ఇన్విజిలేటర్లు సెల్ ఫోన్లతో పాటు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని చెప్పారు. కేంద్రం బయట తనిఖీ చేసేందుకు బాలురకు, బాలికలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మున్సిపల్, పంచాయతీ అధికారులు పరీక్షా కేంద్రాల్లో మంచినీరు, పారిశుద్య కార్యక్రమాలు, మరుగుదొడ్లు నిర్వహణ తీరును పర్యవేక్షణ చేయాలని చెప్పారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్య కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేపించాలని చెప్పారు. ఎండలు కాబట్టి చల్లటి సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని పంచాయతీ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. దివ్యాంగులకు ప్రత్యేక రూములు కేటాయించాలని చెప్పారు. స్కైబ్స్ అవసరయ్యే విద్యార్థుల జాబితా ప్రకారం ముందుగానే స్కైబ్స్ ఏర్పాటు చేయు విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు కొరతరాకుండా స్కైబ్స్ ను అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. పరీక్షలు నిర్వహణలో విధులు నిర్వహించు సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే పర్యవేక్షణ కొరవడుతుందని, తద్వారా సమస్యలు రావడానికి అవకాశం ఉంటుందని, చిన్న పొరపాట్లుకు తావులేకుండా పకడ్బందిగా నిర్వహించాలని చెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే సవరించుకోలేని, సరిదిద్దుకోలేని పొరపాట్లు జరుగుతాయని అప్రమత్తత ముఖ్యమని చెప్పారు. పరీక్షలు నిర్వహణ ఏర్పాట్లుపై ఆయా కేంద్రాల చీఫ్ సూపర్వైజర్ల నుండి చెక్ లిస్టు సేరించాలని చెప్పారు. పరీక్షలు నిర్వహణలో సలహాలు, సూచనలు కొరకు డిఈఓ కార్యాలయంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేయాలని చెప్పారు. గత సంవత్సరం పరీక్షలు చాలా బాగా నిర్వహించామని, అదే స్ఫూర్తితో ఎలాంటి మాల్ ప్రాక్టీసెస్ కు ఆస్కారం లేకుండా ప్రశాంతం

పార్థివదేహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ దంపతులు

వరంగల్, మార్చి 9, మనంన్యూస్ : ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అత్యంత సన్నిహితులు ప్రముఖ ఆన్లైన్ దినపత్రిక సికఓ వలిశెట్టి గాంధీ, ఆంధ్రప్రభ విలేకరి మురళి తల్లి, వలిశెట్టి సోమక్క గురువారం ఉదయం అనారోగ్యంతో పరమపదించగా నేడు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కళాకారులను సత్కరించిన ఎమ్మెల్యే దంపతులు

- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నర్సంపేట

నర్సంపేట, మార్చి 9, మనం న్యూస్: ఇటీవల విడుదలై అద్భుతమైన ప్రజాదరణ పొందుతున్న తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే సినిమా ''బలగం'' లో చివరి ఎమోషనల్ పాట పాడి అందరి హృదయాల్ని కదిలించిన దుగ్గొండి మండల కేంద్ర వాస్తవ్యులు బుడగ జంగాల కళాకారులైన ''పస్తా మొగిలయ్య కొమరమ్మ'' ప్రతిభను గుర్తించి ఎమ్మెల్యే దంపతులు వారిని సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మొగిలయ్య అనారోగ్య దష్ట్యా నిమ్స్ హాస్పిటల్ లో చేర్పించి మెరుగైన చికిత్స అందించి వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని, వారు పాటల ప్రపంచంలో మరింత ప్రజాదరణ పొందాలని కోరుకున్నట్లు తెలియజేశారు.

రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించిన వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

వరంగల్, మార్చి 9, మనం న్యూస్ : ఈ రోజు వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం కోసం పని చేస్తున్న దాదాపు 1000 మంది కార్మికులు మరియు ఉద్యోగులు కలిసి రోడ్డు భద్రత అవగాహనలో భాగంగా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నుండి ఎంజీఎం కూడలి మీదుగా హాస్పిటల్ వరకు ర్యాలీ నిర్వహించారు. వాహన దారులు లైసెన్స్ కలిగి ఉండాలని, మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయకూడదని, కార్ డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, స్లోగన్స్ ఇచుకుంట ర్యాలీ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బాబులాల్, ఎల్ అండ్ టి ప్రాజెక్ట్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, ప్రాజెక్ట్ మేనేజర్ తమిలవనన్, ఎనివిరొన్మెంట్ అండ్ సేఫ్టీ ఇంఛార్జి సత్యనారాయణరెడ్డి, ట్రాఫిక్ యస్ఐ డేవిడ్, ఆర్యస్ఐ లు పూర్ణచందర్ రెడ్డి, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సం

జిడబ్ల్యుఎంసి, మార్చి 9, మనం న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29వ డివిజన్ లోని బాబు జగ్జీవన్‌రామ్ మున్సిపల్ కమ్యూనిటీ హాల్లో గురువారం ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి నగర మేయర్ గుండు సుధారాణి ముఖ్య అతిథిగా హాజరై మహిళ పారిశుధ్య సిబ్బంది, ఆర్పీలు, అంగన్వాడీ కార్యకర్త లను సన్మానించి చీరలను అదజేసినారు. ఇట్టి కార్యక్రమంలో బల్దియా ముఖ్య ఆరోగ్య అధికారి డా. రాజేష్ సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి తో పాటు స్థానికులు సదాంత్, షఫీ, తాళ్లపల్లి రమేష్, సబ్బని రాజు, ముప్ప సతీష్, మాల్వా రాజు, కేశరాజు నటేష్, అంగన్వాడీ సిబ్బంది ఎండినసీం, వి.శోభ, కే. శోభరాణి తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ హైస్కూల్‌లో ఘనంగా వీడ్కోలు సమావేశం

- జ్యోతి ప్రజ్వలన చేస్తున్న యాజమాన్యం, డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

హసన్‌పర్తి, మార్చి 9, మనం న్యూస్: హసన్ పర్తి మండలంలోని పెంబర్తి గ్రామ శివారులో గల ఇండియన్ హై స్కూల్లో 2022 ,23 విద్యా సంవత్సరం పదవ తరగతి విద్యార్థులకు, 9వ తరగతి విద్యార్థులు బుధవారం రాత్రి ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరవేన తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రణాళికా బద్ధంగా విద్యను అందించడం, ప్రగతిని పెంపొందించడమే తమ ముఖ్య ఉద్దేశం అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు విద్యా ప్రణాళికను ఏర్పాటు చేసి వారు అనుకున్న లక్ష్యం దిశగా ముందుకు తీసుకు వెళ్లడమే పాఠశాల యజమాన్యం లక్ష్యం అన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప స్థాయికి చేరుకొని ఉపాధ్యాయులతో పాటు వారి తల్లిదండ్రులకూ, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు చేసినటువంటి ఉపన్యాసాలు, డ్యాన్సులు, పాటలతో పలువురిని ఆకట్టుకున్నాయన్నారు. పదవ తరగతి విద్యార్థులు ఇచ్చినటువంటి ఉపన్యాసం మిగతా విద్యార్థుల అందరికీ మంచి స్ఫూర్తిని ఆదర్శాన్ని, ఆత్మవిశ్వాసాన్ని కలిగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను, పాఠశాల యాజమాన్యాన్ని ఘనంగా సత్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం డైరెక్టర్లు చిటికేసి సదాశివుడు, వెనీశెట్టి సురేష్, అజ్మీర రమేష్, పీసాల సాంబశివరావు, బోడకుంట్ల సంధ్యారాణి రాజ్ కుమార్, ప్రిన్సిపాల్, గిరవేణ తిరుపతి, వైస్ ప్రిన్సిపాల్ చింతకింది వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దేశానికి ఆదర్శం కంటి వెలుగు

- కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

పర్వతగిరి, మార్చి 9, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు 2.0 దేశానికి ఆదర్శంగా నిలిచిందని కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ ఇస్లావత్ రమేష్ నాయక్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ సర్వర్ అన్నారు. గురువారం మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ ఆవరణలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎక్కడా లేనిది తెలంగాణలో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తోందన్నారు. 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. అవసరమైన వారికి కంటి అద్దాలు ఇవ్వడంతోపాటు శస్త్ర చికిత్సలు చేస్తారని చెప్పారు. పోషణతో కూడిన ఆహారం, ఆకుకూరలు తినాలని వారు సలహా ఇచ్చారు. జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం గ్రామంలో ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 4:00 వరకు పరీక్షలు చేపడతారని సుమారు వారం రోజుల పాటు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించబడుతుందని గ్రామ పంచాయతీ కార్యదర్శి దబ్బెట కృష్ణంరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పీర్యా, కంటి వెలుగు వైద్యాధికారి, వైద్య సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు, ఆశా వర్కర్లు, బీఆర్ఎస్ నాయకులు బొంద్యాలు, సుందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగురాలు గుర్రం రజిని కుటుంబాన్ని ఆదుకోవాలి

- ఎన్పీఆర్డీ జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురెందర్
- శివుని పల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు పాలకుర్తి విశ్వనాథం డిమాండ్

స్టేషన్గన్పూర్, మార్చి 9, మనం న్యూస్: వికలాంగురాలు గుర్రం రజిని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని వారి కుటుంబానికి డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు చేయాలని ఎన్పీఆర్డీ శివుని పల్లి గ్రామ అధ్యక్షుడు పాలకుర్తి విశ్వనాథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున స్టేషన్ గణపురం మండలం, శివుని పల్లి గ్రామానికి చెందిన వికలాంగురాలు గుర్రం రజిని భౌతికాయాన్ని ఎన్పీఆర్డీ శివుని పల్లి గ్రామ కమిటీ రడపాక యాదగిరి ఆధ్వర్యంలో సంఘం జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తోట సురేందర్, శివుని పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు పాలకుర్తి విశ్వనాథం పూలమాల వేసి మౌనం ప్రకటించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ఎన్పీఆర్డీ పక్షాన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అనంతరం తోట సురేందర్, పాలకుర్తి విశ్వనాథం మాట్లాడుతూ గుర్రం రజిని వికలాంగురాలు వారి కుటుంబం చాలా పేద కుటుంబం వీరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వారి కుటుంబానికి డబుల్ బెడ్రూమ్ ఇచ్చి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వికలాంగులకు, వికలాంగుల భీమా పథకం ప్రవేశపెట్టాలని తెలిపారు. ఇలాంటి సందర్భంలో భీమా వారి కుటుంబాలకు భరోసాను అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచించి వికలాంగులకు, వికలాంగుల భీమా పథకం ప్రకటించాలని, దీనికై పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, శరత్, కే శ్రీనివాస్, పి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

25న తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సంఘర్షణ సభ కరపత్రం ఆవిష్కరణ

కేయూ, మార్చ్ 9, మనం న్యూస్ : మార్చ్ 25న తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుల సంఘర్షణ సభ కరపత్రం కెయూ గెస్ట్ హౌస్, కె.యూ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీల పరిరక్షణ విద్యార్థి ఉద్యమకారుల సంక్షేమం పైన ప్రత్యేక బడ్జెట్ కేటాయింపుల కొరకై విద్యార్థులు, ఉద్యమకారులు, మేధావులు, ప్రజాసంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెయూ జాక్ వ్యవస్థాపక సభ్యులు డా. మంద వీరస్వామి, కె.యూ జాక్ చైర్మన్ తిరుపతి యాదవ్, ఇడంపాక విజయ్ కన్నా, పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరేష్, ఎబివిఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, ఎండి పాషా ఎన్ఎస్యుఐ అరెగంటి నాగరాజు, బీసీ విద్యార్థి సంఘం, కెయూ ఇంచార్జి కళ్లెపెల్లి ప్రశాంత్, బిఎస్ఎఫ్ కెయూ ఇంచార్జ్ సురేష్ నాయక్, గిరిజన శక్తి కెయూ ఇంచార్జ్ రమేష్, రాజేందర్, తదితర జాక్ నేతలు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన బిల్లా సుధీర్ రెడ్డి

- నిరుపేద కుటుంబానికి పదివేల ఆర్థిక సహాయం

రాయపర్తి, మార్చ్ 9, మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివద్ధి, ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాలు మేరకు రాయపర్తి మండలం మైలారం గ్రామంలో గురువారం బిఆర్ఎస్ పార్టీ జిల్లానాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, వంగ వెంకన్న కూతురు వంగ శిరీష ,వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి, ఆ నిరుపేద కుటుంబానికి 10,000 ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ లేతకుల సుమతి యాదవ రెడ్డి, గ్రామ రైతు కో ఆర్డినేటర్ లేతకుల మాధవ రెడ్డి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గుడెల్లీ వెంకన్న, పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, బండ యాదగిరి, ఈదులకంటి మహేందర్ రెడ్డి, కోల యాకయ్య, చెన్నంగి తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభానికి ముస్తాబైన ఆంజనేయ స్వామి ఆలయం

మంగపేట, మార్చి 9, మనం న్యూస్ : మంగపేట మండలం అకినేపల్లి మల్లారం, పినపాక మండలంలోని టి.కొత్తగూడెం జంట గ్రామాల మధ్యలో స్థానిక ''నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్'' ఆధ్వర్యంలో రూ.13 లక్షల వ్యయంతో ఇటీవలే నిర్మించిన అభయ ఆంజనేయ స్వామి ఆలయం ప్రారంభోత్సవానికి తుదిమెరుగులు దిద్దుకుంది. 13న తెలంగాణా ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, మరి కొందరు ప్రముఖులు, స్థానిక ప్రజాప్రతి నిధులతో కలిసి ఆంజనేయ స్వామి ఆలయాన్ని లాంచనంగా ప్రారంభించనున్నారు. ఈ నేపద్యంలో ఆలయ నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తి కాగా పెండింగ్ లో ఉన్న పనులు తుదిమెరులు దిద్దుకొని ప్రారంభోత్సవానికి ఆలయం ముస్తాబు అవుతోంది. కాగా తమ గ్రామానికి చెందిన నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి దంపతులు తమ దివంగత కుమారుడు నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి ట్రస్ట్ పేరిట బూరి విరాళాన్ని ప్రకటించి, రూ.13 లక్షల భారీ వ్యయంతో ఆంజనేయస్వామి ఆలయాన్ని నిర్మించడం పట్ల అకినేపెల్లి మల్లారం, టి కొత్తగూడెం జంట గ్రామాల ప్రజల నుండి హర్షం వ్యక్తం అవుతుంది. ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా రెండు వేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ నేపద్యంలో ట్రస్టు సభ్యులు అన్ని ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేస్తున్నారు. ఇంటింటికి ఆలయ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికలను అందజేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు వినయ్ కుమార్‌రెడ్డి, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డిలు పేర్కొన్నారు. ఈ మేరకు వారు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ 13న ఆంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అందరూ ఆహ్వానితులేనని భక్తులం దరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా

సేవా రత్న నేషనల్ అవార్డ్‌కు ఎంపికైన చేపూరి రాజేందర్

మొగుళ్లపల్లి, మార్చి 9, మనం న్యూస్: సేవ రత్న నేషనల్ అవార్డు 2023సంవత్సరానికి గాను భహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అధ్యక్షులు నల్ల రాధాక్రిష్ణ, రాష్ట్ర అధ్యక్షులు ఎం , గౌతం గారు రాష్ట్ర కో,ఆర్డినేటర్ హనుమండ్ల విష్ణు, తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ పీయంపి వెల్ఫేర్ అసోసియేషన్ జయశంకర్ జిల్లా మొగుళ్ళ పల్లీ మండల ఆర్ఎంపీ వైద్యులకు అసోసియేషన్ భూమి కొనుగోలు చేసి కమ్యూనిటీ హాలు కోసం ఎమ్మెల్యేతో కృషి చేసినందుకు వారు చేసిన సేవలు, కరోనా టైం లో ప్రజలకు నిత్వావసర సరుకులు పంపిణీ చేయడం ప్రజలకు కరోనా గుర్తించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి వారికి సలహాల సూచనలు చేస్తూ బరోసా ఇచ్చారు గ్రామంలో ప్రజలకు అందుబాటులో వైద్య సేవకుడిగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేసినందుకు రాజేందర్ కు సేవ రత్న అవార్డు ఎంపిక చేశారు.రాజేందర్ కు అవార్డ్ రావడం గ్రామ ప్రజలు ఆర్ఎంపీ భూపాలపల్లి జయశంకర్ జిల్లా మొగుళ్ళ పల్లీ మండల వైద్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎస్ ఏ జిల్లా అధ్యక్షులు తాటికంటి ఐలయ్య గారు రాష్ట్ర ఈసీ మెంబెర్ వంగ కుమారస్వామి, రమేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా బీసీలకే అవకాశం ఇవ్వాలి

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్

మొగుళ్లపల్లి, మార్చి9, మనం న్యూస్: బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటనలో ముగ్గురు అగ్రకులాల సామాజిక వర్గాల వారికి కేటాయించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ 50 శాతం పదవులు బడుగు, బలహీన వర్గాలకు ఇస్తామని పార్టీ రాజ్యాంగంలో రాసుకున్నామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ గతంలో జరిగిన ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపుల్లో, అదేవిధంగా రాజ్యసభ పదవుల్లో మళ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అగ్రకులాలకే పెద్దపీట వేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో సీఎం జగన్మోహన్ రెడ్డి తమ రాష్ట్రంలో 18 ఎమ్మెల్సీ ఎన్నికల భర్తీలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 14 పదవులు ఇచ్చి రాజకీయంగా అవకాశం కల్పిస్తే,కేసీఆర్ మాత్రం అగ్రకులాల వారికిఅగ్ర తాంబూలం వేస్తున్నారని మండిపడ్డారు.గతంలో ఉన్నటువంటి ముగ్గురు ఎమ్మెల్సీలలో ఒకరైన గంగాధర్ గౌడ్ బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని పక్కకు పెట్టి, వెలమ సామాజిక వర్గానికి చెందిన నవీన్ కుమార్ కు మాత్రం మళ్లీ అవకాశం కల్పించడం వెనుక ఉన్న మతలాబేమిటని మహేందర్ గౌడ్ ప్రశ్నించారు. జెండాలు మోసి జిందాబాద్ లు కొట్టేది బీసీలయితే పదవులు మాత్రం అగ్రకులాలకు ఇస్తారా అని ఆయన ప్రశ్నించారు. ఇదే వైఖరి అవలంబిస్తే బీఆర్ఎస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో మనుగడ సాధించడం కష్టమవుతుందన్నారు. త్వరలో ప్రకటించే గవర్నర్ కోటాలోనైనా ఇద్దరు బీసీలకు అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

పాటల పోటీల్లో పల్లవించిన శోభ

- ప్రథమ స్థానంలో పిడిసిల్ల

మొగుళ్లపల్లి, మార్చి 9, మనం న్యూస్ :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, జిల్లా మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో క్రీడా, సాంస్కృతిక శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఐదు రకాల క్రీడల పోటీలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం పిడిసిల్ల గ్రామానికి చెందిన వెలుగు మండల సమైక్య కార్యదర్శి కోండ్ర శోభ తన ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానాన్ని గెలుచుకుంది. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పురుషోత్తం శాలువాతో సత్కరించగా పిడిసిల్ల గ్రామ సర్పంచ్ నైనకంటి ప్రభాకర్ రెడ్డి మరియు పాలవకవర్గం శోభను అభినందించారు.

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించిన జడ్పీటీసీ, ఎంపీపీ

మొగుళ్లపల్లి, మార్చి 9, మనం న్యూస్: మండలంలోని పెద్ద కోమటిపల్లి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం రోజున మండల వైద్యాధికారి నాగరాణి,జడ్పిటిసి జోరుక సదయ్య, ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం ఒక అద్భుత కార్యక్రమాన్ని 18 సంవత్సరాలు నుండి ఆపై వయసు గలవారు తప్పని సరిగా టెస్టులు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంద సంజీవరెడ్డి, స్థానిక ఎంపిటిసి దొంగల రాజయ్య, డాక్టర్ రామ, బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రాజు గౌడ్, పంచాయతీ కార్యదర్శి ఇంద్రసేన, ఏఎన్ఎం రజిత, బి ఆర్ ఎస్ పార్టీ మండల్ సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజు పటేల్, ఆశ వర్కర్లు గడ్డం రజిత, నాగమణి , గ్రామ ప్రజలు పాల్గొన్నారు

తెలంగాణలో ప్రసిద్ధి చెందిన అనంతగిరి కొండలు

- మూసీ నదికి పుట్టిన ఇల్లు
- అనంతగిరిలో వెలిసిన అనంత పద్మనాభస్వామి
- వికారాబాద్‌కు 5 కిలోమీటర్ల దూరంలో కొండలు
- పర్యాటకులకు మరుపురాని ప్రదేశం

వికారాబాద్, మార్చి 9, మనం న్యూస్: అనంతగిరి కొండలు భారత దేశం లోని తెలంగాణ రాష్ట్రంలో గల వికారాబాదు జిల్లాలోని అనంతగిరిలో ఉన్నాయి. ఈ కొండల పైనుండి నీరు ఉస్మాన్ సాగర్, ప్రవహిస్తాయి. తెలంగాణ రాష్ట్రంలోని అతి పెద్ద దట్టడవి. ఇందులో అనంతగిరి దేవాలయం ఉంది. ఈ కొండలు హైదరాబాదు నుండి ప్రవహిస్తున్న మూసీ నది యొక్క జన్మస్థానం. వికారాబాద్‌కు 5 కి.మీ దూరంలో ఉంటాయి. అనంతగిరి హిల్స్ భారతదేశంలోని తెలంగాణలోని వికారాబాద్ నుండి 5 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఊస్మాన్సాగర్ హిమాయత్సాగర్లకు కొండలు ప్రధాన నీటి వనరు. ఇది తెలంగాణ ప్రాంతంలోని దట్టమైన అడవులలో ఒకటిగా పరిగణించబడుతుంది. అనంతగిరిలో ఈ అటవీ ప్రాంతంలో ఒక ప్రసిద్ధ ఆలయం ఉంది,ఇది ముసి నది జన్మస్థలం కూడా ఇది హైదరాబాద్ సిటీ నుండి 90కిలోమీటర్ల దూరంలో ఉంది. సాహసాలను ఇష్టపడేవారికి ప్రసిద్ధ గమ్యం. ఇది దక్షిణ భారతదేశంలోని తొలి మానవ నివాస ప్రాంతాలలో ఒకటిగాపరిగణించబడుతుంది. పురాతన గుహలు, మధ్యయుగపు కోట వంటి నిర్మాణాలు మరియు పురాత ఆలయం ఈ ప్రాంత చరిత్రను చూపుతాయి.ఇది ఎర్ర నేల ద్వారా కప్పబడి, కొన్ని సాహస క్రీడలకు అనువైన ప్రదేశం. వారాంతంలో హైదరాబాద్ నుండి దూరంగా ఉండటానికి సందర్శకులు దీనిని చాలాఅందమైన ప్రదేశాలలో ఒకటిగా రేట్ చేస్తారు. రహదారి మంచి స్థితిలో ఉంది, ఇది దారి పొడవునా అందమైన చెట్లు మరియు ప్రవాహాలతో దట్టమైన అడవుల్లోకి తీసుకెళుతుంది.లైట్లోస్ దగ్గర మీరు 2 కిలోమీటర్ల మళ్లింపు తీసుకుంటే, మీరు వికారాబాద్ ప్రాంతంలోని అగ్రస్థానానికి చేరుకోవచ్చు,ఇది అద్భుతమైన వ్యూ పాయింట్ను అందిస్తుంది. మేఘావృతమైన రోజున కొద్దిగా చినుకులతో వికారాబాద్ పర్యటన కేవలం మరపురానిఅనుభవం మరియు ఇది వేసవిలో చాలా చల్లగా వాతావరణం ఉంటుంది. అనంతగిరి కొండలలో వసతి కోసం మీరు అనంతగిరి హిల్స్ వద్ద హెయిర్తా రిసార్ట్ ఎంచుకోవచ్చు,ఇది రోజుకు 1500 సుంకం రెండవ ఎంపిక దక్కన్ ట్రయల్స్. హరితా వ్యాలీ రిసార్ట్ శాఖాహారం మరియు మాంసాహార వంటకాలను అందిస్తున్న రెస్టారారెంట్ ను నిర్వహిస్తోంది.చిన్న జలాశయం, పచ్చని అడవి, అడవి కాలిబాట అన్నీ దట్టమైన వృక్షసంపద, చిన్న రివర్లెట్లు, మంచినీటితో అందమైన ప్రవాహాలతో కప్పబడిన ఈ ప్రదేశానికి అదనపు ఆకర్షణ ఉంటుంది. అనంత పద్మనాభ స్వామి దేవాలయం వికారాబాదు సమీపంలో ఉంది. దీనిని అనంతగిరి అనంతపద్మనాభ స్వామి దేవాలయం అని అంటరు.

ఇది ప్రాచీన దేవాలయాల్లో ఇది ఒకటి యిదిహైదరాబాద్ కి 75 కిలో మీటర్ల దూరంలో, వికారాబాద్ పట్టణానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న అనంతగిరి కొండల్లో వెలసింది. స్కంద పురాణం ప్రకారం ఈ దేవాలయం ద్వాపర యుగంలో 'మార్కండేయ' ఋషి నిర్మించాడని ప్రతీతి. ఈ ప్రాంతంలోని ప్రశాంతమైన వాతావరనానికిఆర్షితుడైన మార్కండేయ ముని అనంతగిరి కొండలలో యోగ సాధన చేయుటకు సంకల్పిస్తాడు.ప్రతి రోజూ మార్కండేయ ముని తన యోగ సాధనతో అనంతగిరి నుండి కాశీ వెళ్ళి గంగా నదిలో పవిత్ర స్నానమాచరించేవాడు. ఒక రోజు ఉదయం ప్రాతఃకాలంలో ద్వాదశి ప్రవేశించుట వలన ఆయన కాశీకి వెళ్లలేకపోతాడు. శివుడు ఆయన స్వప్నంలో దర్శన మిచ్చి ఆయనకు గంగా జలాన్ని స్నానమాచరించుటకు ఏర్పాట్లు చేస్తాడు.రాజర్షి ముచికుందుడు అనేక సంవత్సరాల పాటు రాక్షసులతో యుద్ధం చేసి అనంతగిరిలో విశ్రాంతి తీసుకొనుటకు వచ్చి పూర్తి నిద్రలోనికి వెళ్లాడు. ఆయన దేవేంద్రుని ద్వారా 'ఎవరు ఆయన నిద్రాభంగంకలిగిస్తారో వారు అగ్నికి ఆహుతి అవుతారు' అనేవరాన్ని పొంది యున్నాడు.కాలయవనుడు అనే రాక్షసుడు ద్వారకా నగరాన్నిచేరుకుని కృష్ణుడు, బలరాములను తీసుకుని అనంతగిరి ప్రాంతానికి వచ్చి ముచికుందుని నిద్రాభంగం కలిగించి ఆయన మరణిస్తాడు. కృష్ణుడు ముచికుందునకు 'అనంత పద్మనాభస్వామి' రూపంలో దర్శనమిస్తాడు. కృష్ణుడు ముచికుందునికి శాశ్వత స్థానం ప్రపంచంలో కల్పించుటకు ఒక నది రూపం అనుగ్రహిస్తాడు. అదే నది పసుతం మూసి నదిగా పిలువ బడుతుందని పజలదేవాలయం పక్కనే ఉన్న భగీరథ గుండంలో స్నానం చేస్తే పాపాలు హరిస్తాయని భక్తుల నమ్మకం.దేవాలయానికి వచ్చే భక్తులు ముందుగా భవనాశిని అని పేరున్న భగీరథ గుండంలో స్నానం ఆచరించి స్వామి వారిని దర్శించుకుంటారు.

ఈ భగీరథ గుండంలో స్నానం ఆచరిస్తే కోర్కెలు తీరడమే కాకండా సంతాన ప్రాప్తి కలుగుతుందని ప్రజల నమ్మకం. జాతరరలుప్రతీ సంవత్సరం రెండు సార్లు ఇక్కడ జాతరనునిర్వహిస్తారు. ఈ కార్యక్షికమంలో జిల్లా ప్రజలేకాకుండా ఇతర రాష్ట్రాల వారు పెద్ద ఎత్తున పాల్గొంటారు. కార్తీక పౌర్ణమికి రథోత్సవంతో పాటు,11 రోజుల పాటుజాతరను నిర్వహిస్తారు. ఆషాఢ మాసంలో 5 రోజుల పాటు ఉత్సవాలు జరుపుతారు. ఈ ఉత్సవాలకు జిల్లాకు చెందిన ప్రజలే కాకుండా పరిసర జిల్లాలైన హైదరాబాద్, మహబూబ్నగర్, మెదక్ నుంచితరలివస్తారు. ఇక్కడ తరచుగా సినిమా ఘూటింగలుకూడా జరుగుతుంటాయ.వికారాబాద్ 'అనంతగిరి హిల్స్' ఈ పేరు పేదవాడి ఊటీగా ప్రసిద్ధి. ఇది దక్షిణ తెలంగాణలో హైదరాబాద్ నుండి 90 కిలోమీటర్ల దూరంలో, వికారాబాద్ జిల్లాకు పది కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. సాహసకృత్యాలు ఇష్టపడేవారికి ఈ అనంతగిరి అనువైన ప్రదేశమని చెప్పుకోవచ్చు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ కి ఈ కొండలే ప్రధాన నీటి వనరు, తెలంగాణ ప్రాంతంలో దట్టమైన అడవుల్లో ఒకటిగా వికారాబాద్ ఫారెస్ట్ పరిగణించడం జరుగుతుంది. మూసీ నది యొక్కజన్మస్థలం కూడా ఈ అనంతగిరి కొండల్లోనే ఉంది.ఇది ఎర్ర మట్టితో కప్పబడి ఉండటం చేత కొన్ని సాహస క్రీడకు అనువైన ప్రదేశంగా ఇక్కడ వచ్చినటువంటియాత్రికులు భావిస్తుంటారు. అనంతగిరి కొండ వైపు వెళ్తున్నప్పుడు రోడ్డు ఇరువైపులా ఉండే చెట్లు, పచ్చదనం చూడ ముచ్చటగా ఉంటుంది. కొద్దిగా చినుకులతో ఆకాశం మేఘావృతమై న రోజున ఈ వికారాబాద్ పర్యటనకువస్తే గనక అది ఒక మరుపురాని దృశ్యంగా అలా మనకళ్ళలో శాశ్వతంగా ఉండిపోతుంది.ప్రభుత్వం చోరువ తీసుకొని అనంతగిరి నీ అభివృధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దు

- వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

వికారాబాద్, మార్చి 9, మనం ప్రతినిధి: 13న నిర్వహించనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన అధికారులందరూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ సజావుగా ఎన్నికలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎన్నికల నోడల్ ఆఫీసర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి వరకు పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఉన్న తలుపులు, కిటికీలన్నీ లాక్ అయ్యే విధంగా చూసుకోవాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద కనీస వసతులైన విద్యుత్తు, ఫ్యాన్లు, త్రాగునీరు, మరుగుదొడ్లు తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. నోడల్ అధికారులు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ మెటీరియల్ అన్ని పరిశీలించుకుని సిద్ధం కావాలన్నారు. బ్యాలెట్ బాక్స్ లపై పోలింగ్ స్టేషన్ నంబర్లను స్పష్టంగా ఆగుపించేలా స్టిక్కర్లు వేసుకోవాలని, రూట్ ఆఫీసర్లు ఐదు రూట్లలో ఐదు వాహనాలను సిద్ధం చేసుకొనాలని సూచించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. అప్పజెప్పిన బాధ్యతలను అందరూ పొరపాట్లు జరగకుండా సమర్థవంతంగా నిర్వహించాలని, ఏమైనా సమస్యలు సందేహాలు ఉంటే తనను సంప్రదించి తెలుసుకోవాలని అన్నారు. పోలింగ్ సిబ్బందికి మంచి వసతి భోజన సదుపాయాలు కల్పించాలని సూచించారు.

పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో బ్యాలెట్ పత్రాలను భద్రపరిచేందుకు ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర) లో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను క్షేత్ర స్థాయిలో కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు ఏర్పాట్లపై పలు సూచనలు జారీ చేశారు. బ్యాలెట్ బాక్స్ లపై బాక్స్ నెంబరు, పోలింగ్ కేంద్రాల నంబర్లను స్పష్టంగా కనిపించేలా స్టిక్కర్లు వేయాలన్నారు. పోలింగ్ నిర్వహణ అనంతరం బ్యాలెట్ బాక్స్ లను నేరుగా సరూర్ నగర్ కు తరలించాలని సూచించారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన రెండు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు తలుపులు కిటికీలు బాగు చేసుకోవాలని, అలాగే కేంద్రంలో విద్యుత్తు, ఫ్యాన్లు, త్రాగునీరు మరుగుదొడ్లు తదితర ఏర్పాట్లు చేసుకోవాలని తాసిల్దారుకు ఆదేశించారు. ఈనెల 13న జరగనున్న ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు రేపటి వరకు పూర్తి చేసుకోవాలాని సూచించారు.

జడ్పీహెచ్ఎస్ (బాలురు) ఆకస్మిక తనిఖీ

అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి హాజరు రిజిస్టర్, మధ్యాహ్న భోజన స్టాక్ రిజిస్టర్, పాఠశాల అభివృద్ధికి మంజూరైన నిధుల రిజిస్టర్, బిల్లులను కలెక్టర్ తనిఖీ చేశారు. కొంతమంది ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనానికి వెళ్లి ఆలస్యంగా రావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సెలవులపై వెళ్లిన ఉపాధ్యాయుల సెలవు దరఖాస్తులను పరిశీలించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య, విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో పొంతన లేకపోవడంపై పాఠశాల హెడ్మాస్టర్ ను ఆరా తీశారు. పాఠశాలలో మరుగుదొడ్లు అస్తవ్యస్తంగా ఉండటం, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం, మధ్యాహ్న భోజనం వివరాలు సరిగా లేకపోవడం వల్ల పాఠశాల హెడ్మాస్టర్ శ్రీహరిని బదిలీ చేస్తున్నట్లు ఆదేశించారు. పాఠశాలకు తిరిగి వస్తానని, తప్పనిసరిగా మార్పు కనిపించాలని లేకుంటే తీవ్ర చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ మురళీధర్, జిల్లా పరిషత్ సీఈఓ జానకి రెడ్డి, వికారాబాద్ తహసిల్దార్ వహీద ఖాతూన్, ఎలక్షన్ డి.టీ. రవీందర్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయాల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి

- చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా

ఎల్బీనగర్, మార్చి 9, (మనం న్యూస్): రాష్ట్రంలోని దేవాలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు.గురువారం ఆర్కే పురంలో నీ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయానికి విచ్చేసిన సందర్భంగా ముందుగా ఉప్పల శ్రీనివాస్ గుప్త ని టెంపుల్ చైర్మన్ జగిని రమేష్ గుప్త ,దేవాలయ కమీటీ సభ్యులు, పండితులు, పూజారులు కలిసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారిని ఆలయ ట్రస్ట్ చైర్మన్, సభ్యులు కలిసి వారిని శాలువతో ఘనంగా సన్మానించారు. మాట్లాడుతూ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రసన్నాంజనేయ స్వామి వారి ఆశీస్సులు పొందడం కోసం రావడం సంతోషం గా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో బంగారు తెలంగాణ కోసం బాటలు వేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వంద సంవత్సరాలు జీవించాల,ని రాష్ట్ర ప్రజలు అంతా సుఖ సంతోషాలతో ఉండాలని రైతులు పాడి పంటలతో విలసిల్లాలని,ప్రజలందరూ ఆనందంగా వుండాలని దీవించాలని ఆంజనేయ స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ రంగారావు, రాజు శ్రీవాస్తవ, దేవాలయ కమీటీ సభ్యులు, పండితులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ వ్యవస్థ నశించాలి.. కులవృత్తులను రక్షించాలి

- మంగలి కుల వృత్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాము

ఎల్బీనగర్, మార్చి 9, (మనం న్యూస్): భారతదేశంలో పేద, మధ్యతరగతి కుటుంబాలు తమ, కుల వృత్తులనే జీవనోపాధిగా చేసుకుని... జీవిస్తున్నారు... కార్పొరేట్ వ్యవస్థతో కులవృతులు అంతరించి పోతున్నాయని.. పేద,మధ్యతరగతి కుటుంబాలు.. ఉపాధి లేక కార్పొరేట్ వ్యవస్థల్లో పని చేయక.. ఆర్థికపరమైన ఇబ్బందులు పడుతూ జీవించడమే కష్టంగా మారిపోయింది... కార్పొరేట్ వ్యవస్థలు కుల వృత్తులను నాశనం చేస్తున్నాయని.. మంగలి కులస్తులు కాకుండా ఇతర కులస్తులు... దేశ, రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేట్ స్టైల్లో సెలూన్, స్పా.. బాడీ, షాప్...ఇలా రకరకాల పేర్లతో వ్యాపారం చేస్తూ.. మా... మంగలి కులస్తుల జీవనోపాధి దెబ్బతిస్తున్నారని.. గడ్డి అన్నారం డివిజన్ పరిధిలో ఓ వ్యాపార భవనంలో.. ఓ వ్యాపారవేత్త సెలూన్ షాపు ఏర్పాటు చేస్తున్నారు... ఒక గడ్డిఅన్నారం డివిజన్ లోనే కాకుండా గ్రేటర్ హైదరాబాద్, స్మార్ట్ సిటీ లలో.. సెలూన్ షాప్ లను ఏర్పాటు చేస్తున్నారు... ఇలా అడుగడుగునా సెలూన్ లు..ఏర్పాటు చేసి... మంగలి కులవృత్తుల జీవనోపాధిని దెబ్బతీస్తున్నారని...సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని.. గడ్డి అన్నారం డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర మంగలి కులవృత్తుల సంఘం.. మరి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలు, నిరసనలు.. చేసారు.. ఈ సందర్భంగా మంగలి కుల వృత్తుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాము.. మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థ నశించాలి..కులవృత్తులను రక్షించాలి అని... జావేద్ హాబీబ్, నాచురల్ సెలూన్, రకరకాల పేర్లతో కార్పొరేట్ శక్తులు మంగలి కుల వృత్తులను నాశనం చేస్తున్నాయని... కార్పొరేట్ వ్యవస్థ.. మంగలి కుల వృత్తుల జీవనోపాధి దెబ్బతీయకుండా రాష్ట్రవ్యాప్తంగా మంగలి కుల అనుబంధ సంఘాలను కలుపుకొని ఆందోళనలు,నిరసనలు చేస్తామని అన్నారు...

మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

మానసిక వికలాంగుల కేంద్రానికి కిరాణా వస్తువులు అందజేత

ఎల్బీనగర్, మార్చి 9 (మనం న్యూస్): మార్చి 9న చౌటుప్పల్ లోని అమ్మానాన్న మానసిక వికలాంగుల పుణ్యక్షేత్రంలో గల మతిస్థిమితం లేని అభాగ్యులకు 100 మంది మహిళల భాగస్వామ్యంతో ఓ చారిటబుల్ ట్రస్ట్ వారు రూ. 50,000 విలువగల కిరాణా ఐటమ్స్, మగవారి కోసం షార్ట్స్, ఆడవారి కోసం నైటీలు, పండ్లు కాలనీలో సేకరించిన పాత బట్టలు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన మహిళలతో పాటు రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకులు చిలక ఉపేందర్ రెడ్డి, ఎల్బీనగర్ అదనపు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నాగమల్లు ఇతర కాలనీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

వికారాబాద్, మార్చి 9, మనం న్యూస్: వికారాబాద్ నియోజకవర్గంలో జరిగిన పలు శుభకార్యాలలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, వికారాబాద్ ఎమ్మెల్యే 'డాక్టర్ మెతుకు ఆనంద్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంబడి ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

బషీరాబాద్ మండలంలో గొట్టిగ ఖుర్దు కాశీంపూర్‌లో సైబర్ నేరాలపై అవగాహన

- రోడ్డు భద్రత పోక్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన తాండూర్ డీఎస్పీ శేఖర్ గౌడ్

బషీరాబాద్, మార్చి 9, మనం న్యూస్: బషీరాబాద్ మండల లో గొట్టి గ ఖుర్దూ కాశీం పూర్ గ్రామంలో గురువారం రోజు సైబర్ నేరాలపై రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంలో తాండూర్ డిఎస్పి శేఖర్ గౌడ్ ఎస్సై విద్యాచరన్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లతో చాలా జాగ్రత్తగా ఉండాలి వారు ఫోన్ ద్వారా మీకు రకరకాలుగా ఆఫర్లు ఉన్నాయని చెప్పి మోసం చేయడం జరుగుతుంది కాబట్టి బ్యాంకు డీటెయిల్స్ అడుగుతూ ఉంటారు వాటికి సమాధానం చెప్పకూడదు యధావిధిగా ఓటి పి చెబితే అకౌంట్లో నుంచి మొత్తం డబ్బులు తీసుకోవడం జరుగుతుంది ప్రతి ఒక్కరు జాగ్రత్త ఉండాలని పేర్కొన్నారు అదేవిధంగా ముఖ్యమైన విషయం టూ వీలర్ పై వెళ్ళినప్పుడు తప్పకుండా ఎలిమెంట్ ధరించాలి బండికి సంబంధించిన కాగితాలు ఉండాలి మద్యం సేవించి టూ వీలర్ కానీ ఫోర్ వీలర్ కానీనడపరాదు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయి కాబట్టి వెహికిల్స్ నడిపేవారు జాగ్రత్తగా నడపాలని అన్నారు. అక్కడికి వచ్చిన గ్రామా ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి కృష్ణ గ్రామాల పెద్దలు యువకులు గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే మహిళలకు గుర్తింపు

- తాండూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సమత

తాండూర్ టౌన్, మార్చ్ 9, (మనం న్యూస్): సమాజంలో మహిళలు చదువుకుంటేనే మంచి గుర్తింపు లభిస్తుందని తాండూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సమత పేర్కొన్నారు. గురువారం తాండూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిపో మేనేజర్ సమత, కళాశాల ప్రిన్సిపల్ ఎం రవీందర్ విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో డిపో మేనేజర్ సమత మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో అభ్యున్నతిని సాధించాలన్నారు. అందుకు చదువు ఒక్కటే మార్గమని సూచించారు. చదువుకుంటే మహిళలకు గుర్తింపు వస్తుందని, ఎంచుకున్న రంగాల్లో రాణించవచ్చన్నారు. అదేవిధంగా విద్యార్థులు సెల్ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని, లక్ష్యాలను సాధించుకునేందుకు కష్టపడాలని పేర్కొన్నారు. అనంతరం డిపో మేనేజర్, మహిళా అధ్యాపకులు, విద్యార్థులు మహిళా దినోత్సవం సంద ర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో ఫుడ్ పాయిజన్

మహబూబాబాద్ టౌన్, మార్చి 9 (మనం న్యూస్): మహ బూబాబాద్ జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఫుడ్ పాయిజనై 40 మంది విద్యార్థినిలు వాంతులు వీరోచనాలతో తీవ్ర అస్వస్థతకు గురైన సంఘటన చోటుచేసుకుంది. విద్యాలయంలో రాత్రి భోజనం చేసిన టమాట కూర వికటించి ఫుడ్ పాయి జాన్ కావడంతో విద్యార్థినిలు వాంతులు వీరోచనాలతో రాత్రి నుంచే తీవ్ర అస్వస్థతకు గురై ఇబ్బందులు పడుతున్న విద్యార్థినిలకు విషయం బయటకు రానివ్వకుండా విద్యాలయంకు వైద్యులను తీసుక వచ్చి గుట్టుగా వైద్యం అందించిన విధ్యాలయా నిర్వాహకులు. విద్యార్థినిల అస్వస్థతకు గురైన విషయం బయటకు పొక్కడంతో విద్యలయ విధ్యాలయ ప్రిన్సిపల్ భవానీ హుటా హుటిన జిల్లా ఆసుపత్రికి తరలించి విద్యార్థినిలకు చికిత్స చేయుస్తున్నారు. విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారని తెలియడంతో తల్లితండ్రులు ఆందోళన చెందుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ ఆచరణలో పెట్టడం లేదని ఇలా తరచు జిల్లా గురుకులాల విద్యార్థినిలు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురావడంతో విద్యార్థి సంఘాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థినిల ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఆందోళన చెందవద్దని ఆసుపత్రి వైద్యులు తెలిపారు.విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారని విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ తక్కెలపల్లి రవీందర్ రావు జిల్లా ఆసుపత్రికి వచ్చి క్షతగాత్రులను పరామర్శించి విద్యార్థినిలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.

క్యాన్సర్ పేషంట్‌కు ఆర్థిక సహాయం చేసిన గూడూరు నారాయణరెడ్డి

భూదాన్ పోచంపల్లి, మార్చి 9 (మనం న్యూస్): పోచంపల్లి మండలంలోని శివారెడ్డి గూడెం గ్రామానికి ఏఎన్ఎమ్‌గా సేవలు అందిస్తున్న క్యాన్సర్ పేషంట్ ఎస్ వరలక్ష్మికి గురువారం వైద్య ఖర్చుల నిమిత్తం బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు.

అంగన్వాడీ కేంద్రంలో సామూహిక అన్నప్రాసనలు

మర్రిగూడ, మార్చి 9 (మనం న్యూస్): గురువారం మండలంలోని రాంరెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో సామూహిక అన్నప్రాసన్న కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద హాజరై మాట్లాడుతూ బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని ఆ తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం అలవాటు చేయాలని అన్నారు. చిన్నారులకు ఆరు నెలల నుండి మూడు సంవత్సరముల వరకు అంగన్వాడీలో ఇచ్చే బాలామృతం తప్పకుండా తినిపించాలని పిల్లల తల్లిదండ్రులకు తెలియజేశారు. అదేవిధంగా వారికి పిల్లలు తీసుకోవాల్సిన పోషకాహారాల పై అవగాహన కల్పించారు. అనంతరం చిన్నారులకు అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన్న చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాలతి, అంగన్వాడి టీచర్ శారద, చిన్నారులు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో సుపోషణ దివస్

త్రిపురారం, మార్చి 9 (మనం న్యూస్): త్రిపురారం అంగన్వాడీ కేంద్రం -4 లో పోషణ అభియాన్‌లో భాగంగా సుపోషణ దివాస్ చేయడం జరిగింది గర్భిణీ బాలింతలకు పోషకహార ప్రాముఖ్యత గురించి మరియు అంగన్వాడీ కేంద్రం లో ఇచ్చే సేవ లా గురించి వివరించడం జరిగింది ప్రతి నెల 0-6 సంవత్సరాల పిల్లల కు అంగన్వాడీ కేంద్రం లో బరువులు తీయించుకొని తమపిల్లల యొక్క పోషణ స్థితి ని ప్రతి తల్లి తెలుసు కోవాలి అని తెలియచేయడం జరిగింది ఈ కార్యక్రమం లో సూపెర్వైజర్ ఫరీదా బేగం అంగన్వాడీ టీచర్ మంగమ్మ మరియు ఆశ సలోమి లబ్ధిదారులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన గూడూరు నారాయణరెడ్డి

బీబీనగర్, మార్చి 9 (మనం న్యూస్): మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన తుపాకి బిక్షపతి కుమారుడు తుపాకి జహంగీర్-పూజిత వివాహ వేడుకల్లో బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడూరు నారాయణరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు

అనంతగిరి, మార్చి 9 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరావు అన్నారు. మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో డాక్టర్ రంజిత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని మండల ఎంపీపీ చుండూరి వెంకటేశ్వరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందత్వ రహిత తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి కంటి పరీక్షలు చేయించుకోలేని నిరుపేదలకు కంటి వెలుగు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. స్థానిక శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ సహకారంతో మండలంలో లోని అన్ని గ్రామాలలో కంటి వెలుగు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కంటి పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా సరైన చికిత్సలు చేయించుకుని మందులు అద్దాలు పొంది కంటి సమస్యలను దూరం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్,స్థానిక ఎంపీటీసీ ఎంపీఓ జగదీష్ కార్యదర్శి వైద్యులు ఆశ కార్యకర్తలు వైద్య సిబంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి
- ఎంపీపీ సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు
- పాల్గొన్న ఎమ్మెల్యే, ఎవరెస్ట్ శిఖర పర్వతారోహకురాలు అన్వితారెడ్డి

బీబీనగర్, మార్చి 9 (మనం న్యూస్): మహిళాభ్యున్నతే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ఏ రాష్ట్రంలో లేని విధంగా అనేక పథకాలను ప్రవేశపెట్టి ఇంటి పెద్దదిక్కుగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో నెమురగొముల గ్రామ పరిధిలోని వీఎల్ఎన్ ఫంక్షన్ హాలులో గురువారం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి హాజరై మాట్లాడారు. గత వారం రోజులుగా ఎంపీపీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా నిర్వహించిన క్రీడలలో గెలుపొందిన మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అదేవిధంగా ఎవరెస్ట్ శిఖర పర్వతారోహకురాలు అన్వితారెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం చిన్నారులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీవాణి, ఎంఈవో నాగవర్ధన్ రెడ్డి, వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

2వ రోజుకు చేరిన వీఆర్ఏల మహా పాదయాత్ర

- వీఆర్ఏ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో మునుగోడు నుంచి యాదాద్రి వరకు కాలినడకన
- రేపు యాదాద్రిలో భారత బహిరంగసభ

చిట్యాల, మార్చి 9 (మనం న్యూస్): వీఆర్ఏ ల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బుధవారం నాడు మునుగోడు లో ప్రారంభమైన మహపాదయాత్ర చిట్యాల మండలం మీదుగా కాలినడకన యాదాద్రికి బయలు దేరింది.ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న వీఆర్ఏలు హక్కుల కోసం మా ఈ యొక్క పోరాటం ఆగదని, మునుగోడు నియోజక వర్గం లో జరిగిన ఉప ఎన్నికల నేపథ్యంలో మా యొక్క సమ్మె విరమింపజేసిన ప్రభుత్వం మాకు ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు నిరవవేర్చలేదని , తక్షణమే మా యొక్క హామీలను నెరవేర్చాలని మా పాదయాత్రను చేస్తున్నామని తెలియజేశారు. తక్షణమే వీఆర్ఏల పేస్కేల్ అమలు చేయాలని, హర్షులకు ప్రమోషన్స్, 80 రోజులు సమ్మే కాల వేతనం చెల్లించాలని, 80 రోజుల సమ్మె కాలం లో చనిపోయిన వీఆర్ఏ కుటుంబాలకు ఎక్స్గ్రేషియాచ్, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,55 సంవత్సరాలు నిండిన వారి యొక్క వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, వీఆర్ఏలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిరవేర్చలని,మా యొక్క పాదయాత్రను మునుగోడు నుండి యాదాద్రి వరకు కొనసాగుతుంది అని,ఈ నెల 11 న యాదాద్రి లో భారీ భహిరంగ సభ నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ పాదయాత్రలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబాల శ్రీధర్ గౌడ్, కన్వీనర్ ముదాం చిరంజీవి ముదిరాజ్, కావలి సత్యనారాయణ, నార్ల శ్రీనివాస్, టీ. లక్ష్మినారాయణ , లక్ష్మల్ల నరసింహారావు, నూనె స్వామి, కే. దుర్గా ప్రసాద్, ఆదిత్య, జానీ, బి. మల్లేష్, రత్నం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో ఘనంగా సింహద్వార ఏర్పాటు వేడుకలు

బీబీనగర్, మార్చి 9 (మనం న్యూస్): మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో గురువారం నూతనంగా నిర్మించిన సింహద్వారం(కడప) ఏర్పాటు వేడుకలు ఆలయ చైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఏర్పాటు పనులు భారతి శంకర పీఠం వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ అన్నవరపు తిరుపతి మూర్తి అవధాని పర్యవేక్షణలో, వేద బ్రాహ్మణులు వెలగంటి నరసింహచారి యాగ్నికులచే ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు, గ్రామ సర్పంచ్ అరిగె సుదర్శన్, మాజీ చైర్మన్ వెల్లంకి హర్షవర్ధన్ రెడ్డి, పల్లెగూడెం సర్పంచ్ సప్పిడి భారతమ్మసంజీవరెడ్డి, బీబీనగర్ సర్పంచ్ మల్లగారి భాగ్యలక్ష్మిశ్రీనివాస్, ఉప సర్పంచ్ కొండూరి వెంకటేష్ గౌడ్, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు సోం రమేష్, పీఏసీఎస్ డైరెక్టర్లు చింతల గణపతి, చింతల శ్రీనివాస్ రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ కసిరెడ్డి జగత్పాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గొటి అండాలు, రంగయ్య, కో ఆప్షన్ సభ్యులు మడుపు రాకేష్, మాజీ ఎంపీటీసీ జాన లావణ్యమల్లేష్, గ్రామ పెద్దలు కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి, దేవులపల్లి హనుమాన్, తమ్మలి ఇస్తారి యాదవ్, మద్ది రామాంజనేయులు యాదవ్, మంద లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డిది భావోద్వేగం కాదు అగ్రకుల అహంకారమే..

- రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తాం
- ఎంఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు తీగల ప్రదీప్ గౌడ్

నల్లగొండ, మార్చి 9 (మనం ప్రతినిధి): చెరుకు సుధాకర్ ని పార్టీలకతీతంగా ఉద్యమకారునిగా బహుజన వర్గాలకు చెందిన నాయకు నిగా సమాజం చూస్తుందన్నారు.సుధాకర్ ను పార్టీ గా ఏనాడు తెలంగాణ సామాజిక శక్తులు చూడలేదు అన్నారు..సామాజిక శక్తి గా మాత్రమే చూస్తాయి అన్నారు.గురువారం నల్లగొండ పట్టణంలో ని నవ్య హస్పిటల్ లో డాక్టర్ చెరుకు సుధాకర్ కు కుమారునికి మహజన సోషలిస్టు పార్టీ, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బిసి సంక్షేమ సంఘం, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం,మాల మహానాడు, తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ, బీసీ విద్యార్థి సంఘం, బీసీ యువజన సంఘం, తెలంగాణ స్టూడెంట్ యూనియన్, తెలంగాణ గౌడ సంఘం, మున్నూరు కాపు సంఘం, తెలంగాణ న్యాయవాదుల సంఘం అధ్వర్యంలో సంఘీభావం ప్రకటించి విలేకరుల సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా తీగల ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు బావోద్వేగంతో మాట్లాడిన మాటలు కావు అగ్రకుల అహంకారం తో మాట్లాడిన మాటలుగానే మహజన సోషలి పార్టీ, ఎంఆర్పిఎస్ చూస్తుంధ న్నారు. చెరుకు సుధాకర్ కుటుంభాన్ని అంతం చేయడం బావోద్వేగ మవుతుంధా అని ప్రశ్నించారు.ఎదుగుతున్న బహుజన నాయకుని అణగదొక్కడానికి కుల అహంకారం తో బెదిరించిన మాటలుగానే చూస్తాం అన్నారు. విధానపరంగా మాత్రమే చెరుకు సుధాకర్ మాట్లాడినాడు తప్ప వెంకట్ రెడ్డి లాగా ఏనాడు వ్యక్తిగత దూషణలకు దిగలేదు అన్నారు. నల్లగొండలో ఎస్సీ, ఎస్టీ, బిసిల ప్రైవేటు దావాఖానాలు ఉండొద్దా.!ఉంటే కూల్చేస్తారా..! ఆధిపత్య వర్గాలు మాత్రమే హస్పిటల్స్ మాత్రమే బతకాలా అన్నారు. మీరు మాత్రం వంధల కోట్ల కాంట్రాక్టు లు,ఆస్థులు కూడబెట్టుకోవొచ్చు.. మేము మాత్రం ఎదుగొద్దా..మా దళిత నాయకుడు అద్దంకి దయాకర్ చే రెండుసార్లు క్షమాపణ చెప్పించుకున్నరు..కాని మా చెరుకు సుధాకర్ కు వెంకట్ రెడ్డి క్షమాపణ ఎంధుకు చెప్పలే..?

తక్షణమే వెంకట్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం..సస్పెండ్ చేయకపోతే కాంగ్రెస్ పార్టీలో బహుజనులకు స్థానం లేనట్లుగానే భావిస్తాం అన్నారు..ఈ రోజు తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంఘాలు సుధాకర్‌కు వెన్నుదన్నుగా నిలబడ్డాయి అన్నారు. తెలంగాణలో వారికున్న శక్తి అది అన్నారు. చెరుకు సుధాకర్ జైల్లో నిర్బంధించబడితే రాష్ట్ర వ్యాప్తంగా మంధక్రిష్ణ మాదిగ ఉధ్యమాన్ని నిర్మించినడు.కోమటిరెడ్డి ఏనాడు ఉధ్యమంలో చెరుకు సుధాకర్ కు అండగా నిలబడలేదు అన్నారు.వెంకట్ రెడ్డి రాజకీయ జీవితం మొత్తం అణగారిన వర్గాలను తొక్కడమే పనిగా పెట్టుకు న్నాడన్నారు. మా వర్గాలను ఎదుగుతున్న సుధాకర్ ను బౌతికంగా అంతం చేయడానికి వెంకట్ రెడ్డి ప్లాన్ ను చిత్తు చేస్తాం అన్నారు. ప్రభుత్వం కూడా చెరుకు కుటుంభానికి రక్షణ కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యతిరేకంగా ధర్నాలు రాస్తారోకోలతో అగ్గి రాజేస్తామన్నారు.

ఆధిపత్య అహంభావాన్ని భరించం..'ఉత్తమ్' స్పందించాలి: డా:చెరుకు సుధాకర్, టిపిసిసీ ఉపాధ్యక్షులు

మా కుటుంబం 40 ఏండ్లుగా అనేక కష్టాలను చూసిందన్నారు.నా జీవితంలో ఏనాడు ఇలాంటి మాటలు పడాల్సి వస్తదని కళలలో కూడ ఊహించలేదు అన్నారు.పార్లమెంట్ సభ్యుడిగా ఉండి నా కుమారుని,నన్ను తిట్టిన తీరు కన్న తల్లి ని అవమానపర్చడమే అన్నారు.ఇలాంటి అనైతిక మాటలు మాట్లాడి న్యాయస్థానం పై గౌరవం ఉంధని మాట్లాడుతుంటే సమాజం సిగ్గు పడుతుంది అన్నారు.ఇవాళ పున్నా కైలాష్ నేతను బెదిరిస్తున్నవారు ఏ పార్టీ లో ఉన్నరు అన్నారు.మొన్నటి మునుగోడు ఉప ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి కోసం ఓట్ల కోసం డబ్బులు పంచింది మీరు కాధా అన్నారు. సోనియాగాంధీ సాధికారత కోసం తెలంగాణ ఇస్తే..పాలేగాండ్లగా బీసీ, ఎస్సీ, ఎస్టీల ను చూస్తున్నారన్నారు.

నీ క్షమాపణ అవసరం లేదు..నీ ప్రవర్తన మార్చుకో..నీకు కోర్టు ల మీద గౌరవం ఉంటే రాజ్యంగం మీద గౌరవం ఉంటే గిట్లనేనా మాట్లాడేది.ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్లగొండ పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నడు కాబట్టి స్పందించాలి. ఉత్తమ్‌ను వెంకట్ రెడ్డి తిడితే మమ్ములను బాదించింది. కోమటిరెడ్డికి పాశ్చాతపం లేదు.ఏనాడు వారి వ్యాఖ్యలను పునఃఎరిశీలన చేసుకోలేదు. పార్టీకి అక్కరొచ్చే పని చేయమంటే..కాళ్లల కట్టెలు పెడుతున్నడు. వెంకట్ రెడ్డి నిన్నే కాదు నా జీవితంలో ఏనాడు వ్యక్తిగతంగా ఎవరిని దూషించలేదు. నిరూపిస్తే అమరవీరుల స్థూపం వద్ద ముక్కు నేలకు రాస్తా అన్నారు. ఆధిపత్య అహంభావంతో పోతే బహుజనులు బరించడానికి సిద్దంగా లేరు. ఎవరు ఇట్లా మాట్లాడినా బరించడానికి సిద్దంగా లేము. వెంకట్ రెడ్డి నువ్వు కార్యకర్త గా ఉన్నప్పుడే 1991 లోనే మిర్యాలగూడ ఎంపిగా పోటి చేసి 50,000 ఓట్లు తెచ్చుకున్నాను అన్నాడు. ఇవాళ నువ్వు నా రాజకీయ జీవితాన్ని గురించి మాట్లడతవా.! అని నిలదీసారు.మీ తీరు మార్చుకోకపోతే ప్రజలే గుణపాఠం చెపుతారన్నారు. ఎప్పుడు జిందాబాద్‌లో కొట్టి జెండాలు మోస్తరనుకోవడంన నీ అవివేకం అన్నారు. బహుజనుల అణగదొక్కుతున్న చరిత్ర వెంకట్ రెడ్డి ది, తండు సైదులు గౌడ్, మాజీ జడ్పిటిసీ.

ఘనంగా సాగుతున్న మేరీ మాత ఉత్సవాలు

నాగార్జునసాగర్, మార్చి 9 (మనం న్యూస్): నాగార్జునసాగర్ మేరీ మాత ఉత్సవాలకు వేల సంఖ్యలో జన సందేహంతో నిండుతుంది అటువంటి జన సందోహం మేరీ మాత ప్రాంగణంలో అధిక సంఖ్యలో ఉన్నారు 9వ తేదీ ఉదయం 5 గంటల నుండి దివ్య బలి పూజా గురు శ్రీ రాచకొండ రాజు మాచవరం విచారణ గురువులు గురు శ్రీ నాగోతు చిన్నయ్య రెక్టార్ సెయింట్ తెరిసా బోర్డింగ్ రెంటచింతల వారిచే భక్తులను ఆహ్వానించి జపమాల దివ్య సత్ ప్రసాద ఆరాధన వాక్య పరిచర్య స్వస్థత పాదాలు చేసినారు ఎనిమిదో తేదీ కార్యక్రమాలు నిర్వహించేవారు గురు శ్రీ సిరిల్ ఎస్ వి డి ముత్తంగి మరియు వారి బృందం కార్యక్రమాలు నిర్వహించారు

నల్గొండ
సూర్యాపేట-యాదాద్రి

ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

కోదాడ, మార్చి 9 (మనం న్యూస్): స్థానిక భవాని నగర్ ముడియాల భారతరెడ్డి గల్లి లో బుధవారం రాత్రి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలను మహిళా దినోత్సవాన్ని పురస్కరించు కొని సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించుకుని శాలువాతో సన్మానించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం చాలా సంతోషకరంగా ఉందని వారు తెలిపారు.నేటి సమాజంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమైనదని మహిళలు ఇంట్లో వంటింటి పని నుండి చంద్రమండలంలో వరకు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వము మహిళలను గుర్తించి మహిళా దినోత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిల్లంచర్ల నాగలక్ష్మి, మాతంగి స్రవంతి,చిట్ల స్ఫూర్తి, తాటి మానస, సీత, భవానీ, సుజాత, బంకా కరుణ, స్నేహాలత తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో.....

కోదాడ పట్టణంలో ఆవోపా కోదాడ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించుట జరిగింది.ఆవోపా కోదాడ అధ్యక్షులు ఇమ్మడి రమేష్ అధ్యక్షతన,రాష్ట్ర ఆవోపా ఉపాధ్యక్షులు ఇరుకుల్ల చిన్నకేశవరావు ముఖ్యఅతిధిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సృష్టిలో సగం అవకాశాల్లో సగం అయిన మహిళలను గౌరవించాలి అని ఇరుకుల్ల చెన్నకేశవ రావు అన్నారు. వివిధ హోదా లోఉన్న ఆర్యవైశ్య మహిళలు 55 మందిని శాలువా, పుష్పగుచ్ఛం, బహుమతితో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆవోపా కోదాడ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి ఓరుగంటి శ్రీనివాసరావు, చల్ల ప్రకాశరావు, వెంపటి మధుసూదన్, పైడిమర్రి నారాయణరావు, ప్రభాకర్, గరినె శ్రీధర్, వంగవేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు

కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి

కోదాడ, మార్చి 9 (మనం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తెలిపారు.15,24,34 వార్డులలో గురువారం కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పోషక విలువలతో కూడిన ఆహారం తినకపోవడం వల్ల ఏర్పడే కంటి జబ్బులను నిర్లక్ష్యం చేయకుండా కంటి వెలుగు కార్యక్రమంలో పరీక్షలు చేయించుకొని కంటి సమస్యలు రాకుండా కాపాడుకోవాలి అన్నారు. చిన్న నిర్లక్ష్యం వల్ల శుక్లాలు ఏర్పడి ఆపరేషన్లకు దారితీస్తాయని వాటిని ముందుగానే వైద్యం ద్వారా కాపాడుకోవాలి అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మైసా రమేష్, గంధం యాదగిరి, ఎస్ కే షఫీ,డాక్టర్స్ బంకా వీరేంద్రనాథ్, టి విజయ్ కుమార్, సందీప్, గంధం పాండు, కె చిన వెంకయ్య,కే లక్ష్మీనారాయణ, పుల్లయ్య, బత్తుల రాజేష్, బొడ్ల శ్రీనివాసరావు, కే సత్యవతి, పార్వతి, కందర బోయిన వేలాద్రి, మైస వేలాద్రి,సింగం శ్రీను, అంబటి కోటేశ్వరరావు, ఆర్పీలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

బీబీనగర్, మార్చి 9 (మనం న్యూస్): మండలంలోని మహాదేవపూర్ గ్రామానికి చెందిన మునిగల్ల పోచమ్మ ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందింది. పేదకుటుంబానికి చెందడంతో తమ వంతు సహాయంగా గురువారం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రూ.3 వేలు, 25 కేజీల బియ్యం, ఐదు లీటర్ల వంట నూనె ఇవ్వగా, సర్పంచ్ దేవరకొండ వేణుగోపాల్ రూ. 2 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దండెం వెంకటేష్, నాయకులు ఆంజనేయులు గౌడ్, కావడపు శివారెడ్డి, గాండ్ల బిక్షపతి, మునిగల్ల కృష్ణ, మునిగల్ల మధు, ఎలిమినేటి భాస్కర్ రెడ్డి, మునిగాల గంగయ్య, దేవరకొండ రమేష్, పచ్చిమట్ల పరమేష్ గౌడ్, ఆకుల ప్రవీణ్, బీఆర్ఎస్వీ మండల నాయకుడు పచ్చిమట్ల వంశీ గౌడ్, సప్పిడి సంతోష్, మునిగాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

స్మశాన వాటికలను అభివృద్ధి పరచాలి

మెట్‌పల్లి, మార్చ్ 9 (మనం న్యూస్): పట్టణంలోని హిందూ, ముస్లిం, క్రిస్టియన్ స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలని మర్కజ్ ఇంతేజామీ కమిటీ మిల్లతే-ఎ-ఇస్లామియ అధ్యక్షుడు ఖుతుబొద్దిన్ పాషా అన్నారు. గురువారం పట్టణంలోని పలు స్మశాన వాటికలను ఆయన తన అనుచరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో స్మశాన వాటికల అబివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించిందన్నారు. అధికారుల నిర్లక్ష్యంతో స్మశాన వాటికల అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. స్మశాన వాటికల అభివృద్ధిలో భాగంగా ప్రత్యేక స్నానాల గదులు, హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రత్యేక స్లాబ్ నిర్మాణం అన్ని స్మశాన వాటికలలో విద్యుత్ దీపాలు, నీటి వసతి కల్పించాల్సి ఉన్న ఇప్పటి వరకు ఆ పనులు పూర్తికాలేవన్నారు. దీంతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల పట్టణ ప్రగతి నిధులు వృధా అవుతున్నాయని ఆరోపించారు. ఇకనైనా అధికారులు. ప్రజా ప్రతినిధులు స్పందించి అన్ని మతాల స్మశాన వాటికల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని ఖుతుబొద్దీన్ పాషా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మర్కజ్ ఇంతేజామీ కమిటీ మిల్లతే-ఎ-ఇస్లామియ నాయకులు మహమ్మద్ షకీల్, షేక్ సాదక్ హుస్సేన్, సమియోద్దీన్, అబ్దుల్ నయం, మహమ్మద్ ముకీమ్, ఉస్మాన్, అబుతలహ మహమ్మద్, అమెర్ సాజిద్, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా స్వయంభూ హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

జమ్మికుంట రూరల్, మార్చి 9 (మనం న్యూస్): మండల పరిధిలోని తనుగుల గ్రామంలో నూతనంగా నిర్మించిన స్వయంభూ ఆంజనేయస్వామి ఆలయంలో అత్యంత పురాతనమైన ఆంజనేయ విగ్రహ పునప్రతిష్ఠ కార్యక్రమం ఆలయ దాత, ఎన్ఆర్ఐ దంపతులు తనుగుల సంజీవ రావు సత్యాప్రియల ఆధ్వర్యంలో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుందరంగా నిర్మించిన నూతన ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఐదు రోజులుగా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం గురువారం, స్వామివారి విగ్రహానికి కలశపూజ, అగ్ని ప్రతిష్ఠ, హోమం, పూర్ణాహుతి, యంత్రప్రతిష్ఠ, గణపతి హనుమాన్ పూజ,అనంతరం హనుమాన్ విగ్రహానికి సింధూర లేపనం, ఆకు పూజ, తెల్లజిల్లేడు ఆకులతో ఆలంకరణ, మంత్ర పుష్పం, నీరాజనం, మంగళ హారతి, ఆశీర్వచనం, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేదమంత్రాల నడుమ వందలాదిగా తరలివచ్చిన మూడు గ్రామాల ప్రజల మధ్యలో జైశ్రీరామ్ జై హనుమాన్ అనే నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న ప్రతిష్ఠ కార్యక్రమాల్లో సర్పంచ్ వసంత రామస్వామి, తనుగుల వాస్తవ్యులు టి ఆర్ కె రావు, జెన్ కో డైరెక్టర్ తనుగుల రామకిషన్ రావు, ఇండియా సేల్స్ హెడ్ బేయర్ కంపెనీ జితేందర్ రావు, డీజేఎఫ్ జాతీయ అధ్యక్షుడు చింతపల్లి పురుషోత్తమరావు, భూదాత జక్కే రాధమ్మ కుటుంబ సభ్యులు, తనుగుల, గండ్రపల్లి, శంభునిపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు

జమ్మికుంట, మార్చి 9 (మనం న్యూస్): కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపెల్లి రాజేశ్వర రావు పిలుపునిచ్చారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయంలో 29వ వార్డు, 30 వార్డుల ప్రజలకు సంబంధించిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్న వారు శిబిరాల్లో పరీక్షలు చేయించుకుని, కళ్లద్దాలు పొందాలని సూచించారు. అవసరమున్న వారికి ప్రభుత్వమే ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేయిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు రావికంటి రాజ్ కుమార్,మద్ది లావణ్య సంపత్, శ్రీపతి నరేష్ గౌడ్,దయ్యాల శ్రీనివాస్,డాక్టర్ సనా జవేరియా, శంకర్ రెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, అమరేందర్ ఆటోమేట్రిస్ట్,పవన్ డాటా ఎంట్రీ ఆపరేటర్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నరేందర్, రజిత, రాధ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన గెల్లు

జమ్మికుంట, మార్చి 9 (మనం న్యూస్): జమ్మికుంట మండలంలోని నగరం గ్రామానికి చెందిన పోల్సాని దేవేందర్ రావు లతల కుమార్తె హర్షిత దినేష్ రావుల వివాహం జమ్మికుంట పట్టణంలోని దినేష్ కన్వెన్షన్ హాల్ లో జరుగగా బిఆర్ఎస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను కేసీఆర్ నెరవేర్చాలి

- యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చంద్రశేఖర్

పెద్దపల్లి, మార్చి 9 (మనం ప్రతినిధి): గత ఎన్నికల్లో జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని యూత్ కాంగ్రెస్ పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు పూదరి చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు స్వర్ణయుగం ప్రారంభమైనట్లేనని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఆ హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్లు వివేశన స్థలాలు, ఆరోగ్య భీమా, జిల్లాకో జర్నలిస్టు కాలనీ, మర ణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక చేయూత వంటి తదితర హామీలను ఇచ్చిన సీఎం కేసీఆర్, ఒక్కటి అమలు చేయడం లేదని ఎద్దేవా చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాలతో పోల్చితే తెలంగాణలోని జర్నలిస్టులు అత్యంత దుర్భర పరిస్థితులను అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో జర్నలిస్టులు స్వేచ్ఛగా వార్తలు రాయలేని వాతావరణం నెలకొందని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిజాలను సమాజానికి తెలియజేస్తున్న జర్నలిస్టులపై బీఆర్ఎస్ గుండాలు దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని మరిచిన కేసీఆర్‌ను గద్దెదించే రోజులు దగ్గరపడ్డాయని జోష్యం చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను గెద్దెదించేందుకు ప్రజలు సిద్ధంగాఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- ఎమ్మెల్యే రసమయి

తిమ్మాపూర్, మార్చి 9 (మనం న్యూస్): బిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, తమ బలం, బలగం పార్టీ కుటుంబ సభ్యు లేనని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండ లం అల్గునూర్ 8వ డివిజన్‌లో గురువారం తొలి పొద్దు పర్యటనలో భాగంగా విస్తృతంగా పర్యటించా రు. ఈ సందర్భంగా గుర్రాల క్రిష్టారెడ్డి అనే పార్టీ కార్యకర్త ఇటీవల కరీంనగర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఎమ్మెల్యే రసమ యి స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి రెండు లక్షల రూపాయల విలువ చేసే బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం గ్రామంలో విస్తృతంగా పర్యటిస్తూ బాధితుల ఇళ్లకు నేరుగా వెళ్లి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తూ, ప్రజలతో మమేక మవుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కార్పొరేటర్ సల్ల శారద-రవీందర్, సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జాప శ్రీనివాసరెడ్డి, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటీఐలో షార్ట్‌టర్మ్ కోర్సులలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

- ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
- పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ నర్సింహాచారి

పెద్దపల్లి, మార్చి 9, (మనం ప్రతినిధి): పెద్దపల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షన సంస్థలో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ద్వారా వివిధ షార్ట్ టర్మ్ కోర్సులలో (1) ఎలక్ట్రీసియన్, 2.డోమెస్టిక్ డాటా ఎంట్రీ ఆపరేటర్, 3. సీఎన్‌సీ ఆపరేటర్ వర్టికల్ మెషినింగ్ సెంటర్, 4. మానువల్ మెటల్ ఆర్క్ వెల్డింగ్, 5.ఫీల్డ్ టెక్నీషియన్ కంపూటింగ్ అండ్ ప్రిఫరల్స్, 6.ఫోర్ వీలర్ సర్వీస్ టెక్నీషియన్ ప్రవేశాలకు దరఖాస్తులు తేదీ ఈనెల 31వ తేది వరకు ఆహ్వానించడమైనదని, అభ్యర్థులు 10వ తరగతి ఉత్తీర్ణులై ఐటిఐ మధ్యలో ఆపేసినవారు, 15సంవత్సరాల నుండి 45సంవత్సరాల వయసు ఉన్నవారు తగిన సర్టిఫికేట్స్, ఆధార్ కార్డు, ఫోటోస్, బ్యాంక్ ఎకౌంట్‌తో ప్రభుత్వ ఐటిఐ పెద్దపల్లిలో దరఖాస్తు చేసుకోగలరని పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్/ కన్వీనర్ ఏ.నర్సింహాచారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన కోరారు.

ఎల్ఓసీ చెక్కును అందజేసిన గెల్లు శ్రీనివాస్‌యాదవ్

వీణవంక, మార్చి 9, మనం న్యూస్: మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యూత్ సీనియర్ నాయకులు కోల శ్రీనివాస్ తండ్రి కోల రాజయ్య అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారు. మెరుగైన వైద్యం కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్య, ఆర్థికశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సహకారంతో మంజూరైన లక్ష రూపాయల ఎల్ఓసి చెక్కును గురువారం హుజురాబాద్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జి గెల్లు శ్రీనివాస్ బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు.

కళాబృందానికి ఆర్థిక సహాయం

వీణవంక, మార్చి 9, మనం న్యూస్: మండలంలోని కనపర్తి గ్రామంలో శ్రీ సీతారామాంజనేయ కళాబృందం ఆధ్వర్యంలో చిరుతల రామాయణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గురువారం యూప్ టీవి అధినేత పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి ఈ కళాబృందానికి తన అనుచరులతో ఇరువైఐదువేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్లపెల్లి రమేష్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, మాజీ జడ్పిటిసి దాసారపు ప్రభాకర్,వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల ఐలయ్యయాదవ్, తాటికొండ శశికుమార్, తడిగొప్పుల అశోక్, తిరుపతి, శ్రీనివాస్, చెప్పాలా రమేష్‌గౌడ్, కళాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వీరంగం సృష్టిస్తున్న శునకాలు

వీణవంక, మార్చి 9, మనం న్యూస్: మండలంలోని బొంతుపల్లి గ్రామంలో మును పెన్నడులేని విధంగా శునకాలు వీరంగం సృష్టి స్తున్నాయి. వరుసగా మూడు రోజులలో ఐదుగురిని శునకాలు కరిచాయి. శునకాల బారి నుండి గ్రామస్తులను రక్షించాలని బాధితులు గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని కోరారు.

ప్రెస్ భవన్ నిర్మాణానికి నిధుల విడుదల హర్షణీయం

- టీయుడబ్ల్యుజె జిల్లా సహాయ కార్యదర్శి కిషన్

మెట్‌పల్లి, మార్చి 9 (మనం న్యూస్): జగిత్యాల జిల్లాలో ప్రెస్ భవన్ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు నిధులు ప్రభుత్వం విడుదల చేయడం పట్ల ఐజెయు అనుబంధ టియుడబ్ల్యుజె జిల్లా సహాయ కార్యదర్శి దాసం కిషన్ హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన జగిత్యాల జిల్లాలో ప్రెస్ భవన్ లేకపోవడంతో ఇబ్బందులేర్పడ్డాయన్నారు. గత సంవత్సరంలో జిల్లాలో ఏర్పడ్డ కార్యవర్గం ప్రమాణ స్వీకారం రోజున అధ్యక్షులు శ్రీనివాసరావు జిల్లాలో ప్రెస్ భవన్ లేని విషయం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు తెలుపగా స్పందించిన ఆయన నిధులు మంజూరుకు కృషి చేశారన్నారు. జర్నలిస్టుల సమిష్టితత్వం, ఎమ్మెల్యే కృషి వల్ల జర్నలిస్టుల భవనానికి నిధులు మంజూరు కావడం పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

తిమ్మాపూర్, మార్చి 9 (మనం న్యూస్): అంధత్వ రాష్ట్రంగా తెలంగాణను రూపుదిద్దేందుకు కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తోన్న కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు 8వ డివిజన్ కార్పొరేటర్ సల్ల శారద రవీందర్ పిలుపునిచ్చారు. గురువారం అలుగునూర్ 8వ డివిజన్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సింగిల్ విండో చైర్మన్ చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ కంటి వెలుగు శిబిరంలో 8వ డివిజన్ లోని ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేసుకోవాలని, చూపులో ఏమైనా ఇబ్బందులు ఉంటే కంటి పరీక్షలు చేయించి, అద్దాలు ఉచితంగా పరీక్ష కేంద్రం వద్దనే ఇస్తారని తెలిపారు. అవసరమైతే ఆపరేషన్ కూడా ప్రభుత్వమే ఉచితంగా చేయిస్తుం దని, ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు జాప శ్రీనివాసరెడ్డి, నాయకులు చల్ల మహేందర్, జాప రాఘవరెడ్డి, దాసం కమలాకర్ లతో పాటు కంటి వైద్య నిపుణులు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ ఆంజనేయస్వామి ప్రతిష్టాపన కార్యక్రమం

వీణవంక, మార్చి 9, మనం న్యూస్: మండలంలోని వల్భా పూర్ గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపన లో భాగంగా గత రోజుల నుండి పూజా కార్యక్రమాలు గ్రామస్తుల, ప్రజాప్రతి నిధుల సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎక్కటి రఘుపాల్‌రెడ్డి, ఎంపీటీసీ జీడి దేవేందర్,హిమ్మత్‌నగర్ ఎంపీటీసీ నల్లమమత తిరుపతిరెడ్డి తో పాటు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, గ్రామ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కరీంనగర్ పెద్దపల్లి

కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ

రాజన్న సిరిసిల్ల, మార్చి 9, (మనం న్యూస్): కంటి వెలుగును ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అన్నారు.సిరిసిల్ల పట్టణంలోని 39వ వార్డులోగురువారం కౌన్సిలర్ ఆకుల కృష్ణ (చిన్న) ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమంను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిందం కళ మాట్లాడుతూ ఇటు రాష్ట్రం అభివృద్ధికి అటు ప్రజల ఆరోగ్యంకి సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. అందులో భాగంగా దాదాపు ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా 2018లో ఈ కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విజయ వంతంగా నిర్వహించి, మళ్లీ గత నెల 18వ తేదీ నుండి రాష్ట్రంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకున్నారని అన్నారు.దశలవారీగా అన్ని వార్డులలో ఈ కంటి వెలుగు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి 18 సంవత్సరాల వయస్సు దాటిన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించి, తగిన మందులు కంటిఅద్దాలు అందేలా ఏర్పాట్లు చేసామని అన్నారు. వరుసగా 39వ వార్డ్ లో 7 రోజులపాటు ఇట్టి కంటి వెలుగు శిబిరాన్ని ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించ బడ తాయని అన్నారు. ప్రజలందరూ ఇట్టి కంటి వెలుగు కార్యక్రమం ద్వారా వారి యొక్క కంటి సమస్యలను పరిష్కరించుకునేలా ఇట్టి అవకాశాన్ని ఉపయో గించుకోవాలని అన్నారు. .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ సభ్యులు ఆకుల కృష్ణా (చిన్న), కోఆప్షన్ సభ్యులు ఏనుగుల అంజమ్మ ఎల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, వైద్య ఆరోగ్యశాఖ వైద్యులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

మాలల చైతన్య సదస్సును విజయవంతం చేయాలి

కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 9, (మనం న్యూస్): కరీంనగర్‌లోని రెవెన్యూ గార్డెన్‌లో ఈనెల 13వ తేదీన కరీంనగర్ బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మాలల రాజకీయ చైతన్య సదస్సును విజయవంతం చేయాలని బిఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సదస్సుకు ముఖ్య అతిథులుగా బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాగిల్ల దయానందతో రాష్ట్ర కమిటీలోని మాల సామాజిక వర్గానికి చెందిన నాయకులు హాజరుకానున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో అన్ని రంగాల్లో వివక్షతకు గురవుతున్న మాలలను రాజకీయంగా చైతన్యం చేయడం కోసం సదస్సును నిర్వహిస్తున్నా మన్నారు. జనాభా దామాషా ప్రకారం మాలలకు రాజ్యాధికారంలో వాటా వస్తేనే బతుకులు మారతాయన్నారు. ఈ సదస్సును వేలాది సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డాక్టర్ ప్రవీణ్‌కుమార్ సారధ్యంలో రాష్ట్రంలోని అన్ని బడుగు, బలహీన వర్గాల కులాలను ఏకం చేసి బహుజన రాజ్య స్థాపనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య, జిల్లా ఇంచార్జిలు నల్లాల రాజేందర్, మంద బాలయ్య, కరీంనగర్ జోనల్ మహిళా కన్వీనర్ జన్ను స్వరూప , జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కి బాలకిషన్, జిల్లా కోశాధికారి కాంపెల్లి రాజు , చొప్పదండి అసెంబ్లీ ఇన్చార్జి కొంకటి శేఖర్, అసెంబ్లీ అధ్యక్షులు గాలి అనిల్ కుమార్,టౌన్ అధ్యక్షులు అస్తపురం మధు, అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎండీ షమీం, మాతంగి మల్లయ్య, చొప్పదండి అసెంబ్లీ కోశాధికారి పిట్ట మనోహర్, అల్లూరి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

బండి సంజయ్ దాతృత్వం..

- నిరుపేద మైనార్టీ యువతి వివాహానికి రూ.50వేలు వితరణ

కరీంనగర్, మార్చి 9 (మనం న్యూస్): నిరుపేద ముస్లీం యువతి వివాహానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చేయూతగా నిలిచారు. యువతి వివాహ ఖర్చు కోసం ఆమె తండ్రి ఎదుర్కొంటున్న ఇబ్బందులను బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.ముజీబ్ ద్వారా తెలుసుకున్న సంజయ్ తక్షణమే 50వేల రూపాయలు అందించి నేనున్నానంటూ వారికి భరోసాగా నిలిచారు. కరీంనగర్‌లోని గోదాంగడ్డకు చెందిన మమ్మద్ సాదిక్ పాన్ షాప్ నడిపిస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. ఆయన కుమార్తె కు ఇటీవల వివాహం సంబంధం కుదిరింది. పెళ్లి ఖర్చుల కోసం ఆ కుంటుంబ ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ముజీబ్, బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి సానుకూలంగా స్పందించిన బండి వివాహ ఖర్చులకోసం తక్షణం 50 వేల రూపాయల నగదును అందించారు. ఈ మొత్తాన్ని బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్, జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులు షమీపర్వేజ్, నాయకులు అజీమ్ సిద్ధికి తదితరులు సాదిక్ పాషా ఇంటికి వెళ్లి అందించారు. వివాహ ఖర్చుల కోసం ఆర్థిక సహాయాన్ని అందించిన సంజయ్‌తో పాటు అందుకు కృషి చేసిన నాయకులకు ఆ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

తపాలశాఖ బోనస్ బొనంజా..

పెద్దపల్లి,మార్చి09(మనంప్రతినిధి)ప్రతి కుటుంబానికి ధీమా... బరోసా కల్పించాలనే సంకల్పంతో తక్కువ ప్రీమియం చెల్లించండీ... అత్యధిక బోనస్‌తో భారత తపాల శాఖ 140ఏళ్ల క్రిందటే పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ రూపకల్పన చేసింది. అయితే తొలుత కేవలం ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే పరిమితం చేసిన తపాలాశాఖ ఇన్సూరెన్స్ ఇప్పుడు సామాన్య ప్రజలు, ప్రైవేట్ ఉద్యోగులు, ఇంజనీరింగ్ పట్ట బద్రులకు కూడా అందిస్తోంది. 19ఏళ్ల నుండి 55సంవత్సరాల వరకు తపాల భీమాకు అర్హులని తెలిపింది. లక్ష నుంచి 50లక్షల వరకు ఇన్సూరెన్స్ చేసుకునే అవకాశంతో పాటు మధ్యలో లోన్ తీసుకునే సౌకర్యాలు కూడా కల్పించిందన్నారు. ఇప్పటికే ప్రతి ఇంటిలో ఎదో ఒక పోస్టల్ స్కీం ఉండాలనే ఉద్దేశ్యంతో ముందుకుపోతుంది. ఏదేని అనుకోని సంఘటన జరిగి కుంటుంబం చిన్నాభిన్నం కాకుండా ఉండాలనే సంకల్పంతో ఇన్సూరెన్సూ పథకాన్ని కూడా ప్రజలందరికి వర్తింపజేసేందుకు నడుంబిగించింది.

మహబూబ్‌నగర్
నారాయణపేట-వనపర్తి

కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కౌన్సిలర్

తిరుమలగిరి, మార్చి 9 (మనం న్యూస్): తిరుమలగిరి మున్సిపాలిటి పరిధిలోని 8వ వార్డు అనంతారంలోని ప్రాథమిక పాఠశాలలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని కౌన్సలర్ శాగంటి అనసూయరాములు గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందత్వ నివారణ కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని గ్రామాల్లోని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ సీహెచ్‌వో బిచ్చునాయక్, ఆశవర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తొండ పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ

తిరుమలగిరి, మార్చి 9 (మనం న్యూస్): మండలంలోని తొండ ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీలో విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులై స్వపరిపాలన దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేగా దివ్య, జిల్లా కలెక్టర్‌గా సహస్ర, జిల్లా విద్యాధికారిగా సరిత, మండల విద్యాధికారిగా రమాజ్యోతి, ప్రధానోపాధ్యాయులు నిహారిక ఒక్కరోజు పాత్రలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు మురళి, మల్లిఖార్జున్, అనితాకుమారి, జానిబేగం విద్యార్థులు పాల్గొన్నారు.

అదనపు గది నిర్మాణానికి శంకుస్థాపన

తుంగతుర్తి, మార్చి 9 (మనం న్యూస్): తుంగతుర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మాకంగా చేపట్టిన మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలకు మంజూరైన 34లక్షల రూపాయల నిధులతో అదనపు తరగి గదులకు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గురువారం ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీడి డీసీంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, సర్పంచ్ నకిరేకంటి విజయ్‌తో పాటు కలిసి బూమి పూజ చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, ఎస్ఎంసీ చైర్మన్ బుద్ధ అంజయ్య, గొట్టిపర్తి ఎంపీటీసీ కేతిరేడ్డి లతావిజయ్‌కుమార్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హస్రాపర్వీన్, సింహాద్రి, నాగరాజు, నరేష్, సైదులు, వెంకన్న, ఉప్పలయ్య, చంద్రు, చంటి తదితరులు పాల్గొన్నారు.

దళితబంధు అవినీతిపై విచారణ జరిపించాలి

తిరుమలగిరి, మార్చి 9 (మనం న్యూస్): మండలంలోని దళిత బంధులో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దళితులకు అందవల్సిన రూ. 9లక్షల 90వేల రూపాయాలు కాకుండా కేవలం ఐదు నుంచి ఆరు లక్షలు అందజేసి మధ్య దళారులు మిగిలిన డబ్బులు కాజేశారని చెప్పారు. పాడి గేదేల కోసం దరఖాస్తు చేసుకున్న తిరుమలగిరికి చెందిన 20మందిని ఆంధ్ర కాంట్రాక్టర్ ఆప్రాంతానికి తీసుకెళ్లి కేవలం ఐదు లక్షల రూపాయలు ఒప్పందం చేసుకొని అక్కడ గేదేలు కొన్నట్లుగా పోటోలు దిగి మిగిలిన డబ్బు కాజేశారని చెప్పారు. అందులో తిరుమలగిరికి చెందిన కందుకూరి కొండ మృతి చెందారని చెప్పారు. కొండయ్య కుటుంబానికి ప్రభుత్వం రూ. 50లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. తిరుమలగిరిలో జరిగిన దళితబంధుపై మానవ హక్కుల సంఘం ఈడి, విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. తిరుమలగిరి మండలంలో జరిగిన దళిత బందు అవినీతిపై అన్ని పార్టీల నాయకులు, కుల సంఘాల విద్యార్థి సంఘాల నాయకులు స్పందించి అవినీతిపైన గల మెత్తాలని కోరారు.

అన్నిదానాలలో కెల్లా అవయవదానం మిన్న

సూర్యాపేట, మార్చి 9 (మనం న్యూస్): సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజారు నందుగల శ్రీసద్గురు సాయి మెడికల్ షాప్ యాజమాని మరియు ఆర్ఎంపీ వైద్యులు అయిన తూటిపెల్లి సాయి స్వచ్ఛందంగా అవయవ దానం చేయడానికి ముందుకొచ్చి శ్రీవివి రామయ్య అధ్యక్షతలోని స్పందన సేవా సంస్థ కార్యకర్త గుండా శాంత వెంకటప్పయ్యకు తన అగీకార పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ యువకులు విద్యావంతులు, వైద్య వృత్తిలో ఉన్న అవయవ దానంపై పూర్తి అవగాహనతో ముందుకు రావడం అభినందనీయమం అన్నారు. ఈకార్యక్రమంలో గుండె రమేష్, మిట్ట కోళ్ల కోటయ్య, హనుమాన్, పిచ్చిరెడ్డి, దుస్సా, వెంకటనారాయణ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత గుండా రమేష్ పాల్గొన్నారు.

సారిక టౌన్‌షిప్ ఓపెన్ ప్లాట్లు పూర్తిగా
ప్రభుత్వ ఆధ్వర్యంలోనే రూపొందించినవి

మహబూబ్‌నగర్, మార్చి 9, మనం న్యూస్: అమిస్తాపూర్ వద్ద ఉన్న సారిక టౌన్ షిప్, అలాగే పోతులమడుగు టౌన్షిప్లలో ఓపెన్ ప్లాట్లు పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలోనే రూపొందించిన లే-అవుట్లని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు.పోతులమడుగు, సారిక టౌన్ షిప్‌లలోని ఓపెన్ ప్లాట్లకు ఈనెల 16 నుంచి 18 వరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బాదం రామస్వామి ఆడిటోరియంలో నిర్వహించనున్న బహిరంగ వేలం సందర్భంగా అవగాహన నిమిత్తం గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రీ బిడ్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సారిక టౌన్షిప్ తో పాటు, పోతులమడుగు టౌన్షిప్‌లోని ప్లాట్లను తాను స్వయంగా సందర్శించడం జరిగిందని,ఈ రెండు టౌన్షిప్‌లో అన్ని రకాల సౌకర్యాలతో పాటు, కలెక్టర్ కార్యాలయానికి, నేషనల్ హైవే కి దగ్గరగా ఉన్నాయని ,అదేవిధంగా ధర కూడా అందరికీ ఆమోదయ యోగ్యాంగా ఉందని అన్నారు. ఈ ప్లాట్ల విలువలు సగానికి సగం పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రైవేటు ప్లాట్లు, లే-ఔట్లలో తీసుకున్నట్లయితే అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుందని, ఈ రెండు లే అవుట్లు పూర్తిగా ప్రభుత్వమే చేస్తున్నందున ఎలాంటి అనుమానాలు, సందేహాలు అవసరం లేదని, ఈ ప్లాట్ లపై ఏవైనా సమస్యలు వచ్చినట్లయితే ప్రభుత్వమే వాటి బాధ్యత తీసుకుంటుందని,తెలిపారు.ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగులు,వ్యాపారులు బాగా ఆలోచించి ఈ ప్లాట్లను కొనుగోలు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈనెల 11, 12 తేదీలలో సెలవులు ఉన్నందున ప్లాట్లు తీసుకోవాలనుకునే వారు స్వయంగా సందర్శించవచ్చు అని ఆయన వెల్లడించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు సారిక టౌన్షిప్ ,పోతుల మడుగు టౌన్ షిప్ ప్లాట్ల గురించి వివరించారు. గృహ నిర్మాణ శాఖ ఈఈ , వైద్యం భాస్కర్ ఎల్డీఎం భాస్కర్లు రెండు టౌన్షిప్‌లలో ఉన్న ప్లాట్ ల కొలతలు ,లే-అవుట్ రహదారులు, ఇతర వసతులు, బ్యాంకు రుణం, వడ్డీ తదితర వివరాలను వెల్లడించారు. కాగా అమిస్తాపూర్‌లోని సారిక టౌన్ షిప్‌లో ఉన్న 96 ప్లాట్ లకు మార్చి 17, 18 తేదీలలో మహబూబ్ నగర్ లోని బాదం సరోజిని ఆడిటోరియంలో బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్లాట్లు 60 చదరపు గజాలు మొదలుకొని, 266 చదరపు గజాల వరకు ఉన్నాయి. వీటికి కనీస ధర 7 వేల రూపాయలు మరియు 8 వేల రూపాయలు నిర్ణయించినట్లు తెలిపారు. పోతులమడుగులో ఉన్న 160 ఓపెన్ ప్లాట్‌లకు మార్చ్ 16, 17, 18 తేదీలలో మహబూబ్‌నగర్‌లోని బాదం సరోజిని ఆడిటోరియంలో బహిరంగ వేలం నిర్వహించనున్నారు. పోతులమడుగు టౌన్షిప్‌లో ఉన్న ప్లాట్లు 140 చదరపు గజాలు మొదలుకొని 400 చదరపు గజాలు వరకు ఉన్నాయని, వీటికి కనీస ధర 5500 మరియు 6000 రూపాయల వరకు నిర్ణయించారు.ఈ ప్లాట్‌లకు నిర్వహించే బహిరంగ వేలంలో పాల్గొనేవారు ధరావత్తు కింద 10000 రూపాయలు చెల్లించాలని కలెక్టర్ తెలిపారు.ఈ లే -అవుట్లు పూర్తిగా ప్రభుత్వ ఆధ్వర్యంలో రూపొందించి, అనుమతించిన లే-అవుట్లని ,ఎలాంటి చిక్కులు గాని, వివాదాలు కానీ లేవని, వెంటనే ఈ ప్లాట్లలో నిర్మాణాలను కూడా చేపట్టేందుకు నివాసము మరియు బహుళ ప్రయోజనాలు ఉన్న ప్లాట్‌లని వారు తెలిపారు. అదే విధంగా భూమికి సంబంధించి ఎలాంటి మార్పులు చేయాల్సిన అవసరం కూడా లేదని, ముఖ్యమైన ప్రాంతాలలో ఈ ప్లాట్లు ఉన్నాయని, అన్ని వసతులతో ,అంతర్గత రహదారుల నిర్మాణం, వీధి దీపాలు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ప్రణాళిక బద్ధంగా ఈ లే-ఔట్లను ప్రభుత్వమే అభివృద్ధి చేసిందని తెలిపారు. అన్ని వివరాలతో పాటు, సైటుకు సంబంధించిన వివరాల బ్రోచర్లను ప్రి బిడ్ సమావేశంలో పొందవచ్చని,అంతేకాక వెబ్ సైట్‌లో పొందవచ్చు అని వారు వెల్లడించారు. ఫోన్ నంబర్లు 08542-241165,7675075365 లేదా 7993455775 కు సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులతో పాటు సిబ్బంది ,ప్రైవేటు వ్యక్తులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యోగులకు చీరల పంపిణీ

మహబూబ్‌నగర్, మార్చి 9, మనం న్యూస్: మహిళా దినోత్సవం సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ట్రేస్సా కలెక్టరేట్ విభాగం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఆయా విభాగాల మహిళా అధిపతులు, నాలుగవ తరగతి మహిళా సిబ్బందిని చీరలతో సత్కరించడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు. ట్రిసా జిల్లా అధ్యక్షులు చేన్న కిష్టన్న సౌజన్యంతో గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ కార్యాలయం ట్రిసా విభాగం అధ్యక్షురాలు జి. సువర్ణ ,సెక్రటరీ మాధవీల ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు, నాలుగో తరగతి సిబ్బందికి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ కే .సీతారామారావు, 4వ తరగతి ఉద్యోగుల అధ్యక్షులు నరేందర్, తదితరులు ఉన్నారు.

సిండికేట్ అయిన మార్కెట్ వ్యాపారులు

సూర్యాపేట, మార్చి 9 (మనం న్యూస్): సూ ర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లోని వ్యాపారులు సిండికేట్‌గా మారి రైతులను మోసం చేస్తున్నారని గురువారం కోదాడ మండలంకు చెందిన ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. వివరాల్లోకి వెళితే...జిల్లాలోని కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన ముత్తారపు నాగేశ్వర్‌రావు తాను పండించిన వేరుశనగ పంటకు గిట్టుబాటు ధర చెల్లిస్తానని నమ్మబలికి సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ తీసుకరావాలని మార్కెట్ కమిషన్ దారు ఉప్పల రాజు పలుమార్లు కోరడంతో అది నిజమని నమ్మి రూ. 7000 రవాణా ఖర్చు చెల్లించి 60బస్తాల వేరుశనగ పంటను తీసుకొని వచ్చానని అక్కడికి తెచ్చిన పంటకు కేవలం క్వింటాకు రూ. 6600 చెల్లిస్తానని అంటున్నారని తెలిపాడు. అయితే కమిషన్ దారు అయిన ఉప్పల రాజు రూ. 7500 నుంచి రూ. 8000తన పంటకు చెల్లిస్తానని చెప్పడని ఆరోపించారు. తీరా తన వేరుశనగ పంటను ఇక్కడికి తీసుక వస్తే పంటలో నాణ్యత లేదని అంటున్నాడని దీంతో తాను తెచ్చిన పంటను మరలా వెనకకు తిరిగి తీసుకెళ్లామని చెప్పడంతో వాపోయారు. అయితే మార్కెట్‌లో ఒకరిద్దరికి మంచి ధర ఇచ్చి అదే ధర మార్కెట్‌కు వచ్చే రైతులందరికి లభిస్తుందని బూచిగా చూపిస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ మార్కెట్‌లో కమిటీ లేకపోవడం అధికారులు కార్యాలానికే పరిమితం అయ్యారని తమ గోడు వినే వారేలేరని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు వెంటనే స్పందించి రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఆయిల్ ఫామ్ సాగుతో అధిక ఆదాయం పొందవచ్చు

తుంగతుర్తి, మార్చి 9 (మనం న్యూస్): తుంగతుర్తి మండల పరిధిలో గురువారం ఉద్యాన అధికారి వి.ప్రవంతి నెమురుగొమ్ముల సురేందర్‌రావు తోటలో అయిల్ పామ్ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎకరానికి 10టన్నుల గెలలు దిగుబడి వస్తుందని నాటిని నాలుగవ సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభమవుతుందని తెలిపారు. అయిల్‌ఫామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం డ్రిప్పుకి, ఎరువులకి అంతర పంటలకు రాయితీలు ఇస్తుందని ఎస్సీ, ఎస్టీ రైతులకు 100శాతం బీసీ సన్న చిన్నకారు రైతులకు 90శాతం ఇతర కేటగిరి రైతులకు 80శాతం రాయితీ కలదు. ఎరువులు మరియు అంతర పంటల యాజమాన్యనికి ఒక ఎకరానికి 4200చొప్పున మొదటి నాలుగు సంవత్సరాలు రాయితీ ఇవ్వబడుతుందన్నారు. ఆసక్తి గల రైతులు ధరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో రైతులు నెమురగొమ్ముల సురేందర్‌రావు, నిర్మల లాక్యానాయక్, డ్రిప్ ఇరిగేషన్ ప్రతినిధి సైదులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్
గద్వాల-కల్వకుర్తి

తిరుమలగిరి మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం

తిరుమలగిరి, మార్చి 9 (మనం న్యూస్): తిరుమలగిరి మున్సిపాలిటి 2023-24 సంవత్సరమునకు బడ్జెట్ మరియు సాధారణ సమావేశం మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజినిరాజశేఖర్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈసందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ మాట్లాడుతూ పురపాలక సంఘానికి పనుల రూపంలో 120.3లక్షల ఆదాయం వచ్చిందని, నల్లాల బిల్లులు 45.85లక్షలు, అద్దెలకు వచ్చిన ఆదాయం 28.36లక్షలు ఇతర రూపంలో మొత్తం 263.16 లక్షలు ఆదాయం వచ్చిందని చెప్పారు. అందులో సిబ్బంది జీతాలకు హరితనిధి, పారిశుద్ధ్యం ఇతర అవసరాలకు గాను 263.26లక్షలు వ్యవయానికి తీర్మానాలు చేసనిట్లు తెలిపారు. వచ్చిన నిధులు 15.38శక్షలు వివిధ అవసరాలకు ఆనిధులను ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్, వైస్ చైర్మన్ ఎస్. రఘునందన్‌రెడ్డి, కౌన్సలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. అకౌంటెంట్ దనుంజయ బడ్జెట్లో చదివి వినిపించగా సభ్యులందరూ ఆమోదించారు.

విద్యార్థులు సీపీఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

సూర్యాపేట, మార్చి 9 (మనం న్యూస్): విద్యార్థులు సిపిఆర్ విధానంపై అవగాహన కలిగి ఉండాలని గాయత్రీ నర్సింగ్ అధినేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఊర రాంమ్మూర్తియాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీసాయిత్రివేణి డిగ్రి, పీజీ కళాశాలలో గాయత్రి నర్సింగ్‌హోమ్ ఆస్పుత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు సిపిఆర్ విధానంపై అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈవిద్యార్థులనుద్దేశించి వారు మాట్లాడుతూ మనిషి ఆకస్మాత్తుగా గుండెపోటుకు గురైనప్పుడు 6నిమిషాల లోపల ఆక్సిజన్‌ను మొదడుకు చేరవేయడం కోసం సిపిఆర్‌ను 30సార్లు చేయాలని అన్నారు. ఆనంతరం మనిషి నమోన బొమ్మతో సిపిఆర్ చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పెసర జనార్ధన్‌రెడ్డి, ప్రిన్సిపల్ తన్నీరు ఉపేందర్, డాక్టర్ రమేష్‌నాయక్, విద్యార్థి బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు వీరబోయిన లింగయ్యయాదవ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

జాజిరెడ్డిగూడెం, మార్చి 9 (మనం న్యూస్): ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అంజిరెడ్డి అన్నారు. గురువారం ఏటూరు నాగారం నుండి హైదరాబాద్‌కు అక్రమంగా లారీలో ఇసుక తరలిస్తుండగా అర్వపల్లి వద్ద మైనింగ్ సిబ్బంది చెక్‌చేయగా సరైన పత్రాలు లేకపోవడంతో మాకు ఫిర్యాదు చేయడం జరిగిందని దీనిపై అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

అమరుల త్యాగాలు వృథా కావు

జాజిరెడ్డిగూడెం, మార్చి 9 (మనం న్యూస్): అమరుల త్యాగాలు వృదా కావని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం భవనం నిర్మాణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో మంది మహనీయులు తుంగతుర్తి ప్రాంతంలో భూమి భుక్తి కోసం వెట్టిచాకిరి నుండి విముర్తి చేయుట కోసం ప్రాణాలు త్యాగం చేసి ఇక్కడ ఉన్న అణగారిన వర్గాలను చైతన్యం పరిచి రజాకార్లకు జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం గావించారు. ఈదేశంలో ఉన్న మేధావులు, కవులు ఉద్యమకారులు నిజమైన సిద్ధాంతంగా ఉన్న కమ్యూనిస్టును కాపాడుకుంటేనే ఈదేశ మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. మొదట స్థానిక ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్య యాదవ్ నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి రావు, చెరుకు యాకలక్ష్మి పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస వజ్జ శ్రీను, ఉప్పలయ్య, అబ్బులు, వెంకన్న, అవిలయ్య, వినయ్, ఎల్లయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

చిన్ననాటి మిత్రుల ఆర్థిక సాయం

జాజిరెడ్డిగూడెం, మార్చి 9 (మనం న్యూస్): జాజిరెడ్డిగూడెం మండలం కోడూరు గ్రామానికి చెందిన తమ చిన్ననాటి మిత్రుడు దేశగాని శ్రీనివాస్‌గౌడ్ ఇటీవల ఆకాల మరణం చెందడంతో వారి కుటుంబానికి తమ వంతు సాయంగా ఎస్ఎస్‌సీ 2002బ్యాచ్ వారు రూ. 20000/- నగదును తమ మిత్రుడికి కుటుంబానికి అందజేశారు. ఈకార్యక్రమంలో కరుణాకర్, జంపన్న, వెంకన్న, మహేష్, సూర్యం, ఉపేందర్, నర్సింహాచారి, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

శుచి, శుభ్రత పాటించి ప్రజలకు చేరువకండి

- ఫేమస్ బేకరీని ప్రారంభించిన వైరా ఎమ్మెల్యే రాములునాయక్

వైరా, మార్చి 9, (మనం న్యూస్): శుచి, శుభ్రత పాటించి నాణ్యమైన తిను బండారాలను అందించి వైరా ప్రజానీకానికి చేరు అవ్వాలని వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ సూచించారు. మున్సిపాలిటీ కేంద్రమైన వైరా పాత సెంటర్ నందు కేరళ వారిచే ఏర్పాటు చేయబడిన ఫేమస్ బేకరీని వైరా శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైరా పట్టణంలో ఇంతటి చక్కటి బేకరీనీ ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచినందుకు నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, వైరా మార్కెట్ చైర్మన్ బీడీ కే రత్నం, బేకరీ యాజమాన్యం, వైరా ఏసిపి రెహమాన్, పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, సీఐ సురేష్,సీనియర్ నాయకులు అండ్ కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు ,సీనియర్ నాయకులు అండ్ కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య, పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మాటపోతుల సురేష్,జిల్లా నాయకులు పసుపులేటి మోహన్రావు, మచ్చా బుజ్జి, సీనియర్ నాయకులు మాజీ లయన్స్ క్లబ్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, వైరా ఎస్సై వీరప్రసాద్,

దేవస్థానం చైర్మన్లు ఎనగంటి కృష్ణ ,మిట్టపల్లి సత్యంబాబు, పట్టణ మహిళా అధ్యక్షురాలు బానోతు సక్కుబాయి, పట్టణ నాయకులు సూర్యదేవర శ్రీధర్, ఎదునూరి శ్రీనివాసరావు, మణిదీప్, దాసరి శ్రీను, కంచర్ల నాగేశ్వరరావు, రమేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన వైరా ఎమ్మెల్యే

వైరా ఎమ్మెల్యే వ్యక్తిగత సలహాదారుడు నరేష్ కుమారుడి అక్షరాభ్యాసం

కార్యక్రమానికి వైరా ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ హాజరయ్యారు ..శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము నందు జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే తన సతీమణితో కలిసి హాజరై చిన్నారిని ఆశీర్వదించి దీవించారు.. ముందుగా ఎమ్మెల్యే దంపతులు షిరిడి సాయిబాబాని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, వైరా మార్కెట్ చైర్మన్ బీడీ కే రత్నం, వైరా పట్టణ అధ్యక్షులు మద్దెల రవి , వైరా పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మోటాపోతుల సురేష్,మణిదీప్, దాసరి శ్రీను, పి ఎ లక్ష్మణ్, రమేష్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను పరిశీలించిన ఎంపీపీ రేగా కాళిక

- నాణ్యమైన విద్య అందించాలి
- సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు

కరకగూడెం, మార్చి 9 (మనం న్యూస్): కరకగూడెం పరిధిలోని బట్టుపల్లి పడిగాపురం ప్రభుత్వ పాఠశాలను ఎంపీపీ రేగా కాళిక ఆకస్మిక తనకి నిర్వహించారు. బట్టుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్నత పాఠశాలలో స్థానిక సర్పంచ్ తోలేం నాగేశ్వరరావు, ఎంపీడీవో శ్రీను తో కలిసి పరిశీలించారు. మోడల్ స్కూల్ గా ఎంపికైన బట్టుపల్లి ఉన్నత పాఠశాల ఆవరణం, తరగతి గదులు, అంగనవాడి పాఠశాల, ప్రైమరీ పాఠశాల పరిశీలించారు. ప్రధానోపాధ్యాయురాలు సరిత ను వివరాల అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిశుభ్రత విద్యా బోధన పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు సాయంత్రకాలంలో వారికి అందిస్తున్న అల్పాహారం వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ. పాఠశాలలో నాణ్యమైన విద్య అందించాలని పదవ తరగతి పిల్లలు 100% ఉత్తీర్ణత సాధించాలని ఆమె అన్నారు. మోడల్ స్కూల్ గా ప్రభుత్వం గుర్తించడంతో విద్యార్థుల సంఖ్య పెంచాలని. గ్రామాలలో వెళ్లి విద్యార్థులను బడికి వచ్చే విధంగా మొబలైజేషన్ చేయాలని మన కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంతో పాఠశాలలు అందంగా తీర్చిదిద్దుతున్నారని ఉపాధ్యాయులు పిల్లలను అంతే క్రమశిక్షణతో ఉన్నత విద్యలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని వారిని ప్రయోజకులు చేయాలని ఆమె అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఉన్నతాధికారులు సమయపాలనపై శ్రద్ధ పెట్టాలని కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు సమయానికి రావడం లేదని ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టేందుకు మండలంలోని అన్ని పాఠశాలలను పరిశీలించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, ఎంపీడీవో శ్రీను ప్రధానోపాధ్యాయురాలు సరిత, కార్యదర్శి శ్రీజ, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రారంభించిన ఎంపీపీ రేగా కాళిక

కరకగూడెం మండలం బట్టుపల్లి గ్రామం నందు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి కళ్ళజోళ్ల పంపిణీ చేసిన ఎంపీపీ రేగా కాళిక, సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు.ఈ సందర్భంగా ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అందత్వాన్ని నివారించేందుకు కంటి వెలుగు పథకం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదని, కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా

ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం మొదటి దశ విజయవంతమైనదని, వృద్ధుల కోసం,కంటి వెలుగు సమస్యలు ఉన్న వారికి వారి జీవితాలలో వెలుగు నింపాలని ముఖ్య ఉద్దేశంతో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం చేపట్టడం జరిగింది అన్నారు, ప్రజలు ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు, సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇప్పటి వరకు దేశంలో ఎక్కడా అమలు చేయడం లేదు అన్నారు, తెలంగాణలో అమలవుతున్న దళిత బంధు రైతు బంధు, రైతుబంధు, రైతు భీమా, మిషన్ భగీరథ, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, కెసిఆర్ కిట్టు, ఒంటరి మహిళ పెన్షన్లు వంటి పథకాలు దేశానికే ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు బైరిశెట్టి దుర్గా నరేష్,సర్పంచ్ తోలేం నాగేశ్వరావు, కార్యదర్శి, శ్రీజ,సీనియర్ నాయకులు రేగా సత్యనారాయణ,వైద్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇంపాక్ట్ ఫౌండేషన్, శ్రీ బాలాజీ ఎస్టేట్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

తిరుమలాయపాలెం, మార్చి 9 (మనం న్యూస్): తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లేపల్లి హైస్కూల్ లో ఇంపాక్ట్ ఫౌండేషన్ శ్రీ బాలాజీ ఎస్టేట్స్ వారి ఆధ్వర్యంలో జల్లేపల్లి స్కూల్ లోని విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన ఎగ్జామ్ పాడ్స్ శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి ఆధ్వర్యంలో జల్లేపల్లి వాస్తవ్యుడు,సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ సందరబోయిన పవన్ అండ్ టీమ్ మెంబెర్స్ సంస్థ తరుపున గురువారం పిల్లలకు అందజేయడం జరిగింది. అలాగే స్టడీ స్కిల్స్, టైమ్ మానేజ్మెంట్, గోల్స్,ఎగ్జామ్స్ ప్రేపరషన్ అండ్ మంచి మార్కులు సాధించుటకు, ఇంపాక్ట్ సభ్యులు ఎన్.వెనకటేశ్వర్లు మరియు ఎం.రవీందర్ పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జల్లేపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలు పెంచే ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందించ దగినవిషయమని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆయన సందరబోయిన పవన్ ని కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల.వీరభద్రం, ఈడబోయిన సైదులు, పుల్లూరి పరమేశ్వరావు, అన్నెపర్తి అశోక్ మార్కెటింగ్ మిత్రులు, గ్రామపెద్దలు మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అత్యాధునిక సదుపాయాలతో అందరికీ అందుబాటులో తల్లాడలో శ్రీశ్రీ హాస్పిటల్

- ప్రారంభించిన ఎమ్మెల్యే సండ్ర

తల్లాడ, మార్చి 9 (మనం న్యూస్): అత్యాధునికసదుపాయాలతో, ప్రజలందరికీ అందుబాటులో ఉండేందుకు అన్ని వర్గాల ప్రజలకు సేవ చేయాలన్న ఒక సదుద్దేశంతో శ్రీ శ్రీ హాస్పటల్ ప్రారంభించబడిందని ఎమ్మెల్యే వెంకట వీరయ్య అన్నారు. గురువారం తల్లాడ మండల కేంద్రంలో రాయల గోవిందరావు కాంప్లెక్స్ నందు నూతనంగా శ్రీ శ్రీ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి స్థానిక శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య హాజరై ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మండలానికి చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు అత్యాధునిక సదుపాయాలతో అన్ని విభాగాలతో కూడిన హాస్పటల్ ను ప్రారంభించి మండల ప్రజలకు ఆరోగ్యాన్ని పంచాలన్న ఆలోచనతో హాస్పటల్ ఏర్పాటుచేసిన నిర్వాహకులు నిజంగా అభినందనీయులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,

జడ్పిటిసి దిరిశాల ప్రమీల, స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు పత్రికా విలేకరులు తదితరులు పాల్గొన్నారు

మండలంలో మదన్‌లాల్ పర్యటన

- వివాహ వేడుకలకు హాజరు
- పలకరింపులతో సాగిన పర్యటన

కారేపల్లి రూరల్, మార్చి 9 (మనం న్యూస్): వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్లాల్ గురువారం కారేపల్లి మండలంలో పర్యటించారు. చర్లపల్లి, గాదెపాడు, మొట్లగూడెం, ఎర్రబోడు గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే వధువరులను ఆశీర్వదించారు. గ్రామాల్లో పర్యటిస్తూ ప్రతి ఒక్కరిని అప్యాయంగా అవ్వ బాగున్నారా అయ్యా ఎలా ఉన్నారు.. ఆరోగ్యం ఎలా ఉందంటూ పలకరింపులతో పర్యటన సాగింది. గ్రామస్తుల సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ పథకాలు అందు తున్నాయా ముఖ్యమంత్రి కేసీఆర్కు మళ్లీ మీ ఆశీర్వాదం కావాలంటూ వేడుకున్నారు. పేదలకు ఏ ప్రభుత్వం అమలు చేయని పథకా లను తీసుకవచ్చి అమలు చేస్తుందని ప్రజా ఆశీర్వాదం మరోసారి కేసీఆర్ ముఖ్య మంత్రి అవుతున్నారని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, రైతు బంధు జిల్లా సభ్యులు ఉన్నం వీరేందర్, మాజీ రైతు బంధు మండల కన్వీనర్ హన్మకొండ

రమేష్, తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు భూక్య చందు నాయక్ జడల వెంకటేశ్వర్లు, సోమందుల నాగరాజు, నాయకులు అజ్మీర నరేన్, బర్మావత్ కోటి ధరావత్ వికాస్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

11వ తారీఖున ఎస్ఎఫ్ఐ జిల్లాస్థాయి టెన్త్ టాలెంట్ టెస్ట్

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి. ప్రవీణ్

ఖమ్మం, మార్చి 9 (మనం న్యూస్): భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం నగర ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయి పట్టణ స్థాయిలో నిర్వహించినటువంటి పదో తరగతి టాలెంట్ టెస్ట్ లో జిల్లాస్థాయిలో సెలెక్ట్ అయినటువంటి విద్యార్థులకు ఈ నెల 11వ తారీఖున మధ్యాహ్నం రెండు గంటలకు మంచి కంటి హాల్లో జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్ ఉంటుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు తెలియజేశారు. మండల పట్టణ స్థాయిలో జరిగినటువంటి పరీక్షలో అత్యధికంగా ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులను సెలెక్ట్ చేసి జిల్లా స్థాయి పరీక్షను పెడుతున్నామని వ్యక్తం చేశారు .జిల్లా స్థాయిలో నిర్వహించేటువంటి పరీక్ష కూడా సెలెక్ట్ అయినటువంటి విద్యార్థులు సమయానికి హాజరై టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయవలసింది ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పర్వీన్ ఖమ్మం నగర కన్వీనర్ తరుణ్ నాయకులు షరీఫా, వీరేందర్, ఉపేందర్, సునీల్, శ్రావ్య ,సమీరా తదితరులు పాల్గొన్నారు

రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించిన ఏఎస్పీ

భద్రాచలం, మార్చి 9 (మనం న్యూస్): భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది, సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు, శాంతి భద్రత సమస్యల పట్ల సహకరించాలని కోరారు, మంచి ప్రవర్తన కలిగిన రౌడీషీట్ల ను పరిశీలించి క్లోజ్ చేయడం జరుగుతుందని తెలిపారు, ఇట్టి కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి, ఎస్ఐ మధు ప్రసాద్ పాల్గొన్నారు.

మహిళా దినోత్సవ స్ఫూర్తిని నిత్యం కొనసాగించాలి

- కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 9 (మనం ప్రతినిధి): మహిళా దినోత్సవా జరుపకోవడానికి ముఖ్య ఉద్దేశం మహిళలకు పురుషులతో సమాన హోదా పొందడమేనని న్యాయమూర్తి అన్నారు. గురువారం గౌతమ్ నగర్,పాత కొత్తగూడెం లోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగ న్యాయ అవగాహన కార్యక్రమాన్ని



నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పురాణాలలో స్త్రీకి విశిష్ట గౌరవం ఉందని, స్త్రీ సృష్టికి మూలమని మహిళలు నేడు అన్ని రంగాలలో ఉన్నతంగా రానిస్తున్నారని అన్నారు. విద్యార్థినిలు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని అత్యుత్తమ శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మంచి నడవడికను అలవర్చుకోవాలని తెలిపారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అనుబ్రోలు రాంప్రసాద్ రావు మాట్లాడుతూ మహిళలు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ అవరోధాలను అధిగమిస్తూ ముందుకు అడుగులు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లిగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వి. పురుషోత్తమరావు, డిప్యూటీ కౌన్సిల్ నిరంజన్ రావు, న్యాయవాదులు తోట మల్లేశ్వర రావు, మెండు రాజమల్లు, కాసాని రమేష్, ప్రిన్సిపల్ రాజేశ్వరి, అసిస్టెంట్ కౌన్సిల్స్ జ్యోతి విశ్వకర్మ, నాగ స్రవంతి, అనురాధ, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో కూడిన విద్య అవలంభించాలి

- పర్సా పట్టాభి రామారావు

కారేపల్లి, మార్చి 9 (మనం న్యూస్): విద్యార్థులు పట్టుదలతో కూడిన విద్య అవలంభించాలని తద్వారా తాము ఎంచుకున్న లక్ష్యాలు సులువుగా చేరుకోవచ్చని కోటమైసమ్మ ఆలయ, పర్సా అనంతరామయ్య ట్రస్టు చైర్మన్ పర్సాపట్టాభిరామారావు అన్నారు. కారేపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం జరిగిన క్రీడా, సాంస్కృతిక వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మీటకోట సింహాచలం అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టాభిరామారావు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు మంచి విద్యను అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న అధ్యాపక, అధ్యాపకేతర బృందాన్ని అభినందించారు. ఉపాధ్యాయుల తపనకు తొడు విద్యార్థులు సైతం తొడైతే ఉన్నతమైన లక్ష్యాలు సాధించవచ్చన్నారు. కళాశాలలో స్టడీ మెటీరియల్ కోసం 25వేలు అందచేయడం సంతోషంగా ఉందని, వచ్చే సంవత్సరం మరింత ఉన్నంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులతో మాట్లాడి విరాళం అందచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్పోర్ట్ బహుమతులను ప్రముఖ వ్యాపార వేత్త సురేష్బూబ్, మంజుల దంపతులు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రయోజకులు కావాలనే ఉద్దేశ్యంతో కఠినంగా వ్యవహరిస్తారని, వాటిని తప్పుగా

బావించకూడదన్నారు. వారి కలలు నిజం చేసే విధంగా కళాశాలలో విద్యార్థుల ప్రవర్తన ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ సింహాచలం మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థుల కోసం అడిగిన వెంటనే సహకరించి విరాళం అందచేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరంపర కొనసాగి ఎల్లప్పుడూ తమ కళాశాలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు జయప్రకాశ్, దుర్గా ప్రసాద్, మోహన్రావు, పార్థసారధి, యాకయ్య, బాబురావు, విజేందర్, లక్ష్మినారాయణ, రాంబాబు, వనిత, కవిత, యాకూబ్ పాషా, సుదీర్, రజని, కృష్ణవేణి, సతీష్, మల్లిక, పద్మావతి, నరసింహారావు, ప్రసాద్, ఖాసిం, వెంకటేశ్వర్లు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం కొత్తగూడెం

సింగరేణి ఆధ్వర్యంలో నోట్ బుక్స్ వితరణ

సత్తుపల్లి టౌన్, మార్చి 9 (మనం న్యూస్): మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు కొండా ప్రభుదాసు అభ్యర్థన మేరకు రాబోయే అకాడమిక్ ఇయర్ కు ముందస్తుగా కిష్టారం ఓసి పీవో నరసింహారావు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉడతనేని అప్పారావు , పానెం ఈశ్వర్ పాల్గొని అన్ని విధాల ఉనికిని కోల్పోయిన కిష్టారం గ్రామాన్ని సింగరేణి సంస్థ దత్తత తీసుకొని నాణ్యమైన విద్య , ఉపాధిని అందజేయాలని విన్నవించారు. వినతిని స్వీకరించిన పిఓ నరసింహారావు ఈ విషయంపై ఉన్నతాధికారులతో సమీక్షించి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వెల్ఫేర్ ఆఫీసర్ విజయ్ సందీప్ , అధ్యాపకులు బోళ్ళ.కుమారి, రామకృష్ణ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో ఘనంగా వీడ్కోలు

తిరుమలాయపాలెం, మార్చి 9 (మనం న్యూస్): తిరుమలాయపాలెం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం నందు బుధవారం 10వ తరగతి విద్యార్థులు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బాలికలకు వీడ్కోలు పార్టీ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ జ్యోతి రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ మద్దినేని మధు కొమ్ము శ్రీను పాఠశాల ఎస్ఓ రమా కుమారి మాట్లాడుతూ బాలికలు విధులు రాణించి ఇంటర్నెట్ పరీక్షలు బాగా రాసి ఉత్పన్నకు సాధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బాలికలు తదితరులు పాల్గొన్నారు

మన ఊరు – మనబడి పనులకు శంకుస్థాపన

ఆళ్లపల్లి, మార్చి 9 (మనం న్యూస్): మండల కేంద్రంలోని హై స్కూలు ఆవరణంలో మన ఊరు మనబడి భవనాన నిర్మాణానికి ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి, జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రైవేట్ పాఠశాలల కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా మెరుగైన విద్యను అందించాలని ఉద్దేశంతో మన ఊరు మనబడి కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు, ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రేస్ ఎల్లయ్య ఎంఈఓ కృష్ణయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం వీరన్న, ఉపాధ్యాయులు భూక్య రమేష్,టిఆర్ఎస్ నాయకులు ఎండి కయ్యం, నరెడ్ల ప్రవీణ్, కొమరం నరసింహారావు, పునెం కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు,

రేగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ఆళ్లపల్లి, మార్చి 9 (మనం న్యూస్): రేగ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి రేగ క్రికెట్ టోర్నమెంట్ గురువారం మండల కేంద్రంలో ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టేకులపల్లి సిఐ ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ కొంద్రు మంజు భార్గవి, జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, ఎస్సై రతీష్, బిఆర్ఎస్ అధ్యక్షులు పాయం నరసింహారావు, హాజరై టోర్నమెంట్ ని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు క్రీడలు శరీరక మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తాయని శరీరకంగా ఆరోగ్య సమస్యలు దరిచేరకుండా దోహద పడతాయని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు యువకుల మధ్య తత్ససంబంధాలు మెరుగుపడతాయని వారన్నారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు షేక్ బాబా, గౌరవమైన సుబ్బారావు, వేమూరి రాంబాబు, నరేడ్ల ప్రవీణ్, గోగేల ప్రేమకళ, కొమరం సతీష్, ఆదాం, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

దళితబంధుపై ఎటువంటి మార్గదర్శకాలు రాలేదు

కారేపల్లి, మార్చి 9 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దళితుల అభివృద్ధి కోసం చేపట్టిన రెండవ విడత దళిత బంధు పథకంపై ప్రభుత్వం వద్దనుండి ఎటువంటి మార్గదర్శకాలు రాలేదని సింగరేణి మండలం ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ అన్నారు. గురువారం కారేపల్లి లోని ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ దళిత బంధుపై రకరకాల కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రెండో విడత దళిత బంధు పథకం పై ఉన్న అపోహలను తొలగించేందుకు మండల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారన్నారు. దళిత బంధు పథకం అనేది ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేసే శక్తివంతమైన వ్యవస్థతో నిండి ఉందన్నారు. రెండో విడత దళిత బంధు ఇస్తామంటూ గ్రామాల్లో కొందరు దళారుల అవతారం ఎత్తి డబ్బులు దండుకుంటున్నట్టు వినిపిస్తున్నాయన్నారు. ఇటువంటి వాటిపట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. దళారుల నుంచి రక్షించేందుకు మండలంలోని గ్రామాలలో దళిత వాడలలో స్వయంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వీటి యొక్క విధి విధానాలను వివరించనున్నట్లు తెలిపారు.

మితిమీరిపోతున్న అక్రమ ఇసుక రవాణా

- రాత్రి పగలు తేడా లేకుండా మండలం మీదుగా అక్రమ ఇసుక రవాణా
- నిద్ర నటిస్తున్న అధికారులు
- పలు అనుమానాలకు తావిస్తుందన్న మండల ప్రజలు
- వందల టిప్పర్లతో ఖమ్మంకు చేరుకుంటున్న ఇసుక మాఫియా

బోనకల్, మార్చి 9 (మనం న్యూస్): ఇసుకాసురులు భరితెగిస్తున్నారు. ఇసుక బంగారం 2 ధరలలో పోటీ పడటంతో రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక దందాకు తెరలేపుతున్నారు.బోనకల్ మండల కేంద్రానికి సరిహద్దు ప్రాంతమైన ఎన్టీఆర్ క్రిష్ణ జిల్లా నుంచి అక్రమ ఇసుక రవాణా కొంతమంది రాజకీయ నాయకుల,అధికారుల అండదండలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా అడ్డు అదుపు లేకుండా కొనసాగుతుంది.ఆంధ్ర నుంచి తెలంగాణ బోర్డర్ లోకి ప్రవేశిస్తున్న అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులే నిద్ర నటిస్తున్నారు. బోనకల్ మండల కేంద్రంకి అతి దగ్గరలో గల ఎన్టీఆర్ కృష్ణాజిల్లాలోని లింగాల,మంగోల్లు ఇసుక ర్యాంపుల నుంచి ఇసుకను తరలిస్తున్న అక్రమార్కులు అడ్డు అదుపు లేకుండా రెచ్చిపోతున్నారు. పట్టపగలే పదుల సంఖ్యలో లారీలు సామర్థ్యానికి మించి అధిక బరువుతో బోనకల్ మీదుగా లారీలు వెళుతుండడంతో రోడ్డు మార్గం అంత పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి పాడవుతున్నాయి.పట్టపగలే శర వేగంతో మండల నడికేంద్రం గుండా బిందాస్ గా వెళ్తున్నారంటే వారికి ఏ స్థాయిలో అధికారుల,రాజకీయనేతల సహాయ సహకారాలు అందుతున్నాయో అర్థం చేసుకోవచ్చని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.ఎటువంటి అనుమతులు లేకుండా మండల కేంద్రం గుండా పదుల సంఖ్యలో లారీల గుండా అక్రమ ఇసుక వెళుతున్న అధికారులు నిద్ర నటిస్తుండడంతో అక్రమార్కుల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది.ఆంధ్ర నుంచి ఖమ్మానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి ఇదంతా నడుపుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.ఆ ప్రజాప్రతినిధి లారీలు ర్యాంపు లోడ్ చేసుకున్న నుంచి మొదలై తమ లారీలు గమ్యం చేరేవరకు నాలుగైదు కార్లతో సుమారు 15 మంది సభ్యులు ఇద్దరు ముగ్గురు టీముగా ఏర్పడి పలుచోట్ల రెక్కీలు నిర్వహిస్తూ తమ లారీలను గమ్యాన్ని చేర్చడానికి ఎంతటికైనా వేనకంజ వేయకుండా బరితెగించి రవాణా చేస్తున్నారు. రాత్రి పగలు మితిమీరిన వేగంతో సామర్థ్యానికి మించిన బరువుతో మండల కేంద్రం గుండా వెళ్తున్న అక్రమ ఇసుక లారీలను ఇప్పటికైనా అధికారులు ఛేదించి అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.లేనియెడల రహదారులు పూర్తిగా ధ్వంసమై ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్తానిక ప్రజలు కోరుతున్నారు.

అక్రమంగా నిల్వచేసిన 80 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

- పేద ప్రజలకు చెందాల్సిన పీడీఎస్ బియ్యం పక్కదారి
- దొడ్డు బియ్యం ఇవ్వడమే ఇందుకు కారణమని అంటున్న ప్రజలు
- ఎన్ని దాడులు నిర్వహించినా ఆగని రేషన్ దందా

బూర్గంపాడు, మార్చి 9 (మనం న్యూస్) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని పినపాక పట్టి నగర్ లో అక్రమంగా నిలువచేసిన 80 క్వింటాళ్ల పిడిఎస్ రేషన్ బియ్యం నిల్వచేసి ఉన్నాయని విశ్వసనీయ సమాచారం మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ వేణు చందర్,ఎస్సై తిరుపతి, కానిస్టేబుల్ వెంకట్ నారాయణ,విజయ్ సిబ్బందితో దాడులు నిర్వహించి పేదలకు చెందాల్సిన పిడిఎస్ రేషన్ బియ్యం పట్టుకుని సంబంధిత అధికారులకు అప్పగించారు వివరాల్లోకెళ్తే బూర్గంపాడు

మండలం అంజనాపురం గ్రామానికి చెందిన ప్రభాకర్ రావు 46 కొంతకాలంగా ప్రజల దగ్గర తక్కువ ధరకు రేషన్ బియ్యం కొని ఎక్కువ దొరకు అమ్ముకుని నయా రేషన్ దందాకి పాల్పడుతున్నాడు.రేషన్ బియ్యం నూకలుగా చేయడం కోసం ఏకంగా మిషన్ ని కొనుగోలు చేసి ప్రజల దగ్గర సేకరించిన బియ్యం మొత్తం అక్కడికి చేర్చి నూకలుగా చేసి సరిహద్దులు దాటిస్తూ లాభాలను అర్జిస్తున్నాడు. ప్రభుత్వం పేద ప్రజలకు సన్నబియ్యం అందిస్తున్నామని చెప్పి దొడ్డిబియ్యం ఇవ్వడంతో కొంతమంది ప్రజలు ఆ బియ్యం తినలేక ఇలా అమ్ముకోవడానికి సిద్ధపడుతున్నారని దీనినే అదునుగా తీసుకున్న కొంతమంది గుత్తేదారులు వ్యాపారంగా చేసుకొని రేషన్ డీలర్లతో కుమ్మక్కై ఈ దందాకు పాల్పడుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు.పట్టుకున్న పిడిఎస్ రేషన్ బియ్యం మరియు మిషిన్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన అధికారులు.

భర్తల భరతం పట్టే డూండ్

- మగ పిల్లవాడు పుడితే డూండ్ ఆడాల్సిందే
- బంజారల సంప్రదాయ వేడుక
- సంప్రదాయన్ని కొనసాగిస్తున్న సామ్యా తండా వాసులు

కారేపల్లి రూరల్, మార్చి 9 (మనం న్యూస్): భర్తలను, వరుసైన వారిని కర్రలతో బాదుతూ వారి భరతం పట్టె అరుదైన వేడుక డూండ్ బంజార గిరిజనుల సంప్రదాయ ఉత్సవం. ఈ డూండు వేడుకలో భార్యలు, మరదళ్లు, వదినల చేతిలో మగవారు ఆనందంగా దెబ్బలు తినటం ప్రత్యేకత. బంజార గిరిజనులలోని భూక్యా, లాకావత్, తేజావత్, వడిత్యా వంశస్థు కుటుంబాల్లో మగ పిల్లవాడు పుట్టితే ఆ ఏడాది జరిగే హోళీ పండుగ రెండవ రోజున ఈ డూండ్ ఉత్సవం ఆడాల్సిందే. ళీకి ముందు నుండే ఈ వేడుకకు అంకురార్పణ చేసి 9 రోజుల పాటు నిర్వహిస్తారు. ముఖ్యంగా హోళి ముందు రోజు నుండి మూడు రోజులు గ్రామంలో వేడుక సందడి ఉంటుంది. డూండ్ ఉత్సవం నిర్వహించకుంటే పిల్లవాడు పుట్టిన కుటుంబంలో ఆనర్థాలు జరుగు తాయని ఈతెగలో నమ్మకం ఉండటంతో తప్పని సరిగా ఈ ఉత్సవాన్ని మగ పిల్లవాడు పుట్టిన భూక్యా, లకావత్, తేజావత్, వడిత్యా వంశస్తులు చేస్తుంటారు. ఈ సాంప్రదాయన్ని నేటికి భాగ్యనగర్‌తండా వాసులు కొనసాగిస్తూ బం జారాల సంస్కృతిని కాపాడుతున్నారు. మూడు రోజులు జరిగే ఈ వేడుక మొదటి రోజు కామదహనంతో మొదలెడుతారు. ప్రత్యేకంగా తయారు చేసిన కాముడి 'మ్మను దహనం చేస్తారు దానిలో ఇనుపరింగులు ఉంచుతారు. తరువాత రంగు చల్లుకోని ఉత్సహంగా గడుపుతారు. మండల పరిధిలొని భాగ్యనగర్‌తండా పంచాయి తీలోని సామ్యాతండాకు చెందిన భూక్యా నాగేష్, సుజాతా దంపలుకు భూక్యా దర్శక్ జన్మించటంతొ గురువారం సాయంత్రం సామ్యాతండాలొ గిరిజనులు సాంప్రదాయం ప్రకారం ఈ డూండ్ వేడుకలను నిర్వహించారు.

డూండ్ ఆడతారు ఇలా...

బంజార గిరిజనుల కుల పెద్దలను గేరియా, గేర్ని అని పిలుస్తారు. ళీకి ముందు గేరియాలు అడవికి వెళ్ళి పచారి రకానికి చెందిన 10 అడుగుల పొడువైన దుంగ (ధ్వజ స్తంభం) ను భుజాలపై మోసుకవస్తారు. దానిని అడవి నుండి తీసుకవచ్చే సమయంలో మధ్యలో ఎక్కడ దించకుండా నీ భుజంపై.. నా భుజం అంటూ బంజార బాషలో పాటలు పాడుకుంటూ వేడుక నిర్వహించే ఇంటి కి తీసుకవస్తారు. గేరియా, గేర్నిలు నవధాన్యాలతో సంప్రదాయక పూజలు నిర్వహించి భూమిలో పాతుతారు. రెండవ రోజైన ళీ పండుగ రోజు ధ్వజస్తంభం పక్కనే రెండు చిన్న కర్రలను పాతి వాటికి పాయసం, పిండి వంటలు పంచ రకాల కల్గిన వంటలు కల్గిన గంగాలం, బిందెలను ఆ కర్రలకు కడతారు.

చితక కొట్టుడు, తిట్లు వేడులకో భాగమే

ధ్వజ స్తంభం పక్కనే ఉంచిన , గంగాళం, బిందెల చుట్టు బంజార మహిళలు కర్రలు చేబూని వాటికి మూడంచెలుగా కాపల కాస్తుంటారు. మగవారు ధైర్యం చేసి కాపల ఉన్న మహిళలను దాటుకొని గంగాళం, బిందెలను బయటకు తీసుకరావటం ఈ ఉత్సవంలో ప్రధాన ఘట్టం. బిందెలను తీసుకవచ్చే సమయంలో మహిళలు కర్ర దెబ్బలు, తిట్లు మగవారు తినాల్సిందే, చితక కొట్టిన దెబ్బతగిలిన మహిళలను ఏమి అనకూడదు. మగవారు చేతిలో కర్రలు ఉంటాయి కాని అవి మహిళల కొట్టె దెబ్బల నుండి కాపాడుకోవటానికే వాడాలి. ఇలా బిందెలను మహిళల కాపల ఉన్న ప్రాంతం నుండి బయటకు వచ్చే వరకు జరుగుతుంది. మగవారు వరుసైన వారిని ఎత్తుకోవటం వారు వీరిని కర్రలతో బాదటం అనవాయితి. బిందెలను తీసుకవచ్చిన వారు ఆ ఏడాది ధైర్యవంతుడిగా కీర్తించబడతారు. అనంతరం ఆ గంగాళం, బిందెలలోని ప్రసాదంను మగ, ఆడ అందరు కలిసి ఆరగిస్తారు. ఈ కార్యక్ర మాన్ని గేరియాలు (కులపెద్దలు) పర్యవేక్షిస్తుం టారు. మగ కుల పెద్దలను గేరియాలని, ఆడ పెద్దలను గేర్ని అని పిలుస్తారు. ఈ ఉత్సవాన్ని మూడు రోజుల పాటు నిర్వహించటం ఇక్కడి బంజారాలలో అనవాయితీ.

ఇసుక అక్రమ రవాణాలను అరికట్టేందుకు

- నూతన ఇసుక రీచ్‌ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- జిల్లా కలెక్టర్ అనుదీప్
- ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్ష

భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 9 (మనం ప్రతినిధి) : ఇసుక అక్రమ రవాణాలను అరికట్టేందుకు నూతన ఇసుక రీచ్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు . గురువారం ఐడిఓసి కార్యాలయంలో రెవిన్యూ , ఇరిగేషన్ , సర్వే , పంచాయతీరాజ్ , రహదారులు భవనాలు , అటవీ , గిరిజన ఇంజనీరింగ్ అధికారులతో భూ సేకరణ ప్రక్రియ , రెండు పడక గదుల ఇళు ఫోటో గ్రాఫికల్లి సిమిలర్ ఎంట్రీస్ , ధరణి , బృహత్ పల్లె పకృతి వనాలు , తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు , ఇసుక రీచ్లు ఏర్పాటు , మీ సేవా కేంద్రాలు , చౌకదు ణాలు నిర్వహణ , కళ్యాణ లక్ష్మి , షాది ముభారక్ , కోర్టు కేసులు తదితర అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు నూతన ఇసుక రీచ్లు ఏర్పాటుకు మైనింగ్ , భూ గర్భ జల శాఖ అధికారులు నివేదికలు అందచేయాలని చెప్పారు . నూతనంగా ఏర్పాటు చేయనున్న రీచ్లలో మన ఇసుక వాహనం ద్వారా అనుమతులు మంజూరు చేయనున్నట్లు చెప్పారు . ప్రాజెక్టులు నిర్మాణానికి అసరమైన భూ సేకరణ ప్రక్రియను సత్వరమే పూర్తి చేయాలని చెప్పారు . భూ సేకరణ ప్రక్రియ చాలా ప్రధానమైనదని , పెండింగ్ ఉంచొద్దని చెప్పారు . పెండింగ్ అంశాలపై ఆర్డీఓలు ప్రత్యేక పర్యవేక్షణ చేసి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చెప్పారు . రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాల గురించి ప్రస్తావిస్తూ మండల వారిగా చెల్లించాల్సిన నిధులపై నివేదికలు అందచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు . నిర్మాణాలు చివరి దశలో ఉన్న ఇళ్లకు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటిస్తూ లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ నిర్వహిం చాలని చెప్పారు . ఇల్లందు మున్సిపాల్టీ పరిధిలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇళ్లకు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చెప్పారు . అటవీ రెవిన్యూ భూముల సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అటవీ , రెవిన్యూ అధికారు లకు సూచించారు . ఓటరు జాబితాలో ఫోటో గ్రాఫికల్లి సిమిలర్ ఎంట్రీలున్న 5391 పరిష్కారానికి బిఎలీలు ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో క్షేత్రస్థాయి విచారణ నిర్వహించాలని , నోటీసులు జారీ తదుపరి తొలగించు విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు . ధరణి ధరఖా స్తులు పెండింగ్ లేకుండా తక్షణమే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు . కోర్టు కేసులకు సంబంధించి పెండింగ్ ఉన్న వాటికి ఈ నెలాఖరు వరకు కౌంటరు దాఖలు చేయాలని చెప్పారు . సకాలంలో కౌంటర్లు దాఖలు చేయకపోవడం వల్ల కంటెస్ట్ వరకు వస్తున్నాయని చెప్పారు . మీ సేవా కేంద్రాల నిర్వాహకులు ప్రజల మద్య మర్యాదగా ప్రవర్తించాలని , అమర్యాదగా ప్రవర్తించినా , సేవలకు అధిక రుసుములు వసూలు చేసినా నోటీసులు జారీ చేయాలని తదుపరి రద్దు చేయు విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దారులను ఆదేశించారు . చౌక దుకాణాల ద్వారా నిత్యావసరాలు తీసుకోవడానికి వేలిముద్రలు , బయోమెట్రిక్ రాని లబ్దిదారుల జాబితా తయారు చేయాలని చెప్పారు . బయోమెట్రిక్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని చెప్పారు . రేషన్ దుకాణాలకు సరఫరా చేయు నిత్యావసర వస్తువులు స్టాకు పాయింట్ నుండి సకాలంలో సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు . రేషన్ దుకాణాల నిర్వహణ తీరును పౌర సరఫరాల డిటిలు పర్యవేక్షణ చేయాలని చెప్పారు . కళ్యాణలక్ష్మి , షాది ముభారక్ పథకాలకు ఆర్థిక సాయం అందించాలని వచ్చిన దరఖాస్తుల ఆధారంగా అందుబాటులో ఉన్న నిధులను బట్టి తక్షణమే చెల్లింపులు చేయు విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓలకు సూచించారు . ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , సర్వే ఏడి కుసుమకుమారి , పంచాయతీరాజ్ ఈఈ సుధాకర్ , ర.భ. శాఖ భీమ్లా , గిరిజన సంక్షేమ శాఖ ఈఈ తానాజి , డిఆర్డీఓ అశోకచక్రవర్తి , ఆర్డిఓలు స్వర్ణలత , రత్నకళ్యాణి , అన్ని మండలాల తహసిల్దారులు తదితరులు పాల్గొన్నారు .

ఆర్మీ రిక్రూట్మెంట్‌ను యువత సద్వినియోగం చేసుకోవాలి

ఆర్మీ రిక్రూట్మెంట్ డైరెక్టర్ కిట్స్ కె దాస్

కరీంనగర్, మార్చి 9 (మనం న్యూస్): ఇండియన్ ఆర్మీలో చేరాలనుకునే ఆసక్తి ఉన్న యువతీ, యువకులు ఆర్మీ రిక్రూట్ మెంట్ ను సద్వినియోగం చేసుకోవాలని సికింద్రాబాద్ ఆర్మీ రిక్రూట్ మెంట్ డైరెక్టర్ కిట్స్ కె దాస్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత సైన్యంలో అగ్నివీర్, నర్సింగ్, వివిధ విభాగాల్లో సేవలను అందించడానికి 2023 ఇండియన్ ఆర్మీ రిక్రూట్ మెంట్ ను నిర్వహించడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. గతంలో ఆర్మీ రిక్రూట్ మెంట్ లో మొదట శారీరక పరీక్షల అనంతరం రాతపరీక్షలను నిర్వహించేవారని, ప్రస్తుతం నూతన విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. మొదటగా కామన్ ఎంట్రెన్స్ పరీక్షను ఆన్‌లైన్ ద్వారా నిర్వహిం చనున్నట్లు, ఇందులో ఉతీర్ణులైన వారికి శారీరక ధృడత్వ పరీక్షలను, ఆ తరువాత ఫిజికల్ టెస్ట్ లను నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. రాతపరీక్షా విధానాన్ని పూర్తిగా ఆన్ లైన్ ద్వారానే నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి ఉన్న యువతి యువకులు ఈ నెల 15వ తేదీలోగా ధరఖాస్తులను డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. జాయిన్ ఇండియన్ఆర్మీ.ఎన్ఐసి.ఇన్ అనే వెబ్ సైట్ ద్వారా సమర్పించాలని సూచించారు. దరఖాస్తు విధాన లో ఆధార్ కార్డ్ వివరాల నమోదు తప్పనిసరి చేయడం జరిగిందని, దాని ద్వారా రిజిస్టర్డ్ మొబైల్ నెంబరుకు ఒటిపిని పంపించం జరుగు తుందని తెలిపారు. 10వ తరగతి నుండి ఆ పై తరగతులు ఉతీర్ణులైన వారిలో 17 నుండి 21 సంవత్సరాల వయసు గల వారు అర్హులని, రిక్రూట్ మెంట్ లో 10వ తరగతి తో పాటు డిప్లొమా, ఆ పై తరగతులను పూర్తి చేసిన వారికి మరిన్ని ఎక్కువ అవకాశాలను కల్పించనున్నట్లు తెలిపారు. ఆర్మీ రిక్రూట్ మెంట్ ను హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాల్లో పరీక్ష కేంద్రాలను నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొ న్నారు. అభ్యర్థుల సందేహాల నివృత్తి చేసేందుకు హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు, ఆన్‌లైన్ కామన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ సంబంధించిన సందేహా లకు 79961 57222 కు సంప్రదించాలని సూచి ంచారు. జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ మాట్లాడుతూ యువతి, యువకులు ఆర్మీ రిక్రూట్ మెంట్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అగ్నివీర్, నర్సింగ్ మొదలగు విభాగాల్లో సేవలను అందించ డానికి ఆసక్తిని కనబరచాలని పేర్కొన్నారు.

మంత్రి గంగుల అవినీతి, అక్రమాలపై కాంగ్రెస్ ఛార్జిషీట్

కరీంనగర్ బ్యూరో, మార్చి 9 (మనం న్యూస్): కరీంనగర్‌కు చెందిన రాష్ట్ర పౌరసరఫరాలు, బిసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అవినీతి, అక్రమాలపై కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు గురువారం ఛార్జి షీటు విడుదల చేశారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేపడుతున్న హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమం సందర్భంగా గురువారం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన బహిరంగ సభకు ముందు సభా ప్రాంగణం వద్ద ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో ఛార్జిషీటును బహిర్గత పరిచారు. ఈ సందర్భంగా మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్, మాజీ రాష్ట్ర మంత్రి షబ్బీర్ అలీ, మాజీ పార్లమెంటు సభ్యులు సిరిసిల్ల రాజయ్య, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పిసిసి కార్యవర్గ సభ్యులు వైద్యుల అంజన్ కుమార్, నాయకులు సమద్ నవాబ్, ఎస్ఏ మోహసీన్, తదితరులు హాజరై గంగులపై తీవ్ర ఆరోపణలు చేశారు. మంత్రి గంగుల కమలాకర్ నియోజకవర్గంలో ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడుతున్నారని, హాజీపూర్ గ్రామంలో 14 ఎకరాల వక్ఫ్ బోర్డ్ భూమిని ఆక్రమించుకుని బినామీగా పేరుతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు. 750 కోట్ల రూపాయల పనులు ఎగవేసి హవాలా నెట్‌వర్క్ నడిపించారని, దీనిపై ఈ డి, సిబిఐ సంస్థల దాడులు కూడా జరిగాయన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో 30శాతం కమిషన్ డిమాండ్ చేస్తున్నారని, కరీంనగర్ లో ఐటీ టవర్ నిర్మాణం పేరుతో 35 కోట్ల ప్రజాధనం వృధా చేశారని, బోగస్ సిబిఐ అధికారులను సృష్టించి అనేక చట్ట విరుద్ధమైన చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బిడ్ ప్రక్రియ నిర్వహించకుండానే కెసిఆర్ అనే అక్షరాలతో సర్క్యూట్ హౌస్ ప్రాజెక్టు నిర్మించి తన అనుచరుడికి కాంట్రాక్టు ఇవ్వడం, కమిషన్ల కోసం కక్కుర్తి పడి మానేరులో అనేక చెక్ డ్యాములు నాణ్యత లేకుండా నిర్మించడం వల్ల వర్షాలకు కొట్టుకుపోయి ప్రజాధనం వృధా అయ్యిందన్నారు. ఈ విధంగా అనేక అవినీతి అక్రమాలకు పాల్పడిన కమలాకర్ కు తన పదవి కోల్పోయే రోజులు దగ్గర పడ్డాయని వ్యాఖ్యానించారు. కమలాకర్ వల్ల నష్టపోయిన వారు ఎవరైనా కాంగ్రెస్ పార్టీని ఆశ్రయించాలని, వారందరికీ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతిలో గంగుల కమలాకర్ ఓటమి ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

బీజేపీలోకి భారీ చేరికలు

రాజన్న సిరిసిల్ల, మార్చి 9 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్లకు చెందిన దాదాపు నాలుగు వందల మందికి పైగా బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అధ్వర్యంలో సిరిసిల్ల నియోజకవర్గం ముస్తాబాద్ మండలానికి చెందిన మాజీ సింగిల్ విండో చైర్మన్ కనెమేని చక్రధర్ రెడ్డి, సెస్ మాజీ డైరెక్టర్ కొక్కు దేవేందర్‌యాదవ్‌తో పాటు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లగిశెట్టి శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ , జిల్లా ఇంచార్జిమోహన్‌రెడ్డి,అడేపురవీందర్,రెడ్డబోయినగోపి పాల్గొన్నారు.

కంటి వెలుగు క్యాంపులను సందర్శించిన జిల్లా కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య

స్టేషన్ ఘన్‌పూర్, మార్చి 9, మనం న్యూస్: స్టేషన్ ఘన్పూర్ మండల కేంద్రం, కొత్తపెల్లి గ్రామంలో జరుగుతున్న కంటి వెలుగుల క్యాంపుల సరళని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని క్షేత్రస్థాయిలో ఇంకా తెలియని వారికి వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది అందరూ ప్రతి ఇంటికి వెళ్లి సమాచారం అందించి కంటి వెలుగుల వైద్య పరీక్షలలో పాల్గొనని వారి ని వెంటనే పరీక్షలు చేసుకునే విధంగా చైతన్య పరచాలని అన్నారు. కంటి వెలుగు క్యాంపులలో పరీక్షలు నిర్వహించి వెంట వెంటనే కళ్లద్దాలను పంపిణీ చేయాలని అధిక సైట్ ఉన్న వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాలని వైద్య పరీక్షలకు వచ్చే వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా కంటి వెలుగుల క్యాంపులలో అసౌకర్యాల గురించి సంబంధిత సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి మేము జారీ చేయవలసిందిగా ఇన్చార్జి డిఎంహెచ్వో డాక్టర్ సుధీర్ కుమార్ ను ఆదేశించారు. విధులలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని, ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

తొర్రూరు, మార్చి 9 (మనం న్యూస్): సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల అన్నారు.గురువారం డివిజన్ కేంద్రంలోని బంజారా నగర్ లోని అభయాంజనేయ స్వామి ఆలయంలో ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు విమల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గిరిజన మహిళలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విమల మాట్లాడుతూ....మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, స్త్రీలు ప్రతి కష్టాన్ని ధైర్యంగా ఎదుర్కుంటూ ముందుకు సాగాలని హితవు పలికారు. రానున్న రోజుల్లో మహిళలే అన్ని రంగాలలో ముందుంటారని తెలిపారు.మహిళలు తలుచుకుంటే కానిదేది లేదని, ప్రతీ మహిళ సమాజాన్ని నడిపించే శక్తిగా ఎదగాలన్నారు.ప్రతీ ఆరు నెలలకు ఒకసారి మహిళలు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. మహిళా ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు.ప్రతీ మహిళ అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి శాయశక్తుల కృషి చేయాలన్నారు. మహిళలకు 33 శాతం నుండి 50 శాతం వరకు రిజర్వేషన్ కల్పించేలా సమిష్టిగా కృషి చేయాలన్నారు. సమాజంలో ఆడ, మగ అని తారతమ్యం లేకుండా పిల్లలను పెంచాలని చెప్పారు. అక్కడక్కడ ఉన్న అసమానతలను మహిళలు అధిగమించి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. జిల్లాలో 50 శాతంకు పైగా మహిళా ప్రజాప్రతినిధులు ఉన్నారని, వారు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుని మహిళా అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. ఐక్యంగా ఉంటూ హక్కులను సాధించుకోవాలన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆరోగ్య మహిళ, న్యూట్రిషన్ కిట్తో పాటు వడ్డీలేని రుణాలను ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం గర్వకారణం అని తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్ సునీత జైసింగ్, స్థానిక మహిళలు ఝాన్సీ, రజినీ, కమలి, రాధిక, లక్ష్మి, సుజాత, బుజ్జి, పద్మ, జీజా తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద వధువు వివాహానికి పుస్తెమట్టెలు అందజేత

-పేద ప్రజలకు అండగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు

మిరుదొడ్డి, మార్చి 09, మనం న్యూస్ః నిరుపేద ప్రజలకు అండగా దుబ్బాక శాసన సభ్యులు మాధవనేని రఘునందన్ రావు నిలుస్తున్నారని మిరుదొడ్డి బీజేపి మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు అన్నారు. గురువారం మిరుదొడ్డి మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన మద్దెల అంజయ్య కుమార్తె వివాహానికి పుస్తెమట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు దేవరాజు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృషి చేస్తున్నారన్నారు. నిరుపేద కుటుంబమైన మద్దెల అంజయ్య కూతురు వివాహానికి పుస్తెమట్టెలు పంపించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వారి కుటుంబానికి అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు మల్లేశం, స్వామి, కర్ణాకర్, శేఖర్, మహేష్, అజయ్, కుమార్, సంతుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బంది వేతనాలు వెంటనే విడుదల చేయాలి

కొండపాక, మార్చి 09, మనం న్యూస్ః గ్రామపంచాయతీలలో పని చేస్తున్న సిబ్బంది పెండింగ్ వేతనాలు వెంటనే ఇప్పించాలని కోరుతూ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం తెరాసకెవి జిల్లా అధ్యక్షులు రాగల లక్ష్మణ్ మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న పంచాయతీ సిబ్బందికి వేతనాలు సైతం సరిగా అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే సిబ్బంది వేతనాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు భూపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్, ఆయా మండలాల పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

కొండపాక, మార్చి 09, మనం న్యూస్ః కుకునూరుపల్లిలోని కాచం నవీన్ అనే రైతు సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ తోటల సాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఆడ,మగ పువ్వులను గుర్తించి వాటి నివారించడం ద్వారా మొక్క ఎదుగుదల జరుగుతుందన్నారు. ఎప్పటికప్పుడు మొక్కలను పరిశీలి స్తూ జాగ్రత్తలు తీసుకున్నట్లయితే భవిష్యత్తులో అద్భుతమైన ఆదాయాన్ని పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బాబు నాయక్, ఏఓ ప్రియదర్శిని, ఏఈఓ రజిత తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

మహబూబాబాద్ టౌన్, మార్చి 9 (మనం న్యూస్): మహబూబాబాద్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్. నేడు మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబాబాద్ పట్టణం -16,మహబూబాబాద్ మండలం-16, గూడూర్ మండలం-13, నెల్లికుదుర్ మండలం - 25, మరియు కేసముద్రం మండలం - 23 మొత్తం 97 మంది బాధితులకు మంజూరైన మ్ము ఒక్క లక్షల పదకొండు వేల రూపాయల (31,11,000) చెక్కులను అందచేసారు.ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ పథకం ద్వారానే కాకుండా ఆరోగ్య శ్రీ పథకం వర్తించని వ్యాదులకు, పేదలకు ఆదుకోవడం కోసం సిఎం కెసిఆర్ లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నారని. దేశం లో ఎక్కడలేని విధంగా మన రాష్ట్రము లో ప్రజాకర్షక పథకాలను రూపకల్పన చేసిన సిఎం కెసిఆర్ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, బంగారు తెలంగాణ నిర్మాణమే ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ తెలిపారు.

యువతకు సహాయం చేయడంలో ముందుంటా

చిన్నకోడూరు, మార్చి 9, మనం న్యూస్ః యువతకు సహాయం అందించడంలో తానెప్పుడూ ముందుంటానని కల్వకుంట్ల రంగారావు ఫౌండేషన్ ఛైర్మన్ కల్వకుంట్ల వంశీధర్‌రావు తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలంలోని ఆయా గ్రామాల యువతకు క్రికెట్ కిట్‌లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేటలో నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ క్రికెట్ ట్రోఫీ సందర్భంగా యువతకు, టీమ్‌లకు క్రికెట్ కిట్‌లను పంపిణీ చేస్తున్నామన్నారు. యువత చదువులోనే కాకుండా క్రీడల్లోనూ రాణించాలని, తోటి వారికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువతకు క్రీడా వస్తువులు అందించడంలో తమ ఫౌండేషన్ ఎప్పుడూ ముందుంటుందన్నారు. తాను కూడా క్రికెటర్‌నని తన కుమారుడు కూడా క్రికెటర్ అన్నారు. ఆటలు శరీర ధారుఢ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. మండల కేంద్రంతోపాటు పెద్దకోడూరు, రామునిపట్ల, సికింద్లాపూర్, మేడిపల్లి, కస్తూరిపల్లి, విఠలాపూర్, మెట్‌పల్లి, సలేంద్రి గ్రామాల యువతకు మొత్తంగా 12 క్రికెట్ కిట్‌లను అందించారు. క్రికెట్ కిట్‌లు కావాలనుకునే యువత తనను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు శ్రీధర్,ఖదీర్, రమేష్, గ్యాదరి గిరి, కిరణ్ గౌడ్, యూసుఫ్, మహేందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

మిరుదొడ్డి, మార్చి 09, మనం న్యూస్ః ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి గజ్జెల సాయిలు, ఏఎంసి ఛైర్మన్ వల్లాల సత్యనా రాయణలు అన్నారు. గురువారం మండల పరిధిలోని చెప్యాల గ్రామంలో కంటి వెలుగు శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న నిరుపేద కుటు ంబాలకు కంటి వెలుగు కార్యక్రమం ఎంతగానో దోహదపడు తుందన్నారు. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు తమ కంటి పరీక్షలు చేయి ంచుకొని అవసరమైన వారు ఉచితంగా అద్దాలు పొందవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. గ్రామ ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకునేలా అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు, వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి యాదగిరి, ఎంపిడిఓ రాజిరెడ్డి, వైద్యాధికారి సమీనా, సిహెచ్ఓ లింగమూర్తి,తెరాస జిల్లా నాయకులు లింగం, మండల పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సిద్ధి పర్శరాములుతోపాటు గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పిల్లలకి లాభదాయకం

- తక్కువ ఖర్చుతో ఎక్కువ న్యూట్రిషన్

డోర్నకల్, మార్చి 9 (మనం న్యూస్): డోర్నకల్ మండలం కన్నెగుండ్ల గ్రామం లోని గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గర్భిణీలకు,బాలింతలకు పౌష్టికార సంబంధిత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సదస్సులో చిరుధాన్యాలతో తయారుచేసిన ఆహార పదార్థాలు, ఆకుకూరలు, కూరగాయలు ఏర్పాటుచేసి ఇందులో ఎక్కువ ప్రోటీన్స్ కలిగి ఉంటాయని వీటిని ఆహారంగా తీసుకోవాలని,తక్కువ ఖర్చుతో ఎక్కువ న్యూట్రీషియన్స్ లభిస్తాయని, పౌష్టికాహారం పిల్లలకు లాభదాయకమని పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని అంగన్వాడి సూపర్వైజర్ వెంకటలక్ష్మి అన్నారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిపిఎస్ డిపార్ట్మెంట్ వెంకన్న ,రమేష్, ఉపసర్పంచ్ గడ్డం లక్ష్మయ్య, కార్యదర్శి రమణమూర్తి,అంగన్వాడి టీచర్ రోజా, నిమ్మల కోటేశ్వరరావు,రజిత, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ, పంపిణీ కార్యక్రమం

తొర్రూరు, మార్చి 9 (మనం న్యూస్): తొర్రూర్ మండలము లోని అమ్మాపురము గ్రామము రైతు వేదిక లో తెలంగాణ రాష్ట్ర గ్రామీణ,నీటిపారుదల,పంచాయతీ రాజ్ శాఖ ల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు,డ్వాక్రా ఐకెపి ఆధ్వర్యం లో అమ్మాపురము గ్రామము మహిళ డ్వాక్రా సంఘం లోనున్న నిరుద్యోగ గృహిణి లకు నెల రోజులు శిక్షణ తో పాటు భోజన కల్పించడం జరిగింది.ఈ కుట్టు మిషన్ శిక్షణ లో వివిధ రకాల తో కటింగ్,అనేక డిజైన్ లతో కుట్టడం నిర్పించడం జరిగింది. దీని ద్వార ప్రతి మహిళ ఉపాధి తో పాటు వారి లో ఆర్థిక అభివృద్ధి జరుగుతుంది.శిక్షణ లో చివరి రోజైన ఈ రోజు 50 మంది మహిళ లకు ఉచిత కుట్టు మిషన్ లు అమ్మాపురము రైతు వేదిక లో పంపిణి,చేయడం,జరిగింది.శిక్షణ,మిషన్ లు తీసుకున్న మహిళ లు సంతోషముని వ్యక్త ఫర్చడం జరిగింది.కార్యక్రమం లో అధికారులు,గ్రామ ప్రజా ప్రతినిధులు,,గ్రామస్తులు,మహిళ సంఘ అధికారులు,మహిళ సంఘము లో గల మహిళ లు తదితరులు పాల్గొన్నారు.

విద్యా సదస్సును విజయవంతం చేయాలి

పెద్దవంగర, మార్చి 9 (మనం న్యూస్) : ఉపాధ్యాయుల సంక్షేమం, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కోసం ఈనెల 11న విద్యా సదస్సు ను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య పిలుపునిచ్చారు, గురువారం రోజున మండల కేంద్రం ఎమ్మార్సీ భవనంలో మండలాధ్యక్షులు చిక్కాల సతీష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న సోమారపు ఐలయ్య మాట్లాడుతూ టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో పెద్దనాగారం స్టేజి వద్ద కేకేఎస్ గార్డెన్ లో నిర్వహించే విద్యా సదస్సుకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలని కోరారు, ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షులు చిక్కాల సతీష్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై మరియు పాఠశాల అభివృద్ధి పరిరక్షణ కోసం టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు చేస్తున్నామని తెలియజేశారు, ఈ సదస్సులో రాజకీయ ఆర్థిక విధానాలు, భారతదేశ భవిష్యత్తు అనే అంశంపై వేణుగోపాల్ వీక్షణం పత్రిక సంపాదకులు మరియు భారతీయ విద్యా విధానంప్రస్తుత ధోరణులు అనే అంశంపై సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ ప్రసంగం ఉంటుందని తెలిపారు, ఈ సదస్సుకు ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, విద్యావేత్తలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విద్యా సదస్సును విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవేందర్, సురేష్, ప్రతాప్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, మురళి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

తొర్రూరు, మార్చి 9 (మనం న్యూస్) : మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తొర్రూర్ ఆర్డీవో ఎల్ రమేష్ బాబు అన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా తొర్రూరు మండలంలోని ఎంపీడీవో,తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను తాసిల్దార్ నాగేంద్రప్రసాద్, ఎంపీడీవో సింగారపు కుమార్ లతో కలిసి ఎంపీడీవో సమావేశం మందిరంలో శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ స్త్రీ లేకపోతే జననం లేదు,స్త్రీ లేకపోతే గమనం లేదు,స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు, స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు , అన్ని మూలాలకు స్త్రీ ఏ ప్రధానమని ఆయన అన్నారు. మహిళలు విద్య ఉద్యోగ ఉపాధ్యాయ రంగాలలో అభివృద్ధి చెందినప్పుడు మాత్రమే దేశాభివృద్ధి జరు గుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ డిప్యూటీ తహసి ల్దార్ శ్రీలత, ఎంపీడీవో కార్యాలయ టైపిస్టు లక్ష్మి, పంచాయతీ కార్యద ర్శులు శ్రావణి, శోభ, చిత్రాంజలి,ఫీల్ అసిస్టెంట్లు రజిత,పద్మ,ఉమా, సరిత, యాకమ్మ వీఆర్ఏలు నర్మదా, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన

- పాల్గొన్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ టౌన్, మార్చి 9 (మనం న్యూస్): ఇనుగుర్తి మండలం గ్రామంలో జరిగిన శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన... మహబూబాబాద్ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్. అనంతరం ఇనుగుర్తి గ్రామానికి చెందిన జి.మహేందర్ మృతి చెందగా విషయం తెలుసుకుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వద్దిరాజు కిషన్ , జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, ఎంపిటిసిలు, సర్పంచులు, మండల గ్రామ భారాస నాయకులు మరియు తదితరులు ఉన్నారు

అందరికీ అండగా నిలుస్తా

దౌల్తాబాద్, మార్చి 9, మనం న్యూస్: ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా ఆదుకునేందుకు, బాధలో ఉన్న వారి కష్టాలు తొలగించేందుకు తాను ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షాన నిలుస్తానని దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి అన్నారు. దౌల్తాబాద్ మండలంలో ఆయా కారణాలతో మరణించిన వివిధ గ్రామాలకు చెందిన వారి కుటుంబాలను గురువారం రోజున ఆయన పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మండల

పరిధిలోని కోనాపూర్ గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన సూరంపల్లి అశోక్, పంచమి కిష్టయ్య, హేమలత భర్త మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాలను మామిడి మోహన్‌రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా కోనాపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే యువకుడు, శేర్‌పల్లి బందారం గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే యువకుడు గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చి ఆర్థిక సాయ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్యపడవద్దని, అన్నింటికీ తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా వారిని ఆదుకునేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. ఆయన వెంట సర్పంచ్ స్వామి, ఉప సర్పంచ్ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ బాల్‌సర్సు, గ్రామ కమిటీ అధ్యక్షులు స్వామి, ప్రభాకర్, స్వామి, యాదగౌడ్, స్వామి, మైపాల్, రాజు, శ్రీను, ఆత్మ కమిటీ డైరెక్టర్ మురళి, రాయపోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చారి, తెరాస పార్టీ నాయకులు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

చేపల వ్యాపారంలోకి ఎంఎస్ ధోని

రాంచీ: మహేంద్ర సింగ్ ధోని గురించి ప్రత్యేకమైన పరిచయం అవసరం లేని పేరు.. క్రికెట్ చూసే వారికి మాత్రమే కాదు.. క్రికెట్ చూడని వారికి కూడా మహేంద్ర సింగ్ ధోని తెలుసు. కెప్టెన్‌గా భారత జట్టుకు అనేక ఐసీసీ ట్రోఫీలు అందజేసిన మహి.. ఇంటర్నేషనల్ క్రికెట్‌కు గుడ్ బై ప్రకటించిన తర్వాత.. వ్యవసాయంపై దృష్టి పెట్టారు. తమ పొలంలో పుచ్చకాయ, జామ, స్ట్రాబెర్రీ, కీరచ ఆవాలు, క్యాబేజీ, క్యాప్సికమ్, అల్లం వంటి పంటలు పండిస్తున్నాడు. అంతేకాదు కడక్ నాథ్ కోళ్లను కూడా పెంచుతున్నాడు. ట్రైం దొరికనప్పుడుల్లా ఎంఎస్ ధోని తన వ్యవసాయ క్షేత్రంలోనే గడుపుతు న్నాడు. మహేంద్ర సింగ్ ధోని తన వ్యవసాయ క్షేత్రంలోనే సొంతంగా ట్రాక్టర్‌తో పొలం దున్నుతున్న ఫోటోలు గతంలో వైరల్ అయ్యాయి. ఇప్పుడు చేపల సాగుపైనా మిస్టర్ కూల్ దృష్టి పెట్టారు. రాంచీలోని ధోని ఫామ్ హౌస్ సాంబోలో ఇప్పుడు చేపలు కూడా సాగవుతున్నాయి. చేపల పెంపకం కోసం అక్కడ రెండు చెరువులను తవ్వారు. అందులో ఏడు నెలల క్రితమే చేప పిల్లలను వదిలిపెట్టారు. ఒక చెరువులో 5 వేలు.. మరో చెరువులో 3 వేలు.. మొత్తం రెండు చెరువులను కలిపి ఎనిమిది వేల చేప పిల్లలను పెంచుతున్నారు. చేపల చెరువుల పర్యవేక్షణ బాధ్యతను ప్రత్యేక బృందానికి అప్పగించారు. ఈ చేపలకు ఉదయం, సాయంత్రం మేత వేస్తారు.రెండు చెరువుల్లో రోహు, కట్ల, తెలాపియా రకాల చేపలను మిస్టర్ కూల్ మహేంద్ర సింగ్ ధోని పెంచుతున్నారు. ఇప్పుడవి పెరిగి పెద్దవయ్యాయి. 500గ్రా. కిలోల నుంచి కిలోన్నర వరకు బరువు పెరిగాయి. ఎంఎస్ ధోని వ్యవసాయ సలహాదారు రోషన్ కుమార్ ఈ వివరాలు వెల్లడించారు. మహికి నాన్ వెజ్ ఫుడ్ అంటే చాలా ఇష్టమని చెప్పారు. దేశీ చికెన్‌తో పాటు ఫిష్ ఐటమ్స్ తినడానికి ఇష్టపడతాడని రోషన్ తెలిపారు. మహేంద్ర సింగ్ ధోని భార్య సాక్షి కూడా ఈ రెండు చెరువులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఫామ్ హౌస్ లో కూరగాయాల సాగు, చేప పెంపకం తదితర విషయాలపై తరచూ సిబ్బంది నుంచి సాక్షి సింగ్ వివరాలు సేకరిస్తారని వెల్లడించారు. ఎంఎస్ ధోనికి వీలు చిక్కినప్పుడల్లా వ్యవసాయ క్షేత్రంలో కలిగయ తిరుగుతూ పంటలతో పాటు కడక్ కోళ్ల ఫారమ్, చేపల చెరువులను పరిశీలిస్తున్నాడు. ప్రస్తుతం వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాధిస్తున్న ఎంఎస్ ధోని.. త్వరలోనే మళ్లీ గ్రౌండ్ లోకి అడుగుపెట్టబోతున్నారు. మార్చి 31 నుంచి ఐపీఎల్ టోర్నీ ప్రారంభం కానుంది. ఎప్పటిలానే ఈసారి కూడా చెన్నై జట్టుకు ఎంఎస్ ధోని కెప్టెన్ గా వ్యవహరించబోతున్నారు. ఆయనకు ఇదే ఆఖరి ఐపీఎస్ సీజన్ అని.. ఆ తర్వాత ఐపీఎల్ కు కూడా రిటైర్మెంట్ ప్రకటించవచ్చని టాక్ వినిపిస్తుంది.

ఇంగ్లండ్‌ను చావుదెబ్బ కొట్టిన బంగ్లా..

తొలి టి20లో ఘన విజయం

న్యూఢిల్లీ: టీ20 క్రికెట్ ఛాంపియన్ ఇంగ్లండ్ జట్టుకు బంగ్లాదేశ్ గట్టి షాక్ ఇచ్చింది. గురువారం జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 51 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడిన నజ్ముల్ హొసెన్ షాంటోకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. వన్డే సిరీస్‌ను ఓడిపోయామన్న బాధను మనసులో పెట్టుకున్న బంగ్లా ఇంగ్లండ్‌ను తొలి టీ20లో ఓడించి చావుదెబ్బ కొట్టింది. ఈ విజయంతో బంగ్లాదేశ్ మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. మ్యాచ్ విషయానికి వస్తే.. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. కెప్టెన్ జాస్ బట్లర్(42 బంతుల్లో 67, 4 ఫోర్లు, 4 సిక్సర్లు), ఫిలిప్ సాల్ట్(35 బంతుల్లో 38) మినహా మిగతావారు పెద్దగా రాణించలేకపోయారు. బంగ్లా బౌలర్లలో హసన్ మహ్ముద్ రెండు వికెట్లు తీయగా.. షకీబ్, నసూమ్, తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్లు తలా ఒక వికెట్ తీశారు.అనంతరం బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 18 ఓవర్లలో లక్ష్యాన్ని అందుకుంది. నజ్ముల్ హొసెన్ షాంటో(30 బంతుల్లో 51, 8 ఫోర్లు) హాఫ్ సెంచరీ చేయగా.. తౌహిద్ హృదోయ్ 24 పరుగులు చేశాడు. చివర్లో కెప్టెన్ షకీబ్ అల్ హసన్ (24 బంతుల్లో 34 నాటౌట్), అఫిఫ్ హొసెన్ (13 బంతుల్లో 15 నాటౌట్) జట్టున విజయతీరాలకు చేర్చారు. ఇరుజట్ల మధ్య రెండో టి20 మ్యాచ్ ఆదివారం(మార్చి 12న) ఢాకా వేదికగా జరగనుంది.

డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరేదెవరు.. ?

న్యూఢిల్లీ: న్యూజిలాండ్‌లో న్యూజిలాండ్ జట్టును ఓడించే సత్తా శ్రీలంకకు లేదని మాజీ క్రికెటర్ సంజయ్ ముంజ్రేకర్ అన్నారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ కోసం ఇండియా, శ్రీలంక మధ్య పోటీ నెలకొన్న నేపథ్యంలో సంజయ్ ముంజ్రేకర్ ఈ విధంగా రియాక్ట్ అయ్యారు. ఆస్ట్రేలియాతో అహ్మదాబాద్‌లో జరుగుతున్న నాలుగో టెస్ట్‌లో గెలిస్తే ఇండియా నేరుగా ఫైనల్ వెళ్తుందని ఆయన జోస్యం చెప్పారు. లేదంటే శ్రీలంక, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ ఫలితంపై ఆధారపడాల్సి ఉంటుందన్నారు. ఒక వేళ ఇండియా ఓడిపోయిన.. మ్యాచ్ డ్రా చేసుకుంటే.. అటు న్యూజిలాండ్‌పై శ్రీలంక 2-0తో గెలిస్తే భారత్‌ను వెనక్కి నెట్టి లంకేయులు డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకుంటారు. అయితే ఈ రెండు మ్యాచ్‌లు ఇవాళ స్టార్ట్ అయ్యాయి. తొలి రోజే శ్రీలంక 6 వికెట్లు కోల్పోయి 305 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా-భారత్ నాలుగో టెస్ట్ మ్యాచ్ సందర్భంగా మాజీ క్రికెటర్ సంజయ్ ముంజ్రేకర్ శ్రీలంక జట్టుపై కామెంట్స్ చేశారు. న్యూజిలాండ్ ను వాళ్ల స్వదేశంలో ఓడించే సత్తా లేదన్నారు. ఆసీస్-భారత్ చివరి టెస్ట్ అద్భుతంగా ప్రారంభమైందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్టేడియంలో ఈ మ్యాచ్ జరుగుతుందని ముంజ్రేకర్ పేర్కొన్నారు. వరల్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ కు చేరువలో ఇండియా ఉందని కామెంట్స్ చేశారు. తప్పకుండా ఇండియానే డబ్ల్యూటీసీ ఫైనల్ కు వెళ్తుందని ముంజ్రేకర్ అన్నారు.ఇండియా ఇప్పటికే ఫైనల్ చేరిందని దాన్ని తాను నమ్ముతున్నాను.. కానీ అధికారికంగా వెళ్లాల్సి ఉంది అని సంజయ్ ముంజ్రేకర్ పేర్కొన్నారు. అంతేకాకుండా ఈ సిరీస్ విజేత కేడా తేలాల్సి ఉందన్నారు. ఇండోర్ లో ఆస్ట్రేలియా బలంగా పుంజుకుంది.. భారత్-ఆస్ట్రేలియా మ్యాచ్ కు ఇరు దేశాల ప్రధానులు రావడంతో ఈ టెస్ట్ మ్యాచ్ కు మరింత క్రేజ్ పెరిగింది. అయితే ఈ చివరి టెస్టులోనూ ఆసీస్ బ్యాటర్లు మెరుగ్గా ఆడుతున్నారు. టాస్ గెలిచిన కంగారులు బ్యాటింగ్ ఎంచుకున్నారు. ఫస్ట్ సెషన్స్ లో భారత్ హవా నడిచిన తరువాత రెండో సెషన్ లో ఇండియాకు ఒక్క వికెట్ ఇవ్వకుండా ఆసీస్ బ్యాటర్లు జాగ్రత్త పడ్డారు. దీంతో రెండో సెషన్ లో కంగారుల జట్టే పై చేయి సాధించింది.

టోర్నీ నుంచి మూనీ ఔట్..

గుజరాత్ జెయింట్స్ కెప్టెన్‌గా స్నేహ్ రాణా

న్యూఢిల్లీ: మహిళల ప్రీమియర్ లీగ్‌లో తమ మూడో మ్యాచ్‌లో విజయంతో పరుగుల ఖాతా తెరిచిన గుజరాత్ జెయింట్స్‌కు ఎదురు దెబ్బ తగిలింది. ఆ జట్టు రెగ్యులర్ సారథి బెత్ మూనీ గాయం కారణంగా టోర్నీకి దూరం కానుంది. దీంతో ఆమె స్థానంలో టీమ్‌ఇండియా స్టార్ బౌలర్ స్నేహ్ రాణాకు సారథ్య బాధ్యతలను గుజరాత్ జెయింట్స్ మేనేజ్మెంట్ అప్పగించింది. బుధవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్లోనూ బెత్ మూనీ ఆడలేదు. ఆ మ్యాచ్కు రాణానే కెప్టెన్‌గా వ్యవహరించింది. ముంబయి ఇండియన్స్‌తో జరిగిన తొలి మ్యాచ్లోనే మడమ కండరాలు పట్టేయడంతో బెత్ మూనీ ఇబ్బంది పడింది. వైద్య పరీక్షల అనంతరం ఆమె కనీసం ఆరు వారాలపాటు విశ్రాంతి తీసుకోనుంది. ఈ క్రమంలో మూనీ ప్రత్యేకంగా ప్రకటన విడుదల చేసింది. ''తొలి డబ్ల్యూపీఎల్లో ఆడేందుకు ఎంతో ఉత్సాహంతో ఎదురు చూశా. అదానీ గుజరాత్ జెయింట్స్తో ఆ కల తీరింది. అయితే, దురదృష్టవశాత్తూ గాయపడ్డా. క్రీడాకారుల జీవితంలో గాయాలు సర్వసాధారణం. ఈ సీజన్లోని మిగతా మ్యాచ్లను మిస్ అవుతున్నా. అయితే తప్పకుండా మరింత శక్తివంతంగా తిరిగి వస్తా'' అని మూనీ తెలిపింది. ఆమె స్థానంలో దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్ లారా వాల్వార్డ్కు అవకాశం లభించింది. గుజరాత్ జెయింట్స్కు స్నేహ్ రాణా కెప్టెన్గా బాధ్యతలు చేపడుతుండగా.. వైస్ కెప్టెన్ ఆష్లే గార్డెనర్ను మేనేజ్మెంట్ నియమించింది.

తొలి రోజు ఆసీస్ దూకుడు..

సెంచరీతో చెలరేగిన ఖవాజా

4 వికెట్ల నష్టానికి 255 పరుగులు

అహ్మదాబాద్: భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న నాలుగో టెస్ట్‌ను ఆసీస్ టీం ఘనంగా ఆరంభించింది. టాస్ గెలిచిన ఆస్ట్రేలియా కెప్టెన్ స్టీవ్ స్మిత్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. కెప్టెన్ నమ్మకాన్ని నిలబెడుతూ ఆస్ట్రేలియా బ్యాటర్లు చెలరేగారు. ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా 251 బంతుల్లో (104 పరుగులు, 15 ఫోర్లు) సెంచరీ బాదాడు. కెమరూన్ గ్రీన్ 64 బంతుల్లో 49 పరుగులు చేశాడు. దాంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి 90 ఓవర్లలో ఆసీస్ జట్టు 255 పరుగులు చేసింది. కెప్టెన్ స్టీవ్ స్మిత్ (38), ట్రావిస్ హెడ్ (32) ఫర్వాలేదనిపించారు. భారత బౌలర్లలో షమీ రెండు వికెట్లు తీసుకున్నాడు. అశ్విన్, జడేజాలకు చెరో వికెట్ లభించింది. టాస్ నెగ్గిన ఆస్ట్రేలియా కెప్టెన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. క్రీజులోకి వచ్చిన ట్రావిస్ హెడ్, ఉస్మాన్ ఖవాజా ఆరంభం నుంచే పరుగులు సాధించడం మొదలు పెట్టారు. గత మూడు టెస్టులకు విభిన్నంగా నాలుగో టెస్టులో పిచ్ ఉంది. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండటంతో ఆస్ట్రేలియా బ్యాటర్లు పోర్లతో విరుచుపడ్డారు. హెడ్ అవుటైన కాసేపటికే లబుషేన్‌ను జడేజా పెవిలియన్‌కు పంపించాడు. అనంతరం మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డ స్మిత్, ఖవాజా లంచ్ బ్రేక్‌కు వెళ్లారు.లంచ్ తర్వాత ఖవాజా, స్మిత్‌లు స్లోగా బ్యాటింగ్ చేస్తూ భారత బౌలర్ల సహనానికి పరీక్ష పెట్టారు. ముఖ్యంగా స్మిత్ 28 స్ట్రయిక్ రేట్‌తో పరుగులు చేశాడు. భారత బౌలర్లకు వికెట్ తీసే అవకాశాన్ని ఏమాత్రం ఇవ్వలే దు. దాంతో రెండో సెషన్‌లో భారత జట్టు ఒక్క వికెట్ కూడా తీయలేకపో యింది. అయితే మూడో సెషన్‌లో భారత్‌కు రెండు వికెట్లు దక్కాయి. జడేజా బౌలింగ్‌లో స్మిత్ వికెట్ల మీదుగా ఆడుకోగా.. కాసేపటికే హ్యాండ్స్ కాంబ్(17)ను మహ్మద్ షమీ క్లీన్ బౌల్ చేశాడు. వెంటవెంటనే రెండు వికెట్లు పడటంతో ఆస్ట్రేలియా శిబిరంలో ఆందోళన నెలకొంది. 81వ ఓవర్ వరకు కూడా భారత బౌలర్లు ఆసీస్‌ను ఒత్తిడిలోకి నెట్టేందుకు బౌలింగ్ చేశారు.కానీ, 81వ ఓవర్ అనంతరం భారత కెప్టెన్ రోహిత్ శర్మ కొత్త బందిని తీసుకున్నాడు. ఇక్కడ నుంచి మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. అప్పటి వరకు ఇబ్బంది పడ్డ ఖవా జా, గ్రీన్‌లు ఒక్కసారిగా రెచ్చిపోయారు. ముఖ్యంగా కెమరూన్ గ్రీన్ ఫోర్లతో విరుచుకుడ్డారు. చివరి తొమ్మిది ఓవర్లలో ఆస్ట్రేలియా ఓవరకు 7 పరుగుల కంటే ఎక్కువ రన్స్ సాధించింది. ఈ క్రమంలో ఆఖరి ఓవర్లో ఖవాజా సెంచరీ పూర్తి చేసుకున్నాడు. భారత్‌లో ఉస్మాన్ ఖవాజాకు ఇదే తొలి సెంచరీ కావడం విశేషం.

సచిన్ క్లబ్‌లో చేరిన విరాట్ కోహ్లీ

న్యూఢిల్లీ: భారత్-ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న నాలుగు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో చివరి మ్యాచ్ అహ్మదాబాద్‌లో జరుగుతోంది. టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీకి ఈ మ్యాచ్ చాలా ప్రత్యేకం. భారత గడ్డపై కోహ్లీకి ఇది 50వ టెస్టు మ్యాచ్. ఈ ఘనత సాధించిన 13వ ఆటగాడిగా కూడా నిలిచాడు. భారత జట్టు తమ గడ్డపై 50 టెస్టు మ్యాచ్లు ఆడడం పెద్ద విషయం. ఇప్పటి వరకు 12 మంది భారత ఆటగాళ్లు అలాంటి ఘనత సాధించారు. అందులో గ్రేట్ బ్యాట్స్మెన్ విరాట్ కోహ్లీ చేరారు. భారత్లో 94 టెస్టు మ్యాచ్లు ఆడిన గాడ్ ఆఫ్ క్రికెట్ సచిన్ టెండూల్కర్ ఇందులో కూడా అగ్రస్థానంలో ఉన్నాడు. అతని తర్వాత భారత్లో 70 టెస్టు మ్యాచ్లు ఆడిన రాహుల్ ద్రవిడ్ పేరు ఉంది. ప్రస్తుత భారత జట్టు ఆటగాళ్లు చెతేశ్వర్ పుజారా, అశ్విన్లు కూడా ఈ జాబితాలో చేరారు.

తమ గడ్డపై అత్యధిక టెస్టు మ్యాచ్‌లు ఆడిన భారత ఆటగాళ్లు

సచిన్ టెండూల్కర్ - 94
రాహుల్ ద్రవిడ్ - 70
సునీల్ గవాస్కర్ - 65
కపిల్ దేవ్ - 65
అనిల్ కుంబ్లే - 63
వీవీఎస్ లక్ష్మణ్ - 57
ఆర్ అశ్విన్ - 55₹
హర్భజన్ సింగ్ - 55
దిలీప్ వెంగ్‌సర్కార్ - 54
వీరేంద్ర సెహ్వాగ్ - 52
చెతేశ్వర్ పుజారా - 51
సౌరవ్ గంగూలీ - 50
విరాట్ కోహ్లీ - 50

గుండెపోటుతో కన్నుమూసిన బాలీవుడ్ ప్రముఖ నటుడు

బాలీవుడ్‌లో విషాదం చోటు చేసుకుంది. ప్రముఖ నటుడు, దర్శకుడు సతీష్ కౌశిక్ (66) కన్నుమూశారు. హోలీ వేడుకల కోసం ఢిల్లీలో ఉన్న స్నేహితుడి ఇంటికి వెళ్లిన ఆయన గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒంట్లో కాస్త నలతగా అనిపించడంతో డ్రైవర్‌తో కలిసి కారులో ఆస్పత్రికి బయలు దేరిన ఆయన మార్గమధ్యంలోనే గుండెపోటుతో మృతి చెందినట్లు సన్నిహితులు వెల్లడించారు. ఆయన మరణంతో బీటౌన్‌లో విషాద ఛాయలు నెలకొన్నాయి.అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్, భగవంత్ మాన్ వంటి రాజకీయ ప్రముఖులతోపాటు అనుపమ్ ఖేర్, అక్షయ్ కుమార్, కరీనా కపూర్, అజయ్ దేవ్‌గన్, సునీల్ శెట్టి, సోనూ సూద్, అభిషేక్ బచ్చన్, కంగనా రనౌత్ వంటి సినీ తారలు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలంటూ సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.'రూప్ కీ రాణీ చోరోన్ కా రాజా', 'ప్రేమ్', 'తేరే నామ్', 'షాదీ సే పెహ్లే' వంటి చిత్రాలకు సతీశ్ దర్శకత్వం వహించారు. 'ఉత్సవ్', 'సాగర్', 'మిస్టర్ ఇండియా', 'రాజాజీ', 'భాఘి 3' వంటి చిత్రాల్లో కీలకపాత్రలు పోషించి నటుడిగానూ మెప్పించారు. ప్రస్తుతం ఆయన 'ఎమెర్జన్సీ'లో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ క్రమంలోనే హోలీ వేడుకల కోసం వృత్తిపరమైన జీవితం నుంచి కాస్త బ్రేక్ తీసుకుని ఢిల్లీకి వెళ్లిన ఆయన.. తన స్నేహితుడు జావేద్ అక్తర్ కుటుంబంతో కలిసి సందడిగా గడిపారు. ఆ ఫొటోలను ట్విటర్లో షేర్ చేశారు. ఇంతలోనే ఈ విషాదం చోటు చేసుకోవడం ఆయన ఆత్మీయులను దిగ్భ్రాంతికి గురిచేస్తుంది.

వరుణ్ వ్యాఖ్యలతో బాధపడ్డా: కృతిసనన్

పాన్‌ఇండియా స్టార్ ప్రభాస్ తో తాను ప్రేమలో ఉన్నానంటూ గతంలో నటుడు వరుణ్ ధావన్ చేసిన వ్యాఖ్యలపై తాజాగా కృతిసనన్ స్పందించింది. రియాల్టీ షో వేదికగా వరుణ్ అన్న మాటలు తనని ఎంతగానో బాధించాయని ఆమె తెలిపింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. ''ప్రభాస్‌తో నేను ప్రేమలో ఉన్నానంటూ వరుణ్ పరోక్షంగా చేసిన వ్యాఖ్యలు నన్ను ఎంతో ఇబ్బందిపెట్టాయి. ఆ క్షణం ఏం చేయాలో అర్థం కాలేదు. ప్రభాస్‌తో ఫోన్‌లో మాట్లాడినప్పుడు ఇదే విషయాన్ని ఆయనతో చెప్పాను. ఆయన వెంటనే.. 'వరుణ్ ఎందుకు అలా చెప్పాడు?' అని ప్రశ్నించాడు. 'ఏమో నాక్కూడా తెలియదు. వరుణ్ పిచ్చితనంతో అలా చెప్పాడు' అని బదులిచ్చాను'' అని వివరించింది.''నేను పరిశ్రమలోకి అడుగుపెడతాను అన్నప్పుడు అందరూ కాస్త షాక్ అయ్యారు. పరిశ్రమ అంటేనే ఒక వింత ప్రపంచమని, ఇక్కడ ఎక్కువగా నెగటివిటీ ఉంటుందని చెప్పారు. ఇక్కడ నెట్టుకు రావడం కష్టమని, సురక్షితం కాదని, ఒక్కసారి నటి అయితే ఆ అమ్మాయికి పెళ్లి కావడం కూడా కష్టమేనని చెప్పారు. పెళ్లి విషయంలో వాళ్ల మాటలు విని నవ్వుకున్నాను. అలాగే నా వయసులో ఉన్నవాళ్లూ ఇలాగే ఆలోచిస్తుంటారా? అని భయపడ్డాను'' అంటూ పేర్కొంది. 'ఆదిపురుష్' రిలీజ్ కోసం కృతిసనన్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ రాముడిగా నటించిన ఈ సినిమాలో కృతి.. సీత పాత్ర పోషించారు. ఈ సినిమా టీజర్ విడుదలైన నాటి నుంచి వీరిద్దరూ ప్రేమలో ఉన్నారంటూ ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా గతేడాది తాను నటించిన 'బేడియా' ప్రమోషన్స్‌లో భాగంగా సహనటుడు వరుణ్ ధావన్‌తో కలిసి ఆమె ఓ రియాల్టీ షోలో పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో కృతి రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి వరుణ్ మాట్లాడుతూ.. ''కృతి పేరును ఓ వ్యక్తి తన గుండెల్లో పెట్టుకున్నారు. ప్రస్తుతం తను ముంబయిలో లేదు. దీపికా పదుకొణెతో కలిసి షూట్‌లో ఉన్నాడు'' అంటూ ప్రభాస్ గురించి పరోక్షంగా వ్యాఖ్యలు చేశాడు. ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారడంతో అవన్నీ అవాస్తవాలు మాత్రమేనని, ప్రభాస్ తనకు స్నేహితుడేనంటూ కృతి వివరణ ఇచ్చింది.

మనం సినిమా

ఆయన అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేయగలరు..: నాని

'నాటు నాటు' పాటకు ఆస్కార్ వస్తుందని టాలీవుడ్ హీరో నాని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన కొత్త సినిమా 'దసరా' ప్రమోషన్‌లో భాగ గా ముంబయి వెళ్లిన నాని ఓ ప్రముఖ మీడియా తో మాట్లాడారు. భారతీయ సినిమా అనగానే అందరూ దక్షిణాదిని చూసేలా రాజమౌళి చేశారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన రాజమౌళిపై ప్రశంసలు కురిపించారు. ఆయన అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చెయ్యగలరని అన్నారు.''రాజమౌళి చిత్రాలను గమనిస్తే ఆయన ప్రతి సన్నివేశాన్ని ఎంతో పరిశీలిస్తారు. ఒక సీన్‌ను వివరించేటప్పుడు, దాన్ని రచించే సమయంలో ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తారు. ఆయన ఒక దార్శనికుడు. ఎవరికీ రాని ఆలోచ నలు రాజమౌళికి వస్తాయి. ఎవరూ చేయని పనులు ఆయన విజయవంతంగా పూర్తి చేస్తారు'' అని నాని ప్రశంసించారు. ఇక 'నాటు నాటు' పాట గురించి మాట్లాడుతూ.. ''ఈ తెలుగు మాస్ పాట ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించింది. ఈ పాట ఆస్కార్ గెలుచుకుంటుందన్న నమ్మకం నాకుంది. భారతీయ సినిమాలు ప్రత్యేకమైనవనినిరూపించారు.అవి అన్ని విధాలుగా ప్రేక్షకులను అలరిస్తున్నాయి. 'నాటు నాటు' కేవలం ఆరంభం మాత్రమే''అని నాని చెప్పారు. ప్రస్తుతం నాని 'దసరా' ప్రచారంలో బిజీగా గడుపుతున్నారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై నాని అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.

ఎన్‌బీకే 108.. రంగంలోకి దిగిన బాలయ్య కూతురు

నందమూరి బాలకృష్ణ వీరసింహారెడ్డి విజయంతో మంచి జోరు మీద ఉన్న విష యం తెల్సిందే. ఇక ఈ జోరు మీదనే మరో సినిమాను సెట్ మీదకు తీసుకెళ్లిపోయారు. ఈ సినిమా తరువాత బాలయ్య- అనిల్ రా విపూడి కాంబోలో ఎన్‌బీకే 108 తెరకెక్కు తున్న విషయం తెల్సిందే. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై హరీష్ గారపాటి, హరీష్ పెద్ది ఈ సినిమాను నిర్మిసున్నారు. ఇక ఈ చిత్రంలో బాలయ్య సరసన కాజల్ అగర్వాల్ నటిస్తోందని టాక్. ఇక ఈ చిత్రంలో బాలయ్య తండ్రి పాత్రలో కనిపించనున్నాడని తెలిసిందే. అంతేకాదు.. బాలయ్యకు కూతురుగా యంగ్ బ్యూటీ శ్రీలీల నటిస్తుందని ఇప్పటికే మేకర్స్ ఎన్నో ఇంటర్వ్యూలలో చెప్పుకొ చ్చారు.ఇక తాజాగా శ్రీలీలను సెట్‌లోకి సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించా రు. బాలయ్య చేతిని పట్టుకొని ఉన్న శ్రీలీల ఫోటోను షేర్ చేస్తూ ఎన్ బీకే 108 లోకి స్వాగతం అంటూ తెలిపారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. ఇకపోతే ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకొంటుంది. తండ్రి కూతుళ్ళ మధ్య ఉండే అనుబంధాన్ని ఈ సినిమాలో చూపించనున్నాడట అనిల్ రావిపూడి. అనిల్ అంటేనే కామెడీ.. ఆయన మార్క్ కు తగ్గట్టే కామెడీ కూడా ఉండనున్నదట. దీంతో ఈ చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. మరి ఈ సినిమాతో ఈ కాంబో ఎలాంటి హిట్ ను అందుకుంటుందో చూడాలి.

టాక్ షో వేదికగా మీటూపై సాయిపల్లవి వ్యాఖ్యలు

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'మీటూ' ఉద్య మంపై నటి సాయిపల్లవి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చేతలతోనే కాదు మాటలతో ఎదుటివ్యక్తికి ఇబ్బంది కలిగిం చేలా చేసినా అది వేధింపులతో సమానమేనంటూ ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. స్మిత వ్యాఖ్యాతగా వ్యవహ రిస్తోన్న సెలబ్రిటీ టాక్ షో 'నిజం'లో పాల్గొన్న సాయిపల్లవి.. తన కెరీర్, తగిలిన ఎదురుదెబ్బలు ఇలా ఎన్నో విషయా లను పంచుకున్నారు. దీనికి సంబంధించిన ఓ ప్రోమో తాజాగా విడుదలైంది.''ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్‌చరణ్.. ఈ ముగ్గురిలోఎవరితో డ్యాన్స్ చేయాలని అనుకుంటు న్నావు?'' అని స్మిత ప్రశ్నించగా.. ''ఆ ముగ్గురూ నాతో ఒక పాట చేస్తే బాగుంటుంది'' అంటూ సాయిపల్లవి నవ్వుతూ బదులిచ్చారు. ''ఒకప్పుడు మీటూ ఉద్యమం ప్రకంపనలు సృష్టించింది. సోషల్‌మీడియాలో ఎంతోమంది దీనిపై గళమె త్తారు. ఈ ఉద్యమం గురించి మీ ఉద్దేశం ఏమిటి?'' అని స్మిత అడగ్గా.. ''మీరు శారీరకంగా వేధింపు లకు గురిచేయ కపోవచ్చు. కానీ, మీ మాటలతో పక్కవారిని ఇబ్బందిపెట్టినా అది వేధింపులతోనే సమానం'' అని ఆమె పేర్కొన్నారు.ఇక సినిమాల విషయానికి వస్తే.. 'విరాటపర్వం', 'గార్గి' వంటి విభిన్నమైన చిత్రాలతో సాయిపల్లవి గతేడాది ప్రేక్షకులను అలరించారు. లైంగిక వేధింపుల నేపథ్యంలో వచ్చిన 'గార్గి' చిత్రం మిశ్రమ స్పందనలకే పరిమితమై నప్పటికీ.. సాయిపల్లవి యాక్టింగ్‌కు మంచి మార్కులు పడ్డాయి. ఈ రెండు చిత్రాల తర్వాత ఆమె నుంచి కొత్త సినిమా అప్డేట్లు రాలేదు. అల్లు అర్జున్ కథానాయకుడిగా నటిస్తోన్న 'పుష్ప -2'లో ఆమె నటించే అవకాశం ఉందని గత కొన్నిరోజుల నుంచి ప్రచారం జోరందుకుంది.

అందుకే మా ఇంట్లో నాన్న సినిమా ఫొటోలు తక్కువ ఉంటాయి : రామ్ చరణ్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం విదేశాల్లో ఉన్నారు. ఆస్కార్ ఈవెంట్ కోసం అక్కడకు వెళ్లిన చర